SUPREME AUDIT INSTITUTION OF INDIA
लोकहितार्थ सत्यनिष्ठा
Dedicated to Truth in Public Interest

# 2023 మార్చితో ముగిసిన సంవత్సరానికి

# భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

2025లో 7వ నివేదిక

(నియమపాలన తనిఖీ–వాణిజ్య)

# 2023 మార్చితో ముగిసిన సంవత్సరానికి
# భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

(2025లో 7వ నివేదిక)

(నియమపాలన తనిఖీ–వాణిజ్య)

# విషయసూచిక


| వివరం | సందర్భం | |
|---|---|---|
| | పేరా | పేజీ |
| **ముందుమాట** | | v |
| **కార్య సంగ్రహం** | | vii |
| 1వ అధ్యాయం: రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు | | |
| పరిచయం | 1.1 | 1 |
| జవాబుదారీ చట్రం | 1.2 | 3 |
| ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటా | 1.3 | 3 |
| ఎస్‌పీఎస్ఈలలో పెట్టుబడులు | 1.4 | 4 |
| సంవత్సరంలో ప్రత్యేక మద్దతు, రాబడి | 1.5 | 5 |
| పద్దుల ఖరారులో బకాయిలు | 1.6 | 6 |
| పద్దుల యొక్క బకాయిల ప్రభావం | 1.7 | 6 |
| తాజాగా ఖరారు చేయబడిన పద్దుల ప్రకారం ఎస్‌పీఎస్ఈల పనితీరు | 1.8 | 6 |
| పద్దులపై వ్యాఖ్యలు | 1.9 | 11 |
| ఎస్‌పీఎస్ఈలలో పెట్టుబడుల ఉపసంహరణ, పునర్నిర్మాణం, ప్రైవేటీకరణ, విద్యుత్ రంగంలో సంస్కరణలు | 1.10 | 12 |
| కార్పొరేట్ గవర్నెన్స్ | 1.11 | 12 |
| బోర్డు డైరెక్టర్ల కూర్పు | 1.12 | 13 |
| స్వతంత్ర డైరెక్టర్ల నియామకం, పనితీరు | 1.13 | 15 |
| కీలక నిర్వాహక సిబ్బంది పోస్టుల భర్తీ | 1.14 | 17 |
| డైరెక్టర్ల బోర్డు మరియు బోర్డు కమిటీ సమావేశాలు | 1.15 | 18 |
| ఆడిట్ కమిటీ, బోర్డు యొక్క ఇతర కమిటీలు | 1.16 | 19 |
| జాగ్రత్తపరచే వ్యవస్థ | 1.17 | 21 |
| సారాంశం | 1.18 | 21 |
| సిఫార్సులు | 1.19 | 22 |
| 2వ అధ్యాయం: నియమపాలన తనిఖీ పరిశీలనలు | | |
| ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ ద్వారా మౌళిక సదుపాయాల అభివృద్ధి, నిర్వహణ | 2.1 | 25 |
| ఘాట్ రోడ్డుపై మిడి బస్సులను అసంబద్ధంగా నడపడం | 2.2 | 43 |
| **అనుబంధాలు** | | 47–65 |
| **పదకోశం** | | 67 |

# అనుబంధాలు


| అనుబంధం సంఖ్య. | వివరం | సందర్భం | |
|---|---|---|---|
| | | పేరా | పేజీ |
| I | ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల జాబితాని చూపే పట్టిక | 1.1 | 47 |
| II | 2023 సెప్టెంబర్ 30 నాటికి సీఏజీ అధికార పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల జాబితా, వాటి వార్షిక పద్దుల స్థితిని చూపే పట్టిక | 1.6 | 50 |
| III | వాణిజ్య పంథాలో నడిచే 17 ఎస్‌పీఎస్‌ఈలను చూపే పట్టిక | 1.8.3 | 53 |
| IV | వ్యాఖ్యలు జారీ చేయబడిన ఎస్‌పీఎస్‌ఈలను చూపే పట్టిక | 1.9.1 | 54 |
| V | శాసనబద్ధ ఆడిటర్ల నివేదికలకు అనుబంధంగా భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ముఖ్యమైన వ్యాఖ్యలని చూపే పట్టిక | 1.9.2 | 55 |
| VI | తనిఖీ కోసం ఎంపిక చేసిన యూనిట్లను చూపే పట్టిక | 2.1.1 | 59 |
| VII | కేంద్ర ఆర్థిక సహాయం క్రింద మంజూరు చేసిన, విడుదల చేసిన నిధులని చూపే పట్టిక | 2.1.3 | 60 |
| VIII | స్వదేశ్ దర్శన్ పథకం క్రింద నిర్మించబడి నిష్క్రియాత్మకంగా ఉన్న ఆస్తులను చూపే పట్టిక | 2.1.4.1 | 60 |
| IX | ప్రాజెక్టు మూడు దశలకు పరిపాలనా అనుమతులని చూపే పట్టిక | 2.1.5.2 | 62 |
| X | 2022-23లో సగటు ఆక్యుపెన్సీ తక్కువగా ఉన్న హోటళ్ళను చూపే పట్టిక | 2.1.6.1 | 62 |
| XI | నిర్వహణలో లేని / నిరూపయోగంగా ఉన్న ఆస్తులని చూపే పట్టిక | 2.1.6.2 | 63 |
| XII | పీపీపీ ప్రాజెక్టుల నుండి వసూలు కాని బకాయిలను చూపే పట్టిక | 2.1.7.3 (అ) | 63 |
| XIII | ఓ&ఎమ్ ప్రాజెక్టుల నుండి వసూలు కాని బకాయిలను చూపే పట్టిక | 2.1.7.3 (ఇ) | 64 |

# ముందుమాట

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వారి ఈ నివేదికను భారత రాజ్యాంగంలోని 151వ అధికరణ ప్రకారం రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడం కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరుకు సమర్పించే నిమిత్తం రూపొందించడం జరిగింది.

ఈ ఆడిట్ నివేదికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల (ఎస్‌పీఎస్ఈలు) పనితీరుపై అవలోకనం, ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ లిమిటెడ్ (యువజనాభివృద్ధి, పర్యాటక & సాంస్కృతిక శాఖ) ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధి & నిర్వహణపై ఒక నియమపాలన తనిఖీ నివేదిక, రవాణా, రోడ్లు& భవనాల శాఖకు సంబంధించిన ఒక నియమపాలన తనిఖీ పేరా ఉన్నాయి.

మచ్చుకు తనిఖీ చేసిన సమయంలో వెల్లడైన విషయాలను ఈ నివేదికలో పేర్కొనడమైంది.

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన నియమపాలన తనిఖీ మార్గదర్శకాలు, ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా తనిఖీ నిర్వహించబడింది.

ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే, అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.

# కార్య సంగ్రహం

# కార్య సంగ్రహం

ఈ ఆడిట్ నివేదికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల (ఎస్‌పీఎస్ఈలు) పనితీరు యొక్క అవలోకనం, ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (యువజనాభివృద్ధి, పర్యాటక & సాంస్కృతిక శాఖ) ద్వారా మౌళిక సదుపాయాల అభివృద్ధి & నిర్వహణపై ఒక నియమపాలన తనిఖీ నివేదిక; రవాణా, రోడ్లు & భవనాల శాఖకు సంబంధించిన ఒక నియమపాలన తనిఖీ పేరా ఉన్నాయి.

***రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు***

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల (ఎస్‌పీఎస్ఈలు)లో రాష్ట్ర ప్రభుత్వ కంపెనీలు, రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు శాసనబద్ధమైన కార్పొరేషన్‌లు ఉంటాయి. ప్రజల సంక్షేమానికి తోడ్పడే విధంగా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దోహదపడేలా వాణిజ్య స్వభావం గల కార్యకలాపాలను నిర్వహించడానికి ఎస్‌పీఎస్ఈలు ఏర్పాటు చేయడమైంది. 2023 మార్చి 31 నాటికి, ఆంధ్రప్రదేశ్‌లో 124 ఎస్‌పీఎస్ఈలు ఉన్నాయి, వీటిలో 118 ప్రభుత్వ కంపెనీలు, మూడు శాసనబద్ధమైన కార్పొరేషన్లు, మూడు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు ఉన్నాయి. ఇవి భారత కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్ (సీఏజీ) తనిఖీ అధికార పరిధిలోకి వస్తాయి.

2022-23 సంవత్సరానికి సంబంధించిన పద్దుల ఆధారంగా 13 ఎస్‌పీఎస్ఈలకు సంబంధించిన వార్షిక పద్దులను, పద్దుల ఖరారులో బకాయి ఉన్న ఏడు ఎస్‌పీఎస్ఈలకు సంబంధించిన ఆర్థిక విషయాల సమాచారాన్ని తెలియచేస్తూ మొత్తంగా 20 ఎస్‌పీఎస్ఈల వివరణాత్మక విశ్లేషణను ఈ నివేదిక అందిస్తుంది. ఇంకా, ఎస్‌పీఎస్ఈలు వివిధ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటూ, ఆర్థిక నివేదికల తయారీ, సమర్పణపై, ప్రభుత్వ కంపెనీలకు నిర్దేశించిన కార్పొరేట్ గవర్నెన్స్ మార్గదర్శకాలకు కట్టుబడి ఉండటంపై సీఏజీ పర్యవేక్షణ పాత్రను ఈ నివేదిక తెలియచేస్తుంది.

**ఆడిట్ సారాంశాలు, సిఫార్సులు క్రింద ఇవ్వడమైంది.**

i. 2023 మార్చి 31 నాటికి, ఆంధ్రప్రదేశ్‌లో సీఏజీ తనిఖీ అధికార పరిధిలో వచ్చే మొత్తం 103 ఎస్‌పీఎస్ఈలు క్రియాశీలకంగా ఉండగా, 21 ఎస్‌పీఎస్ఈలు క్రియారహితంగా (క్రియారహిత ఎస్‌పీఎస్ఈలు అంటే తమ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం ఆపివేసినవి లేదా దివాళా ప్రక్రియలో ఉన్నవి) ఉన్నాయి. పనిచేస్తున్న 103 ఎస్‌పీఎస్ఈలలో, పదకొండు ఎస్‌పీఎస్ఈలు విద్యుత్ రంగానికి సంబంధించినవి. ఇంకా, పనిచేస్తున్న
90 ఎస్‌పీఎస్ఈలు 2023 సెప్టెంబర్ 30 చివరి నాటికి ఒక సంవత్సరం నుండి 17 సంవత్సరాల వరకు 342 పద్దుల బకాయిని కలిగి ఉన్నాయి.

ii. 2022-23 సంవత్సరంలో, 20 ఎస్‌పీఎస్ఈలు ₹88,176.83 కోట్ల వార్షిక టర్నోవర్‌ను నమోదు చేశాయి, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో 6.69 శాతానికి సమానం.

iii. 20 ఎస్‌పీఎస్ఈలలో మొత్తం పెట్టుబడి ₹1,06,761.20 కోట్లు కాగా, ఈ ఎస్‌పీఎస్ఈలలో ఈక్విటీ మరియు దీర్ఘకాలిక ఋణాలలో రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి ₹5,534.42 కోట్లు. 2023 మార్చి 31 నాటికి ఈ ఎస్‌పీఎస్ఈలలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన దీర్ఘకాలిక ఋణాలు ₹1,574.61 కోట్లు. ఈ ఎస్‌పీఎస్ఈలలో దీర్ఘకాలిక ఋణాలకు, ఈక్విటీకి నిష్పత్తి 16.70.

iv. 20 ఎస్‌పీఎస్ఈలలో, 14 ఎస్‌పీఎస్ఈలు లాభాన్ని (₹2,786.83 కోట్లు) ఆర్జించగా, ఐదు ఎస్‌పీఎస్ఈలు నష్టాలను (₹1,251.63 కోట్లు) చవిచూశాయి, ఒక ఎస్‌పీఎస్ఈ లాభ నష్టాలు లేకుండా ఉంది. 2023 మార్చి 31 నాటికి. నష్టాల్లో ఉన్న ఐదు ఎస్‌పీఎస్ఈలు ₹4,039.91 కోట్ల మేరకు నష్టాలను చవిచూశాయి.

v. 2022 అక్టోబర్ నుండి 2023 సెప్టెంబర్ వరకు సీఏజీ నిర్వహించిన తనిఖీ ఫలితంగా, ఆర్థిక నివేదికలలోని లాభదాయకతపై ₹139.32 కోట్లు, ఆస్తులు/అప్పులుపై ₹1,207.66 కోట్ల మేర ప్రభావం చేసే లోపాలను గురించిన ముఖ్యమైన ఆక్షేపణలను జారీ చేయడమైనది.

vi. 2022-23లో, 12 ఎస్‌పీఎస్ఈలు తప్పనిసరిగా నిర్వహించాల్సిన నాలుగు డైరెక్టర్ల బోర్డు సమావేశాలను నిర్వహించలేదు. ఇంకా, స్వతంత్ర డైరెక్టర్లను నియమించాల్సి ఉన్న 13 ఎస్‌పీఎస్ఈలలో నాలుగు మాత్రమే అవసరమైన సంఖ్యలో స్వతంత్ర డైరెక్టర్లను నియమించాయి. రెండు ఎస్‌పీఎస్ఈలలో మాత్రమే స్వతంత్ర డైరెక్టర్లు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు, మిగిలిన రెండు ఎస్‌పీఎస్ఈలలో స్వతంత్ర డైరెక్టర్లు ఆ సమావేశాన్ని నిర్వహించలేదు. మహిళా డైరెక్టర్‌ను నియమించాల్సి ఉన్న 11 ఎస్‌పీఎస్ఈలలో ఏడింటిలో మహిళా డైరెక్టర్‌ను నియమించలేదు.

vii. కీలక నిర్వాహక సిబ్బందిని నియమించాల్సి ఉన్న మొత్తం 10 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో తొమ్మిదింటిలో పూర్తి స్థాయి కీలక నిర్వాహక సిబ్బందిని నియమించినట్లు కనుగొనడమైంది. 13 ఎస్‌పీఎస్ఈలలో 10 ఎస్‌పీఎస్ఈలు ఆడిట్ కమిటీని ఏర్పాటు చేశాయి.

viii. 13 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఆరు మాత్రమే నియామక మరియు పారితోషిక కమిటీని ఏర్పాటు చేశాయి.

12 ఎస్‌పీఎస్ఈలలో, ఆరు ఎస్‌పీఎస్ఈలు మాత్రమే నిజమైన ఆందోళనలు, ఫిర్యాదులను నివేదించడానికి జాగ్రుతపరచే వ్యవస్థను ఏర్పాటు చేశాయి.

***ఆడిట్ సిఫార్సులు:***

- ***నష్టాలు చవిచూస్తున్న అన్ని ఎస్‌పీఎస్ఈల పనితీరును సమీక్షించి, వాటి ఆర్థిక పనితీరు మెరుగుపరచడానికి, ఎస్‌పీఎస్ఈలు పటిష్ట ఆర్థిక స్థితిని చేరుకొనే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.***
- ***ప్రభుత్వం 21 క్రియారహిత ఎస్‌పీఎస్ఈల దివాళా ప్రక్రియను వేగవంతం చేయాలి.***
- ***ప్రతి ఎస్‌పీఎస్ఈ సకాలంలో పద్దులను సమర్పించడానికి, బకాయిల పరిష్కారాన్ని ఖచ్చితంగా పర్యవేక్షించడానికి, పద్దుల ఖరారు బకాయిలను తగ్గించడానికి త్వరితగతిన చర్యలు తీసుకునే విధంగా లక్ష్యాలను నిర్దేశించడానికి ప్రభుత్వం పరిపాలనా శాఖలకు అవసరమైన సూచనలను జారీ చేయాలి.***
- ***ఎస్‌పీఎస్ఈలలో కార్పొరేట్ గవర్నెన్స్ లక్ష్యాలను సాధించడానికి, ఎస్‌పీఎస్ఈల డైరెక్టర్ల బోర్డులో స్వతంత్ర డైరెక్టర్లు, మహిళా డైరెక్టర్ల సంఖ్య, కంపెనీల చట్టం, 2013 నిబంధనలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం నిర్ధారించుకోవాలి.***
- ***కంపెనీల చట్టం, 2013 నిబంధనల ప్రకారం జాగ్రుతపరచే వ్యవస్థ ఏర్పాటు చేయబడిందని ప్రభుత్వం నిర్ధారించుకోవాలి.***

***ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ ద్వారా మౌళిక సదుపాయాల అభివృద్ధి & నిర్వహణపై నియమపాలన తనిఖీ పరిశీలనలు***

ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీఎల్) రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఏర్పాటు చేయబడిన ప్రభుత్వ సంస్థ. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక (వైఏటీ&సీ) శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తూ, పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక ప్యాకేజీ సేవలు & ప్రచార కార్యకలాపాల నిర్వహణ, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ పథకాల క్రింద నిర్మించిన ఆస్తుల నిర్వహణ, రాష్ట్ర పర్యాటక విధానం 2020-25 అమలు చేయడం దీని ప్రధాన లక్ష్యాలు.

ప్రస్తుత మార్గదర్శకాలు, విధానాలు, నియమ, నిబంధనలకు అనుగుణంగా పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి, నిర్వహణ కార్యకలాపాలు నిర్వహించబడ్డయో లేదో అంచనా వేయడానికి ఈ తనిఖీ నిర్వహించబడింది. ఏడు

డివిజనల్ కార్యాలయాలకు గాను, వాటి ఆదాయ, వ్యయ వివరాల ఆధారంగా 33 శాతం అనగా మూడు (ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు, విశాఖపట్నం, తిరుపతి) డివిజనల్ కార్యాలయాలలో, ఏపీటీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయంలోనూ 2020-21 నుండి 2022-23 వరకు జరిగిన కార్యకలాపాలకు సంబంధించి 2023 జూన్, నవంబర్ మధ్య తనిఖీ నిర్వహించడం జరిగింది.

**ముఖ్యమైన తనిఖీ పరిశీలనలు, సిఫార్సులు క్రింద ఇవ్వడమైంది:**

అనేక కారణాల వల్ల ప్రాజెక్టులను అమలులోకి తీసుకురావడంలో ఇరు పక్షాల (ఏపీటీడీసీఎల్ & ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం) లోపాలు ఉన్నాయి. ఏపీటీడీసీఎల్ దాని కార్యాచరణ కార్యకలాపాల నుండి వచ్చే వనరులు పరిమితంగా ఉన్నందున భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులపై ప్రధానంగా ఆధారపడి ఉంది. ఈ నిధుల వాటాల విడుదలకు సంయుక్తంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. మౌళిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తన దామాషా వాటాను విడుదల చేయడంలో విఫలమైందని ఆడిట్ గమనించింది, తత్ఫలితంగా, ₹4.79 కోట్ల భారత ప్రభుత్వ నిధులు నిరుపయోగంగా మారాయి.

వివిధ కారణాల వల్ల అసంపూర్తిగా ఉన్న పనులు అధిక సంఖ్యలో ఉన్నందున మౌళిక సదుపాయాలు, ఆస్తుల సృష్టి చాలినంతగా లేదు. అంతేకాకుండా, సృష్టించిన ఆస్తుల (హోటళ్ళు, రిసార్ట్, రెస్టారెంట్, పర్యాటక ఆకర్షణలు) వినియోగం సరిగా లేకపోవడంతో అవి నిరుపయోగంగా ఉండి, పాడైపోతున్నాయి. స్వదేశ్ దర్శన్ పథకం క్రింద నిర్మించిన ₹33.68 కోట్ల విలువైన ఆస్తుల (2018-2021) వినియోగం పథకం నిర్దేశించిన షరతు అయినప్పటికీ, ఏపీటీడీసీఎల్ ఉపయోగంలోకి తీసుకు రాలేక పోయిందని వెల్లడైంది. స్వీయ-నిర్వహణలో ఉన్న హోటళ్ల ఆక్యుపెన్సీ తక్కువగా ఉంది. ఫలితంగా, ఆదాయ ఆర్జన తక్కువగా ఉంది.

ప్రాజెక్టులు/ఆస్తులను చేపట్టే ముందు, ఏపీటీడీసీఎల్ ఎటువంటి సాధ్యాసాధ్యాల అధ్యయనాలను చేపట్టలేదని, స్థల సర్వే తోపాటు స్థల ప్రయోజనం, ఆశించిన పర్యాటకుల సంఖ్య, ఒక వేళ ఓ&ఎమ్‌లో ఇచ్చినట్లయితే లేదా ఆస్తులు స్వీయ-నిర్వహణలో ఉంటే ఆదాయ ఆర్జన, వ్యయ ప్రయోజన విశ్లేషణలతో కూడిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికల (డీపీఆర్‌లు)ను సిద్ధం చేయని సందర్భాలు గమనించబడ్డాయి. అవసర విశ్లేషణ, సందర్శించే పర్యాటకుల సంఖ్యతో ఆదాయ ఆర్జన అవకాశాన్ని అంచనా వేయడం వంటివి లేకుండా ఆస్తులను నిర్మించడం, ఆస్తులు నిరూపయోగమవడానికి కారణమైంది.

ఇంకా, కోవిడ్ సమయంలో అందించిన సేవలు, ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టుల లీజు అద్దెలు, వివిధ శాఖలకు అందించిన సౌకర్యాలు మరియు ఓ&ఎమ్ ప్రాతిపదికన నిర్వహించబడే ఆస్తుల నుండి రావల్సిన బకాయిల (₹38.46 కోట్లు) వసూలు కోసం ఏపీటీడీసీఎల్ సత్వర చర్యలను తీసుకోలేదు. పరిమిత నిర్వహణ ఆదాయం ఉన్న సంస్థపై, ఇది గణనీయమైన ఆర్థిక ప్రభావాన్ని చూపుతుంది.

***ఆడిట్ సిఫార్సులు***

***ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం/ఏపీటీడీసీఎల్ చేయాల్సింది ఏమనగా:***

- ***అసంపూర్ణ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను విడుదల చేయడం మరియు ప్రస్తుత వ్యయ అంచనా ఆధారంగా మిగిలిన ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలను పునఃపరిశీలించి భారత ప్రభుత్వం నుండి సవరించిన అనుమతి పొందడం.***
- ***సృష్టించబడిన ఆస్తులను ఉపయోగంలోకి తీసుకు వచ్చి, వాటిని సంరక్షించడం.***
- ***ఆస్తి సృష్టి కోసం ప్రాజెక్ట్ చేపట్టే ముందు తగిన వ్యయ-ప్రయోజన విశ్లేషణతో సాధ్యాసాధ్యాల అధ్యయనం చేయడం.***
- ***కార్యకలాపాల ఆదాయాన్ని గరిష్టంగా పొందడానికి సమగ్ర ఆస్తి నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేయడం***

***(పేరా 2.1)***

### *ఘాట్ రోడ్డుపై మిడి బస్సులను అనాలోచితంగా నడపడం (రవాణా, రోడ్డు & భవనాల శాఖ)*

కొనుగోలుకు ముందు సాంకేతిక కమిటీ కార్యాచరణ లోపాలను నివేదించినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మిడి బస్సులను కొనాలనుకోవడం అనాలోచిత నిర్ణయం, ప్రయాణీకుల ప్రాణాలకు ముప్పు కలిగించి, తరచూ బస్సులు ఆగిపోవడం వల్ల తక్కువగా ఉపయోగించబడ్డాయి. చివరికి, బస్సులను ముందుగానే అమ్మేయడం వల్ల ₹4.27 కోట్ల నష్టం వాటిల్లింది.

*(పేరా 2.2)*

# 1వ అధ్యాయం

## రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు

1 నుండి 23 పేజీలు

# 1వ అధ్యాయం
# రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల పనితీరు

## 1.1 పరిచయం

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల (ఎస్‌పీఎస్ఈలు)లో రాష్ట్ర ప్రభుత్వ కంపెనీలు, రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు, శాసనబద్ధమైన కార్పొరేషన్లు ఉంటాయి. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దోహదపడేలా వాణిజ్య స్వభావం గల కార్యకలాపాలను నిర్వహించడానికి ఎస్‌పీఎస్ఈలు స్థాపించబడ్డాయి. 2023 మార్చి 31 నాటికి, ఆంధ్రప్రదేశ్‌లో 124 ఎస్‌పీఎస్ఈలు ఉన్నాయి (***అనుబంధం I***లో వివరించిన విధంగా). వివరాలు క్రింద ***పట్టిక 1.1*** లో ఇవ్వడమైంది.

**పట్టిక 1.1: 2023 మార్చి 31 నాటికి మొత్తం ఎస్‌పీఎస్ఈల సంఖ్య**

| ఎస్‌పీఎస్ఈల స్వభావం | మొత్తం |
|---|---|
| ప్రభుత్వ కంపెనీలు [1] | 118 |
| శాసనబద్ధ కార్పొరేషన్లు [2] | 03 |
| ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు [3] | 03 |
| మొత్తం | 124 |

*మూలం: కంపెనీలు/కార్పొరేషన్లు అందించిన సమాచారం*

118 ప్రభుత్వ కంపెనీలు[4], మూడు శాసనబద్ధ కార్పొరేషన్లు[5], మూడు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు[6] కలిపి మొత్తం 124 ఎస్‌పీఎస్ఈలు ఉన్నాయి. ఈ సంవత్సరంలో, ఏ ప్రభుత్వ కంపెనీలు రద్దు చేయబడలేదు/విలీనం కాలేదు, కాగా ఆరు[7] ప్రభుత్వ కంపెనీలు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ యొక్క ఆడిట్ అధికార పరిధిలోకి వచ్చాయి. ఇంకా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన రెండు కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో డెట్-లిస్ట్[8] చేయబడి, సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్, వెల్లడి అవసరాలు) నిబంధనలు[9], 2021 కి అనుగుణంగా ఏర్పాటై ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 21 నిష్క్రియాత్మక ఎస్‌పీఎస్ఈ లు [10] ఉన్నాయి.

2023 సెప్టెంబర్ 30 నాటికి 124 ఎస్‌పీఎస్ఈలలో, 43 ఎస్‌పీఎస్ఈలు 2020-21, 2021-22, 2022-23 కాలానికి కనీసం ఒక పద్దును సమర్పించగా, పనిచేస్తున్న 27 ఎస్‌పీఎస్ఈలు తమ మొదటి పద్దులను సమర్పించలేదు.

---

1 కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 2 (45) లో ప్రస్తావించబడిన ప్రభుత్వ కంపెనీలు

2 పార్లమెంట్/రాష్ట్ర శాసనసభ రూపొందించిన శాసనం ప్రకారం ఏర్పాటు చేయబడిన ఏదైనా కార్పొరేషన్‌ను శాసనబద్ధమైన కార్పొరేషన్ అంటారు

3 కేంద్ర ప్రభుత్వం లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వాలు, లేదా పాక్షికంగా కేంద్ర ప్రభుత్వం, పాక్షికంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాల యాజమాన్యంలో లేదా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నియంత్రించబడే ఏదైనా ఇతర కంపెనీని ప్రభుత్వ నియంత్రిత ఇతర కంపెనీ అని పిలుస్తారు, ఇది సెప్టెంబర్ 4, 2014న నోటిఫై చేయబడిన కంపెనీల (ఇబ్బందుల తొలగింపు) ఏడవ ఉత్తర్వు, 2014లో నిర్వచించబడింది

4 21 క్రియా రహిత ఎస్‌పీఎస్ఈ లతో కలిపి

5 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ

6 కాకినాడ ఆకర్షణీయ నగర సంస్థ, మహా విశాఖ ఆకర్షణీయ నగర సంస్థ, అమరావతి ఆకర్షణీయ, సుస్థిర నగర సంస్థ

7 ఆంధ్రప్రదేశ్ బల్క్ డ్రగ్స్, మౌళికవసతుల సంస్థ, భావనపాడు నౌకాశ్రయ అభివృద్ధి సంస్థ, మచిలీపట్నం నౌకాశ్రయ అభివృద్ధి సంస్థ, మార్కప్ ప్రైవేట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ మాంసాహార అభివృద్ధి సంస్థ, రామాయపట్నం నౌకాశ్రయ అభివృద్ధి సంస్థ

8 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యపానీయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

9 సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా

10 క్రియారహిత ఎస్‌పీఎస్ఈలు అనగా తమ కార్యకలాపాలను సమర్థవంతంగా నిలిపివేసిన లేదా విలీన ప్రక్రియలో ఉన్న కంపెనీలు

2022-23 సంవత్సరానికి సంబంధించిన పద్దుల ఆధారంగా 13 ఎస్‌పీఎస్‌ఈలు, వార్షిక పద్దుల ఖరారులో బకాయి ఉన్న ఏడు ఎస్‌పీఎస్‌ఈల ఆర్థిక విషయాలకు సంబంధించిన సమాచారాన్ని తెలియచేస్తూ మొత్తంగా 20 ఎస్‌పీఎస్‌ఈల వివరణాత్మక విశ్లేషణను ఈ నివేదిక అందిస్తుంది. పనిచేస్తున్న 20 ఎస్‌పీఎస్‌ఈల ఆర్థిక పనితీరు సారాంశం ***పట్టిక 1.2*** లో ఇవ్వడమైంది.

**పట్టిక 1.2: క్రియాశీల ఎస్‌పీఎస్‌ఈల ఆర్థిక పనితీరు సంగ్రహం**

| వివరాలు | ఎస్‌పీఎస్‌ఈల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|
| క్రియాశీల ఎస్‌పీఎస్‌ఈల సంఖ్య | 103 | -- |
| పరిగణనలోకి తీసుకున్న ఎస్‌పీఎస్‌ఈలు | 20 | -- |
| చెల్లించిన మూలధనం | 20 | 6,032.22 |
| దీర్ఘకాలిక ఋణాలు | 20 | 1,00,728.97 |
| నికర లాభం | 14 | 2,786.83 |
| నికర నష్టం | 5 | 1,251.63 |
| శూన్య లాభం/నష్టం | 1 | 0 |
| చెల్లించిన డివిడెండ్ | 0 | 0 |
| మొత్తం ఆస్తులు | 13[11] | 1,58,747.26 |
| నికర విలువ [12] | 20 | (-)22,882.28 |

*మూలం: ఎస్‌పీఎస్‌ఈలు అందించిన వార్షిక పద్దులు, సమాచారం*

చేపట్టిన కార్యకలాపాల స్వభావం ఆధారంగా, ఈ 20 ఎస్‌పీఎస్‌ఈలను ఐదు రంగాలుగా వర్గీకరించగా, స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో (జీఎస్‌డీపీలో) వాటి టర్నోవర్ వాటా శాతం ***పట్టిక 1.3*** లో చూపిన విధంగా ఉంది.

**పట్టిక 1.3: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో ఆయా రంగాల టర్నోవర్ వాటాతో పోలిస్తే ఎస్‌పీఎస్‌ఈల టర్నోవర్**

| క్రమ సంఖ్య | రంగం పేరు | ఎస్‌పీఎస్‌ఈల సంఖ్య | 2022-23 సంవత్సరానికి టర్నోవర్ (₹ కోట్లలో) | రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో టర్నోవర్ వాటా శాతం |
|---|---|---|---|---|
| 1. | విద్యుత్ | 7 | 71,266.97 | 5.41 |
| 2. | ఆర్థిక | 3 | 2,098.92 | 0.16 |
| 3. | సేవా | 2 | 736.00 | 0.06 |
| 4. | మౌళిక సదుపాయాలు | 1 | 60.20 | 0.00 |
| 5. | ఇతరాలు | 7 | 14,014.74 | 1.06 |
| మొత్తం | | **20** | **88,176.83** | **6.69** |

*మూలం: అందిన తాజా ఆర్థిక నివేదికలు, 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం నుండి సంకలనం చేయబడింది*

2022-23 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీలో (₹13,17,728 కోట్లు)లో ఈ 20 ఎస్‌పీఎస్‌ఈల టర్నోవర్ (₹88,176.83 కోట్లు) 6.69 శాతం కాగా, ఇందులో విద్యుత్ రంగం వాటా 80.82 శాతంగా ఉంది.

11 13 ఎస్‌పీఎస్‌ఈలకు సంబంధించి 2022-23 సంవత్సరానికి పద్దులు స్వీకరించబడ్డాయి

12 మొత్తం చెల్లించిన మూలధనం + మిగులు, నిల్వ – సంచిత నష్టం – వాయిదా వేసిన రెవెన్యూ వ్యయం

2022-23లో పైన పేర్కొన్న వాటిలో 14 ఎస్‌పీఎస్ఈలు ₹2,786.83 కోట్ల లాభాలను ఆర్జించగా, ఐదు ఎస్‌పీఎస్ఈలు ₹1,251.63 కోట్ల నష్టాలను చవిచూశాయి. మిగిలిన ఒక ఎస్‌పీఎస్ఈ 2022-23 సంవత్సరంలో లాభ నష్టాలు లేకుండా ఉంది.

## 1.2 జవాబుదారీ చట్రం

2014 ఏప్రిల్ 01న లేదా ఆ తర్వాత ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కంపెనీ ఆర్థిక నివేదికల తనిఖీ, కంపెనీల చట్టం, 2013 నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుంది. 2014 ఏప్రిల్ 01 కంటే ముందు ప్రారంభమైన ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కంపెనీ తనిఖీ, కంపెనీల చట్టం, 1956 ప్రకారం నిర్వహించబడుతుంది.

కంపెనీల చట్టం, 2013 (చట్టం)లోని సెక్షన్ 2(45) ప్రకారం, చెల్లించిన మూలధనంలో కేంద్ర మరియు/లేదా రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం 51 శాతం కలిగి ఉంటే, ఆ కంపెనీ ప్రభుత్వ కంపెనీగా పేర్కొనబడుతుంది. ప్రభుత్వ కంపెనీ యొక్క అనుబంధ సంస్థ కూడా ప్రభుత్వ కంపెనీ నిర్వచనం పరిధిలోకి వస్తుంది. చట్టం క్రింద ప్రభుత్వ కంపెనీల తనిఖీ ప్రక్రియ చట్టంలోని సెక్షన్ 139 మరియు 143లోని సంబంధిత నిబంధనల ద్వారా నిర్వహించబడుతుంది.

### 1.2.1 శాసనబద్ధమైన తనిఖీ

శాసనబద్ధమైన కార్పొరేషన్ల తనిఖీ వాటి సంబంధిత చట్టాల ద్వారా నిర్వహించబడుతుంది. మూడు శాసనబద్ధమైన కార్పొరేషన్లలో, భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఏకైక ఆడిటర్ కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థలకు సంబంధించి, సంబంధిత చట్టాల ప్రకారం నియమించబడిన చార్టర్డ్ అకౌంటెంట్లు ఆడిట్ నిర్వహిస్తారు, ఆ తరువాత, భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ద్వారా అనుబంధ తనిఖీ నిర్వహించబడుతుంది.

### 1.2.2 ప్రభుత్వం, శాసనసభ పాత్ర

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎస్‌పీఎస్ఈల వ్యవహారాలను వాటి పరిపాలనా శాఖల ద్వారా నియంత్రిస్తుంది. ఈ ఎస్‌పీఎస్ఈల బోర్డులోని ముఖ్య నిర్వాహకులు, సంచాలకులను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.

రాష్ట్ర శాసనసభ కూడా ఎస్‌పీఎస్ఈలలో అకౌంటింగ్, ప్రభుత్వ పెట్టుబడుల వినియోగాన్ని పర్యవేక్షిస్తుంది. ఇందు కోసం, రాష్ట్ర ప్రభుత్వ కంపెనీల వార్షిక నివేదికలు, శాసనబద్ధమైన ఆడిటర్ల నివేదికలు, వాటిపై కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వ్యాఖ్యలను చట్టంలోని సెక్షన్ 394 క్రింద శాసనసభ ముందు ఉంచాలి. అదే విధంగా, శాసనబద్ధమైన కార్పొరేషన్ల వార్షిక నివేదికలు మరియు కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ యొక్క ప్రత్యేక ఆడిట్ నివేదికలను వాటి సంబంధిత పాలక చట్టాల ప్రకారం చేసిన నిబంధనలను అనుసరించి శాసనసభ ముందు ఉంచాలి. సీఏజీ యొక్క ఆడిట్ నివేదికలను కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (విధులు, అధికారాలు మరియు సేవా నిబంధనలు) చట్టం, 1971లోని సెక్షన్ 19ఎ క్రింద ప్రభుత్వానికి సమర్పించాలి.

## 1.3 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటా

ఎస్‌పీఎస్ఈలలో రాష్ట్ర ప్రభుత్వ వాటా విస్తృతంగా మూడు వర్గాలుగా వర్గీకరించవచ్చు, అవి వాటా మూలధనం, ఋణాలు; గ్రాంట్లు, రాయితీల రూపేణా ప్రత్యేక బడ్జెట్ మద్దతు; ఆర్థిక సంస్థల నుండి ఎస్‌పీఎస్ఈలు పొందిన ఋణాలకు హామీలు.

- **వాటా మూలధనం, ఋణాలు** – వాటా మూలధనం అందజేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఎస్‌పీఎస్ఈలకు ఋణాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది.

- **ప్రత్యేక ఆర్థిక మద్దతు** – అవసరమైనప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌పీఎస్ఈలకు గ్రాంట్లు, రాయితీల రూపేణా బడ్జెట్ మద్దతును అందిస్తుంది.
- **హామీలు** – ఆర్థిక సంస్థల నుండి ఎస్‌పీఎస్ఈలు పొందిన ఋణాలను వడ్డీతో తిరిగి చెల్లించడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం కూడా హామీ ఇస్తుంది.

## 1.4 ఎస్‌పీఎస్ఈలలో పెట్టుబడులు

### 1.4.1 ఎస్‌పీఎస్ఈలకు అందించిన ఈక్విటీ పెట్టుబడి, ఋణాలు

2023తో ముగిసిన సంవత్సరానికి ఆర్థిక పద్దుల ప్రకారం, ప్రభుత్వం 41 ఎస్‌పీఎస్ఈల ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో ₹6,884.34 కోట్లు[13] (ఈక్విటీ+దీర్ఘకాలిక ఋణం) పెట్టుబడి పెట్టి, ఎస్‌పీఎస్ఈలకు ₹10,906.10 కోట్ల[14] ఋణాన్ని అందించారు. 2023 మార్చి 31తో ముగిసిన మూడు సంవత్సరాల కాలానికి 20 ఎస్‌పీఎస్ఈలలో ఈక్విటీ పెట్టుబడి, ఋణాల వివరాలు ***పట్టిక 1.4*** లో ఇవ్వడమైంది.

**పట్టిక 1.4: రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో మొత్తం ఈక్విటీ పెట్టుబడి, ఋణాలు**

(₹ కోట్లలో)

| పెట్టుబడి వనరులు | 2021 మార్చి 31 నాటికి | | | 2022 మార్చి 31 నాటికి | | | 2023 మార్చి 31 నాటికి | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఈక్విటీ | దీర్ఘకాలిక ఋణాలు | మొత్తం | ఈక్విటీ | దీర్ఘకాలిక ఋణాలు | మొత్తం | ఈక్విటీ | దీర్ఘకాలిక ఋణాలు | మొత్తం |
| రాష్ట్ర ప్రభుత్వం | 3,360.05 | 95.33 | 3,455.38 | 3,960.05 | 134.56 | 4,094.61 | 3,959.81 | 1,574.61 | 5,534.42 |
| కేంద్ర ప్రభుత్వం | 0.50 | 0.00 | 0.50 | 0.50 | 0.00 | 0.50 | 1.03 | 0.00 | 1.03 |
| రాష్ట్ర పీఎస్ఈలు | 1,441.27 | 5,494.49 | 6,935.76 | 1,461.35 | 8,768.30 | 10,229.65 | 1,469.52 | 7,958.61 | 9,428.13 |
| ఇతరాలు | 592.47 | 62,728.24 | 63,320.71 | 599.52 | 68,070.04 | 68,669.56 | 601.87 | 91,195.75 | 91,797.62 |
| మొత్తం | 5,394.29 | 68,318.06 | 73,712.35 | 6,021.42 | 76,972.90 | 82,994.32 | 6,032.23 | 1,00,728.97 | 1,06,761.20 |
| మొత్తం పెట్టుబడిలో రాష్ట్ర ప్రభుత్వ వాటా (శాతంలో) | 62.29 | 0.14 | 4.69 | 65.77 | 0.17 | 4.93 | 65.64 | 1.56 | 5.18 |

*మూలం: అందిన తాజా ఆర్థిక నివేదికలు, 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌పీఎస్ఈలు అందించిన సమాచారం నుండి సంకలనం చేయబడింది*

ప్రభుత్వం నుండి కాకుండా ఇతర వనరుల నుండి తీసుకున్న దీర్ఘకాలిక ఋణాలే పెట్టుబడుల ధోరణిలో ఆధిపత్యం చెలాయిస్తున్నట్లు కనిపిస్తోంది, ఇది 2021 మార్చి 31 నాటి ఋణంతో పోలిస్తే 2023 మార్చి 31 నాటికి 45.33 శాతం పెరిగింది. ఇంకా, మొత్తం ఋణాలలో రాష్ట్ర ప్రభుత్వం నుండి దీర్ఘకాలిక ఋణాలు 2023 మార్చి 31 నాటికి కేవలం 1.56 శాతం మాత్రమే. ఈ 20 ఎస్‌పీఎస్ఈలకు 2023 మార్చి 31 నాటికి ఋణం, ఈక్విటీల నిష్పత్తి 16.70 గా ఉంది.

---

13 మూలం: 2022-23 ఆర్థిక పద్దుల 7 & 8 పట్టికలు

14 మూలం: 2022-23 ఆర్థిక పద్దుల 7వ పట్టిక

పటం 1.1: రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడి

(₹ కోట్లలో)




## 1.5 సంవత్సరంలో ప్రత్యేక మద్దతు, రాబడి

### 1.5.1 కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల రాయితీ, గ్రాంట్లు, హామీలపై సమాచారం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ద్వారా గ్రాంట్లు, రాయితీల రూపంలో ఎస్‌పీఎస్ఈలకు ఆర్థిక సహాయం అందిస్తుంది. అదనంగా, ఎస్‌పీఎస్ఈలు సేకరించిన ఋణాలకు ప్రభుత్వం హామీలను ఇస్తుంది, అందుకు గాను సంవత్సరానికి అర శాతం నుండి రెండు శాతం చొప్పున గ్యారెంటీ కమిషన్ వసూలు చేస్తుంది. 2022-23 ఆర్థిక పద్దుల ప్రకారం, ప్రభుత్వం హామీ[15] ఇచ్చిన గరిష్ఠ మొత్తం (అసలు మాత్రమే) ₹1,47,449.58 కోట్లు, 2023 మార్చి 31 నాటికి 20 ఎస్‌పీఎస్ఈలకు[16] సంబంధించి బకాయిగా ఉన్న హామీలు ₹1,15,249.61 కోట్లు. ఇంకా, మూలధన ఆస్తుల సృష్టికి ₹474.69 కోట్లతో సహా ₹24,346.09 కోట్ల గ్రాంట్లను[17] ఎస్‌పీఎస్ఈలకు అందించారు.

ఈ నివేదికలో పొందుపరచబడిన 20 ఎస్‌పీఎస్ఈలు అందుకున్న రాయితీ, గ్రాంట్లు, హామీలకు సంబంధించిన వివరాలు ***పట్టిక 1.5*** లో ఇవ్వడమైంది.

పట్టిక 1.5: ఎస్‌పీఎస్ఈలు అందుకున్న బడ్జెట్ మద్దతుకు సంబంధించిన వివరాలు

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | వివరాలు [18] | 2020-21 | | 2021-22 | | 2022-23 | |
|---|---|---|---|---|---|---|---|
| | | ఎస్‌పీఎస్ఈల సంఖ్య | మొత్తం | ఎస్‌పీఎస్ఈల సంఖ్య | మొత్తం | ఎస్‌పీఎస్ఈల సంఖ్య | మొత్తం |
| 1. | అందించిన గ్రాంట్లు/రాయితీలు | 05 | 7,981.59 | 05 | 8,248.29 | 05 | 9,683.09 |
| 2. | జారీ చేసిన హామీలు | 07 | 17,131.20 | 04 | 6,616.46 | 04 | 23,455.16 |
| 3. | కట్టుబడి ఉన్న హామీలు | 08 | 22,467.97 | 09 | 19,910.42 | 08 | 42,158.05 |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌పీఎస్ఈల తాజా ఖరారు చేయబడిన పద్దులు/సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

మిగిలిన 104 ఎస్‌పీఎస్ఈలు అభ్యర్థించినప్పటికీ సమాచారం అందించలేదు (2023 సెప్టెంబర్).

[15] మూలం: 2022-23 ఆర్థిక పద్దుల 20వ పట్టిక

[16] ఈ ఎస్‌పీఎస్ఈలు, ఈ నివేదికలో పొందుపరచబడిన ఎస్‌పీఎస్ఈలకు భిన్నం

[17] మూలం: 2022-23 ఆర్థిక పద్దుల 10వ పట్టిక

[18] రాష్ట్ర బడ్జెట్ నుండి వెళ్ళే మొత్తాన్ని మాత్రమే సూచిస్తుంది

## 1.6 పద్దుల ఖరారులో బకాయిలు

చట్టంలోని సెక్షన్ 96(1)లో నిబంధనల ప్రకారం ప్రతి ఆర్థిక సంవత్సరానికి కంపెనీల ఆర్థిక నివేదికలను సంబంధిత ఆర్థిక సంవత్సరం ముగిసిన ఆరు నెలల్లోపు, అంటే సెప్టెంబర్ చివరి నాటికి ఖరారు చేయాలి. అలా చేయడంలో విఫలమైతే చట్టంలోని సెక్షన్ 99లో నిబంధనల క్రింద శిక్షార్హమవుతారు. అదేవిధంగా, శాసనబద్ధమైన కార్పొరేషన్ల విషయంలో, వాటి పద్దులను వాటి సంబంధిత చట్టాల నిబంధనల ప్రకారం ఖరారు చేసి, తనిఖీ చేసి శాసనసభకు సమర్పిస్తారు. 2023 సెప్టెంబర్ 30 నాటికి పద్దులను ఖరారు చేయడంలో ఎస్‌పీఎస్ఈలు సాధించిన పురోగతి వివరాలు ***పట్టిక 1.6*** లో ఇవ్వడమైంది.

**పట్టిక** 1.6: పద్దులను ఖరారు చేయడానికి సంబంధించి పనిచేస్తున్న ఎస్‌పీఎస్ఈల స్థితి

| క్రమ సంఖ్య | వివరాలు | 2022-23 |
|---|---|---|
| 1. | ఎస్‌పీఎస్ఈల సంఖ్య | 103 |
| 2. | ప్రస్తుత సంవత్సరంలో ఖరారు చేసిన పద్దుల సంఖ్య | 52[19] |
| 3. | బకాయిల్లో ఉన్న పద్దుల సంఖ్య | 342 |
| 4. | పద్దులు బకాయిలలో ఉన్న ఎస్‌పీఎస్ఈల సంఖ్య | 90 |
| 5. | బకాయిల అవధి (సంవత్సరాలలో) | 1 నుండి 17 |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ఖరారు చేయబడిన పద్దులు, ఎస్‌పీఎస్ఈల నుండి అందిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

ఎస్‌పీఎస్ఈల కార్యకలాపాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత పరిపాలనా శాఖలపై ఉంది. సంబంధిత పరిపాలనా శాఖలు ఎస్‌పీఎస్ఈలు తమ పద్దులను నిర్ణీత వ్యవధిలోగా ఖరారు చేసి ఆమోదించేలా కూడా చూసుకోవాలి. ఎస్‌పీఎస్ఈల పద్దుల సమర్పణలో భారీ బకాయిలు ఉన్నందున, వాటిని పరిష్కరించడం కోసం మహాగణకులు, రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత పరిపాలనా శాఖలతో ఈ విషయాన్ని సంప్రదించారు (2023 సెప్టెంబర్, 2023 నవంబర్). అయితే, 2023 సెప్టెంబర్ నాటికి, ***అనుబంధం II*** లో చూపినట్లు ప్రముఖంగా 90 ఎస్‌పీఎస్ఈలకు చెందిన 342 పద్దులు ఒకటి నుండి 17 సంవత్సరాలకు బకాయి కలిగి ఉన్నాయి,

## 1.7 పద్దుల యొక్క బకాయిల ప్రభావం

పద్దులను ఖరారు చేయడంలో జాప్యం జరిగితే సంబంధిత చట్టాల నిబంధనల ఉల్లంఘనతో పాటు మోసం, ప్రజా ధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. ***పేరా 1.6*** లో సూచించిన పద్దుల బకాయిల స్థితిని దృష్టిలో ఉంచుకుని, 2022-23 సంవత్సరానికి జీఎస్‌డీపీకి అన్ని ఎస్‌పీఎస్ఈల వాస్తవ తోడ్పాటును నిర్ధారించలేము, రాష్ట్ర ఖజానాకు వారి సహకారాన్ని రాష్ట్ర శాసనసభకు నివేదించలేము.

## 1.8 తాజాగా ఖరారు చేయబడిన పద్దుల ప్రకారం ఎస్‌పీఎస్ఈల పనితీరు

### 1.8.1 ఎస్‌పీఎస్ఈలు ఆర్జించిన లాభం

ఈ నివేదికలో పొందుపరచబడిన 20 ఎస్‌పీఎస్ఈలలో, 2021-22లో ₹861.78 కోట్ల లాభాన్ని ఆర్జించిన 10 ఎస్‌పీఎస్ఈలతో (20 ఎస్‌పీఎస్ఈలలో) పోలిస్తే 2022-23లో 14 ఎస్‌పీఎస్ఈలు ₹2,786.83 కోట్ల లాభాలను ఆర్జించాయి. మొత్తం లాభంలో పెరుగుదలకు ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కంపెనీలే కారణం. 2022-23లో 14 ఎస్‌పీఎస్ఈలు ఆర్జించిన

[19] సమీక్షించలేదన్న ప్రమాణపత్రం జారీ చేయబడిన 13 ఎస్‌పీఎస్ఈలు మినహా

మొత్తం లాభంలో మొదటి మూడు ఎస్‌పీఎస్ఈలు 73.76 శాతం వాటాను అందించాయి. వివరాలు ***పటం 1.2*** లో ఇవ్వడమైంది.

**పటం 1.2: గరిష్ట లాభాన్ని అందించిన అగ్ర ఎస్‌పీఎస్ఈలు**

(₹ కోట్లలో)




*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌పీఎస్ఈల ఖరారు చేయబడిన పద్దులు/సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

### 1.8.2 ఎస్‌పీఎస్ఈలు చెల్లించిన డివిడెండ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ సంస్థల శాఖ జారీ చేసిన మార్గదర్శకాల (2002) ప్రకారం, కంపెనీల చట్టంలోని నిబంధనల మేరకు తరుగుదలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఆ సంవత్సరానికి ఎస్‌పీఎస్ఈల లాభాలలో నుండి తప్ప, ఏ ఆర్థిక సంవత్సరానికీ ఎస్‌పీఎస్ఈలు ఎటువంటి డివిడెండ్ ప్రకటించకూడదు లేదా చెల్లించకూడదు. అయితే, ఎస్‌పీఎస్ఈలు చెల్లించాల్సిన ఎటువంటి స్థిర డివిడెండ్ రేటును మార్గదర్శకాలు సూచించలేదు. 2022-23 సంవత్సరంలో, ఏ ఎస్‌పీఎస్ఈ కూడా ఎటువంటి డివిడెండ్ చెల్లించలేదు.

### 1.8.3 వినియోగించిన మూలధనంపై రాబడి

వినియోగించిన మూలధనంపై రాబడి (ఆర్ఓసీఈ) అనేది కంపెనీ యొక్క దీర్ఘకాలిక లాభదాయకతను, దాని మూలధనాన్ని ఎంత సమర్థవంతంగా వినియోగించుకుంటుందో కొలిచే సాధనం. వడ్డీ, పన్నులు చెల్లించే ముందు కంపెనీ ఆర్జించిన ఆదాయాలను వినియోగించిన మూలధనం[20]తో భాగించడం ద్వారా ఆర్ఓసీఈ లెక్కించబడుతుంది. 2020-21 నుండి 2022-23 మధ్య కాలంలో పని చేస్తున్న 20 ఎస్‌పీఎస్ఈల ఆర్ఓసీఈ వివరాలు ***పట్టిక 1.7*** లో ఇవ్వడమైంది.

---

[20] వినియోగించిన మూలధనం = చెల్లించిన వాటా మూలధనం + అందుబాటులో ఉన్న నిల్వలు, మిగులు + దీర్ఘకాలిక ఋణాలు – పేరుకుపోయిన నష్టాలు – వాయిదా వేసిన రెవెన్యూ వ్యయం

పట్టిక 1.7: వినియోగించిన మూలధనంపై రాబడి

(₹ కోట్లలో)

| వివరాలు | సంవత్సరం | ఎస్‌పీఎస్ఈల సంఖ్య | వడ్డీ, పన్నులను తీసివేయక ముందు ఆదాయాలు | వినియోగించిన మూలధనం | వినియోగించిన మూలధనం పై రాబడి (శాతంలో) |
|---|---|---|---|---|---|
| ప్రభుత్వ కంపెనీలు | | | | | |
| లాభం ఆర్జించిన కంపెనీలు | 2020-21 | 08 | 6,242.16 | 26,163.86 | 23.86 |
| | 2021-22 | 08 | 3,139.10 | 13,365.88 | 23.49 |
| | 2022-23 | 12 | 9,646.28 | 59,561.86 | 15.27 |
| నష్టం చవిచూసిన కంపెనీలు | 2020-21 | 09 | 1,195.99 | 17,783.07 | 6.73 |
| | 2021-22 | 09 | 1,706.36 | 38,852.27 | 4.39 |
| | 2022-23 | 05 | 210.69 | 16,946.23 | 1.24 |
| శూన్య లాభం/నష్టం చవిచూసిన కంపెనీలు | 2020-21 | 01 | 0.00 | 0.00 | -- |
| | 2021-22 | 01 | 0.00 | 0.00 | -- |
| | 2022-23 | 01 | 0.00 | 0.00 | -- |
| శాసనబద్ధ కార్పొరేషన్లు | | | | | |
| లాభం ఆర్జించిన కార్పొరేషన్లు | 2020-21 | 02 | 189.30 | 1,325.71 | 14.28 |
| | 2021-22 | 02 | 274.42 | 1,077.11 | 25.48 |
| | 2022-23 | 02 | 309.66 | 1,338.26 | 23.14 |
| నష్టం చవిచూసిన కార్పొరేషన్లు | 2020-21 | -- | -- | -- | -- |
| | 2021-22 | -- | -- | -- | -- |
| | 2022-23 | -- | -- | -- | -- |
| శూన్య లాభం/నష్టం చవిచూసిన కార్పొరేషన్లు | 2020-21 | -- | -- | -- | -- |
| | 2021-22 | -- | -- | -- | -- |
| | 2022-23 | -- | -- | -- | -- |
| మొత్తం | 2020-21 | 20 | 7,627.45 | 45,272.64 | 16.85 |
| | 2021-22 | 20 | 5,119.88 | 53,295.26 | 9.61 |
| | 2022-23 | 20 | 10,166.63 | 77,846.35 | 13.06 |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ప్రభుత్వ రంగ సంస్థల తాజా ఆర్థిక నివేదిక సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

పై పట్టికలో చూపినట్లుగా, 2020-23 కాలంలో 20 ఎస్‌పీఎస్ఈలలో ఆర్ఓసీఈ సాధారణంగా 16.85 శాతం నుండి 13.06 శాతానికి తగ్గుదల ధోరణిలో ఉంది. ఇంకా, 2022-23 సంవత్సరానికి సొంత ఆదాయాన్ని ఆర్జించగలిగి, వాణిజ్య పంథాలో నడిచే 20 ఎస్‌పీఎస్ఈలలో 17 కంపెనీల ఆర్ఓసీఈ (***అనుబంధం III*** లో వివరించిన విధంగా) ధనాత్మకంగా (13.47 శాతం) ఉంది. మిగిలిన మూడింటి ఎస్‌పీఎస్ఈలలో, రెండు[21] విద్యుత్తేతర రంగానికి చెందినవి కాగా, ఒకటి[22] విద్యుత్ రంగానికి సంబంధించినదై, 2022-23 సంవత్సరానికి ఆర్ఓసీఈ ప్రతికూలంగా ఉంది. 2022-23లో వాణిజ్య పంథాలో నడుస్తున్న 17 ఎస్‌పీఎస్ఈలలో మూడు ఎస్‌పీఎస్ఈలు నికర నష్టాలను చవిచూశాయి.

---

21 అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్

22 ఆంధ్రప్రదేశ్ ఇంధన విశ్వవిద్యాలయం

### 1.8.4 చవిచూసిన నష్టాలు

20 ఎస్‌పీఎస్ఈలలో తాజాగా ఖరారు చేసిన పద్దుల ప్రకారం, ఐదు ఎస్‌పీఎస్ఈలు నష్టాలను చవిచూశాయి. దిగువ ***పట్టిక 1.8*** లో ఇచ్చిన విధంగా ఈ ఎస్‌పీఎస్ఈలు చవిచూసిన నష్టాలు 2020-21 సంవత్సరంలో (-) ₹151 కోట్ల నుండి 2022-23లో (-) ₹1,251.63 కోట్లకు పెరిగాయి.

**పట్టిక 1.8: 2020-21 నుండి 2022-23 వరకు నష్టాలను చవిచూసిన ఎస్‌పీఎస్ఈల సంఖ్య**

(₹ కోట్లలో)

| సంవత్సరం | నష్టాలను చవిచూసిన ఎస్‌పీఎస్ఈల సంఖ్య | సంవత్సరానికి నికర నష్టం | పేరుకుపోయిన నష్టాలు | నికర విలువ |
|---|---|---|---|---|
| ప్రభుత్వ కంపెనీలు | | | | |
| 2020-21 | 09 | (-)151.00 | (-)2,263.97 | 122.38 |
| 2021-22 | 09 | (-)3,637.66 | (-)26,006.34 | (-)18,100.17 |
| 2022-23 | 05 | (-)1,251.63 | (-)4,039.91 | (-)1,766.53 |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటి ప్రభుత్వ రంగ సంస్థల తాజా ఆర్థిక నివేదికల సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

2022-23లో, ఐదు ఎస్‌పీఎస్ఈలు చవిచూసిన మొత్తం ₹1,251.63 కోట్ల నష్టంలో, ప్రధాన భాగం 98.07 శాతం అంటే ₹1,227.55 కోట్లు, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్ అనే ఒక విద్యుత్ రంగ ఎస్‌పీఎస్ఈ ద్వారా వచ్చింది. ఇంకా, ఈ ఎస్‌పీఎస్ఈలలో పెట్టుబడి వివరాలు క్రింద ***పట్టిక 1.9*** లో ఇవ్వడమైంది.

**పట్టిక 1.9: 2022-23 సంవత్సరంలో నష్టాలను చవిచూసిన ఎస్‌పీఎస్ఈలలో పెట్టుబడి**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | కంపెనీల/ కార్పొరేషన్ల పేరు | చెల్లించిన మూలధనం | | | | దీర్ఘకాలిక ఋణాలు | | | | పన్ను తర్వాత నికర లాభం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం | భారత ప్రభుత్వం | ఇతరాలు | మొత్తం | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం | భారత ప్రభుత్వం | ఇతరాలు | మొత్తం | |
| ప్రభుత్వ కంపెనీలు | | | | | | | | | | |
| 1. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్ | 100.00 | 0 | 1,968.28 | 2,068.28 | 0.00 | 0.00 | 16,155.38 | 16,155.38 | (-) 1,227.55 |
| 2. | గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ | 0 | 0 | 100.00 | 100.00 | 0.00 | 0.00 | 183.64 | 183.64 | (-) 3.82 |
| 3. | అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | 100.00 | 0 | 0.00 | 100.00 | 0.00 | 0.00 | 2,282.91 | 2,282.91 | (-) 12.50 |
| 4. | ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ | 5.00 | 0 | 0.00 | 5.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | (-) 3.12 |
| 5. | వైఎస్ఆర్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ | 0.10 | 0 | 0.00 | 0.10 | 49.97 | 0.00 | 40.85 | 90.93 | (-) 4.65 |
| మొత్తం | | 205.10 | 0 | 2,068.28 | 2,273.38 | 49.97 | 0.00 | 18,662.78 | 18,712.76 | (-)1,251.63 |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటి ప్రభుత్వ రంగ సంస్థల తాజాగా ఖరారు చేయబడిన పద్దులు/సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

2023 మార్చి 31 నాటికి, నష్టాల్లో ఉన్న ఐదు ఎస్‌పీఎస్ఈలలో మొత్తం పెట్టుబడి ₹20,986.14 కోట్లు కాగా, ఇందులో 10.83 శాతం ఈక్విటీ మూలధనం (₹2,273.38 కోట్లు), 89.16 శాతం దీర్ఘకాలిక ఋణాలు

(₹18,712.76 కోట్లు) ఉన్నాయి. మొత్తం పెట్టుబడిలో, ఈక్విటీ, దీర్ఘకాలిక ఋణాల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి ₹255.07 కోట్లు కాగా, ఇతర వనరుల నుండి ₹20,731.06 కోట్ల పెట్టుబడి సేకరించబడింది.

### 1.8.5 ఎస్‌పీఎస్ఈల నికర విలువ హరించుకుపోవటం

నికర విలువ అంటే, ముఖ్యంగా ఒక సంస్థ యజమానులకు ఎంత విలువైనదో తెలిపే సాధనం. ప్రతికూల నికర విలువ అనేది పేరుకుపోయిన నష్టాలు, వాయిదా వేయబడిన రెవెన్యూ వ్యయం ద్వారా యజమాని మొత్తం పెట్టుబడి హరించుకుపోయిందని తెలియచేస్తుంది.

2023 మార్చి 31 నాటికి, 20 ఎస్‌పీఎస్ఈలలో తొమ్మిది ఎస్‌పీఎస్ఈల యొక్క పేరుకుపోయిన నష్టాలు ₹33,585.23 కోట్లు. ఈ తొమ్మిది ఎస్‌పీఎస్ఈలలో, ఐదు ఎస్‌పీఎస్ఈలు[23] 2022-23లో ₹1,251.63 కోట్ల నష్టాన్ని చవిచూడగా, నాలుగు ఎస్‌పీఎస్ఈలు[24] తాజాగా ఖరారు చేసిన పద్దుల ప్రకారం ₹29,545.32 కోట్ల పేరుకుపోయిన నష్టాలు కలిగి ఉన్నప్పటికీ ఈ సంవత్సరం నష్టాన్ని చవిచూడలేదు. 20 ఎస్‌పీఎస్ఈలలో ఆరు ₹3,955.37 కోట్ల మిగులును కలిగి ఉన్నాయి, ఐదు ఎస్‌పీఎస్ఈలు వారి తాజా పద్దుల ప్రకారం నష్టాలు లేదా మిగులు లేకుండా ఉన్నాయి.

పేరుకుపోయిన నష్టాల కారణంగా, ఈ 20 ఎస్‌పీఎస్ఈలలో వాటాదారుల నిధులు ₹6,747.58 కోట్లకు (చెల్లించిన మూలధనం: ₹6,032.22 కోట్లు + అందుబాటులో ఉన్న నిల్వలు: ₹715.36 కోట్లు) గాను, మొత్తం ₹22,882.28 కోట్ల ప్రతికూల నికర విలువను కలిగి ఉన్నాయి. నష్టాలను చవిచూసిన తొమ్మిది ఎస్‌పీఎస్ఈలలో, ప్రధానంగా మూడు విద్యుత్ పంపిణీ కంపెనీలలో (డిస్కామ్‌లు) ₹29,544.74 కోట్లు (87.97 శాతం) మరియు విద్యుత్ అభివృద్ధి కంపెనీలో ₹3,863.65 కోట్ల (11.50 శాతం) నష్టాలు ఉన్నాయి. అయితే, ఈ డిస్కామ్‌లు ప్రస్తుతం వాటి కార్యకలాపాల రంగాలలో గుత్తాధిపత్యం కలిగి ఉన్నందున, వాటి ఆదాయ సముపార్జన మొత్తం సాంకేతిక, వాణిజ్య నష్టాలను తగ్గించడం, సంబంధిత రంగ నియంత్రణా సంస్థ అంటే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ (ఏపీఈఆర్‌సీ) నిర్ణయాలు, కార్యాచరణ సామర్థ్యాలు మొదలైనవి వివిధ అంశాలపై ఆధారపడి ఉన్నందున, వాటి దీర్ఘకాలిక మనుగడ గురించి వ్యాఖ్యానించలేము. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి సంస్థ, అమరావతి అభివృద్ధి సంస్థ విషయంలో, వాటి మనుగడ వరుసగా ఏపీఈఆర్‌సీ యొక్క ధరల ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వ్యాపారంపై ఆధారపడి ఉంటుంది.

**పట్టిక 1.10: 2023 సెప్టెంబర్ 30 నాటికి తాజాగా ఖరారు చేయబడిన పద్దుల ప్రకారం నికర విలువ క్షీణించిన ఎస్‌పీఎస్ఈల వివరాలు**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | ఎస్‌పీఎస్ఈల పేరు | పద్దులు ఖరారు చేయబడిన ప్రస్తుత సంవత్సరం | చెల్లించిన మొత్తం మూలధనం | వడ్డీ, పన్ను, డివిడెండు చెల్లించిన తర్వాత నికర లాభం/ నష్టం | పేరుకుపోయిన నష్టాలు | నికర విలువ | 2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీ | 2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఋణం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్ | 2021-22 | 2,068.28 | (-) 1,227.55 | (-) 3,863.65 | (-) 1,795.37 | 100.00 | 0.00 |
| 2. | ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత | 2022-23 | 0.10 | 482.16 | (-) 9,725.79 | (-) 9,725.69 | 0.10 | 0.00 |

23 ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్, వైఎస్ఆర్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్

24 ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఇంధన విశ్వవిద్యాలయం

| క్రమ సంఖ్య | ఎస్‌పీఎస్ఈల పేరు | పద్దులు ఖరారు చేయబడిన ప్రస్తుత సంవత్సరం | చెల్లించిన మొత్తం మూలధనం | వడ్డీ, పన్ను, డివిడెండు చెల్లించిన తర్వాత నికర లాభం/ నష్టం | పేరుకుపోయిన నష్టాలు | నికర విలువ | 2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీ | 2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఋణం |
|---|---|---|---|---|---|---|---|---|
| | విద్యుత్ పంపిణీ కార్పొరేషన్ లిమిటెడ్ | | | | | | | |
| 3. | ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | 2022-23 | 121.23 | 19.70 | (-) 7,237.94 | (-) 7,116.71 | 121.23 | 24.61 |
| 4. | ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ | 2022-23 | 358.72 | 1,233.80 | (-) 12,581.01 | (-) 12,222.29 | 358.72 | 9.48 |
| 5. | అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | 2021-22 | 100 | (-)12.50 | (-) 136.96 | (-) 36.96 | 100.00 | 0.00 |
| 6. | ఆంధ్రప్రదేశ్ ఇంధన విశ్వవిద్యాలయం | -- | 0.05 | 0.00 | (-) 0.58 | (-) 0.53 | 0.00 | 0.00 |
| 7. | ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ | 2021-22 | 5.00 | (-)3.12 | (-) 14.93 | (-) 9.93 | 5.00 | 0.00 |
| 8. | వైఎస్ఆర్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ | 2019-20 | 0.10 | (-)4.65 | (-) 11.14 | (-) 11.04 | 0.10 | 49.97 |
| మొత్తం | | | 2,653.48 | 487.84 | 33,572.00 | (-) 30,918.52 | 685.15 | 84.06 |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటి ప్రభుత్వ రంగ సంస్థల తాజాగా ఖరారు చేయబడిన పద్దులు/సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

*గమనిక: పై పట్టిక లో క్రమ సంఖ్య 1, 5 నుండి 8 వరకు చూపబడిన సమాచారం, 2022-23కు సంబంధించి అందుకున్న ప్రకారం*

తొమ్మిది ఎస్‌పీఎస్ఈలలో పైన పేర్కొన్న ఎనిమిదింటి[25] నికర విలువ పూర్తిగా క్షీణించిపోయింది, వాటి నికర విలువ సున్నా లేదా ప్రతికూలంగా ఉంది. 2023 మార్చి 31 నాటికి ₹2,653.48 కోట్ల ఈక్విటీ పెట్టుబడికి గానూ ఈ ఎనిమిది ఎస్‌పీఎస్ఈల నికర విలువ, (-) ₹30,918.52 కోట్లుగా ఉంది. మూలధనం క్షీణించిన ఎనిమిది ఎస్‌పీఎస్ఈలలో, 2023 మార్చి 31నాటికి మూడు ఎస్‌పీఎస్ఈలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఋణాలు ₹84.06 కోట్లుగా ఉన్నాయి.

## 1.9 పద్దులపై వ్యాఖ్యలు

### 1.9.1 కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 143 క్రింద ఎస్‌పీఎస్ఈల పద్దుల తనిఖీ

2023 సెప్టెంబర్ 30 నాటికి, 13 ఎస్‌పీఎస్ఈలు 2022-23 సంవత్సరానికి తమ ఆర్థిక నివేదికలను సమర్పించాయి. ఇంకా, 28 ఎస్‌పీఎస్ఈలు 2014-15 నుండి 2021-22 వరకు ఉన్న మునుపటి సంవత్సరాలకు 50 ఆర్థిక నివేదికలు/పద్దులను సమర్పించాయి.

[25] తొమ్మిదవ ఎస్‌పీఎస్ఈ - గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ నష్టాలను కూడబెట్టుకున్నప్పటికీ, సానుకూల నికర విలువను కలిగి ఉన్నందున పైన పేర్కొన్న వాటిలో చేర్చలేదు.

ఈ కాలంలో (2022 అక్టోబర్ నుండి 2023 సెప్టెంబర్ వరకు) అందిన 69[26] పద్దులలో, 20 పద్దులకు సంబంధించి అనుబంధ తనిఖీ, సీఏజీ వ్యాఖ్యల జారీ పూర్తయింది (14 పద్దులు-తుది వ్యాఖ్యలు, ఆరు పద్దులు-శూన్య వ్యాఖ్యలు), 11 పద్దులకు సమీక్ష జరపలేదనే ప్రమాణపత్రం (ఎన్ఆర్సీ) జారీ చేయబడింది. ఇంకా, 2022 అక్టోబర్ ప్రారంభంలో అపరిష్కృతంగా ఉన్న 36 పద్దులలో, 32 పద్దులకు సీఏజీ వ్యాఖ్యలు జారీ చేయబడ్డాయి (27 పద్దులు-తుది వ్యాఖ్యలు, ఐదు పద్దులు- శూన్య వ్యాఖ్యలు), రెండు పద్దులకు ఎన్ఆర్సీ జారీ చేయబడింది, రెండు పద్దుల ఆడిట్ సర్టిఫికెట్లు పురోగతిలో ఉన్నాయి. ఆ విధంగా, 2023 సెప్టెంబర్ 30 నాటికి, 40 పద్దులు వివిధ దశల్లో ప్రక్రియలో ఉన్నాయి. వీటిలో 38 ఈ సంవత్సరంలో స్వీకరించబడ్డాయి, రెండు మునుపటి కాలానికి చెందినవి. అలా, 41 ఆర్థిక నివేదికలకు సంబంధించి తుది వ్యాఖ్యలు జారీ చేయగా (***అనుబంధం IV*** లో వివరించిన విధంగా), 11 ఆర్థిక నివేదికలకు శూన్య వ్యాఖ్యలు జారీ చేయబడ్డాయి.

### 1.9.2 శాసనబద్ధమైన ఆడిటర్ నివేదికకు అనుబంధంగా భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ముఖ్యమైన వ్యాఖ్యలు

2022-23 సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక నివేదికలు, 2023 సెప్టెంబర్ 30నాటికి అందిన మునుపటి సంవత్సరాల ఆర్థిక నివేదికల తనిఖీ తర్వాత, ఎంపిక చేసిన 52[27] ఎస్పీఎస్ఈల పద్దులకు అనుబంధ తనిఖీలను సీఏజీ నిర్వహించింది.స. ***అనుబంధం V*** లో వివరించిన విధంగా, ప్రభుత్వ కంపెనీల ఆర్థిక నివేదికలపై జారీ చేయబడిన కొన్ని ముఖ్యమైన వ్యాఖ్యలు, వ్యాఖ్యల ఆర్థిక ప్రభావం లాభదాయకతపై ₹139.32 కోట్లు ఉండగా, ఆస్తులు/అప్పులపై ఇది ₹1,207.66 కోట్లుగా ఉంది.

## 1.10 ఎస్పీఎస్ఈలలో పెట్టుబడుల ఉపసంహరణ, పునర్నిర్మాణం, ప్రైవేటీకరణ, విద్యుత్ రంగంలో సంస్కరణలు

2022-23 సంవత్సరంలో, ఏ ఎస్పీఎస్ఈలోనూ పెట్టుబడుల ఉపసంహరణ జరగలేదు లేదా ఏ ఎస్పీఎస్ఈ ప్రైవేటీకరించబడలేదు.

## 1.11 కార్పొరేట్ గవర్నెన్స్

కార్పొరేట్ గవర్నెన్స్ అనేది ప్రభుత్వ కంపెనీలు కార్పొరేట్ పాలనా సూత్రాలకు కట్టుబడి ఉండే విధంగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వ కంపెనీల డైరెక్టర్ల బోర్డు (బీఓడీలు)లో స్వతంత్ర డైరెక్టర్లు/మహిళా డైరెక్టర్ల నియామకం, బీఓడీలు, వాటి క్రింద ఏర్పడిన కమిటీల సమావేశాలకు హాజరు కావడం, డైరెక్టర్ల బోర్డు సమావేశాలు నిర్వహించడం మొదలైన వాటికి సంబంధించిన అంశాలు ప్రముఖంగా పేర్కొనబడ్డాయి.

### 1.11.1 పరిచయం

కార్పొరేట్ గవర్నెన్స్ అనేది వినియోగదారులు, సరఫరాదారులు, ఉద్యోగులు, వాటాదారులు, బ్యాంకర్లు, సమాజం వంటి వివిధ వర్గాల విశ్వాసాన్ని పెంపొందించడంపై దృష్టి పెడుతుంది. ఒక కంపెనీ కార్పొరేట్ గవర్నెన్స్ యొక్క నియమాలు, పద్ధతులు, ప్రక్రియల వ్యవస్థతో నిర్దేశించబడుతూ నియంత్రించబడుతుంది. ఇంకా, ఏదైనా ఎస్పీఎస్ఈ యొక్క కార్పొరేట్ గవర్నెన్స్ చట్రం పారదర్శకత, సంపూర్ణంగా బహిరంగపరచడం, స్వతంత్ర పర్యవేక్షణ, అందరికీ

---

[26] ఇందులో నిష్క్రియాత్మక ఎస్పీఎస్ఈలు అంటే ఏబీసీ నెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మూడు ఖాతాలు, ఇంకా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు బయో వ్యాలీ ఇంక్యుబేషన్ కౌన్సిల్ అనే మూడు సంస్థల యొక్క మూడు సవరించిన ఖాతాలు కూడా ఉన్నాయి.

[27] తనిఖీ నిర్వహించిన 52 పద్దులలో, 20 పద్దులు 01.10.2022 నుండి 30.09.2023 వరకు స్వీకరించబడ్డాయి, మిగిలిన 32 పద్దులు 01.10.2022 కి ముందు స్వీకరించబడ్డాయి. ఇంకా, 52 పద్దులలో 30.09.2023 వరకు ఎన్ఆర్సీలు జారీ చేయబడిన 13 పద్దులు మినహాయించబడ్డాయి

సమ న్యాయం అనే నాలుగు స్తంభాలపై ఆధారపడి ఉంటుంది. కార్పొరేట్ గవర్నెన్స్‌కు కట్టుబడి ఉండటం వ్యాపారంలో జవాబుదారీతనం, పారదర్శకతను తెస్తుంది, వాటాదారులలో విశ్వాసాన్ని పెంచుతుంది.

### 1.11.2 కంపెనీల చట్టం, 2013లో ఉన్న నిబంధనలు

కంపెనీల చట్టం, 1956 స్థానంలో, 2013 ఆగస్టు 29న కంపెనీల చట్టం, 2013 అమలులోకి వచ్చింది. అదనంగా, నిర్వహణ, పరిపాలన; డైరెక్టర్ల నియామకం, అర్హత; బోర్డు సమావేశాలు, దాని అధికారాలు; పద్దులపై కంపెనీల నియమాలు, 2014ను కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2014 మార్చిలో నోటిఫై చేసింది. కంపెనీల చట్టం, 2013, దాని క్రింద జారీ చేయబడిన నియమాలు కార్పొరేట్ గవర్నెన్స్ కోసం ఒక దృఢమైన చట్రాన్ని అందిస్తుంది. ఇవి అవసరాలు, ఇతర వాటితో పాటు క్రింద తెలిపిన అంశాలను అందచేస్తుంది:

కంపెనీల (డైరెక్టర్ల నియామకం, అర్హత), నియమాలు, 2014లోని 5వ నియమంతో చదవబడిన షెడ్యూల్ IV, (సెక్షన్లు 149 (6) మరియు (8)) స్వతంత్ర డైరెక్టర్లకు ఉండ వలసిన అర్హతలు, వృత్తిపరమైన ప్రవర్తనకు సంబంధించిన విధులు, మార్గదర్శకాలు.

కంపెనీల బోర్డులో తప్పనిసరిగా ఒక మహిళా డైరెక్టర్ నియామకం {సెక్షన్ 149(1)}.

తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిన కమిటీలు: కార్పొరేట్ సామాజిక బాధ్యతల కమిటీ {సెక్షన్ (135)}, ఆడిట్ కమిటీ {సెక్షన్ 177(1)}, నియామక మరియు పారితోషిక కమిటీ {సెక్షన్ 178(1)}, వాటాదారుల సంబంధాల కమిటీ {సెక్షన్ 178(5)} .

బోర్డు యొక్క రెండు వరుస సమావేశాల మధ్య 120 రోజులకు మించని విధంగా ప్రతి సంవత్సరం కనీసం నాలుగు డైరెక్టర్ల బోర్డు సమావేశాల నిర్వహణ {సెక్షన్ 173(1)}.

### 1.11.3 కార్పొరేట్ గవర్నెన్స్ పై సెబీ మార్గదర్శకాలు

కంపెనీల చట్టం, 2013 అమలులోకి వచ్చిన తరువాత, సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ), మునుపటి నిబంధనలను రద్దు చేస్తూ, 2021 సెప్టెంబర్ 7 నుండి అమలులోకి వచ్చే విధంగా సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్, వెల్లడి అవసరాలు) నిబంధనలు, 2015ను (2021 సెప్టెంబర్) నోటిఫై చేసింది.

మొత్తం 103 ఎస్‌పీఎస్ఈలలో రెండు ఎస్‌పీఎస్ఈలు అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యపానీయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక సంస్థ మాత్రమే లిస్టెడ్ ఎస్‌పీఎస్ఈలుగా నమోదు చేయబడ్డాయి. ఈ రెండు ఎస్‌పీఎస్ఈలు డెట్-లిస్ట్ చేయబడ్డాయి. రెండు ఎస్‌పీఎస్ఈలు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్, వెల్లడి అవసరాలు) నిబంధనలు, 2021 యొక్క నిబంధనలను పాటించాయి.

## 1.12 బోర్డు డైరెక్టర్ల కూర్పు

బోర్డు అనేది, కార్పొరేట్ నిర్వహణ కోసం విధానాలను రూపొందించడానికి, సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి క్రమం తప్పకుండా సమావేశమయ్యే, ఎన్నికైన లేదా నియమించబడిన వ్యక్తుల సమిష్టి సంస్థ. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 2 (10) ప్రకారం, ఒక కంపెనీకి సంబంధించి 'బీఓడీలు' లేదా 'బోర్డు' అంటే కంపెనీ డైరెక్టర్ల సమిష్టి సంస్థ.

### 1.12.1 స్వతంత్ర డైరెక్టర్లు

బోర్డులో స్వతంత్ర ప్రతినిధులు ఉండటం, యాజమాన్య నిర్ణయాలపై స్వతంత్ర దృక్పథాన్ని తీసుకోగల సామర్థ్యం కలిగి ఉండటం, వాటాదారుల మరియు ఇతర వాటాదారుల ప్రయోజనాలను కాపాడే మార్గంగా విస్తృతంగా పరిగణించబడుతుంది.

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 149 (6) ప్రకారం, ఒక కంపెనీకి సంబంధించి స్వతంత్ర డైరెక్టర్ (ఐడీ) అంటే మేనేజింగ్ డైరెక్టర్ లేదా పూర్తి-కాల డైరెక్టర్ లేదా నామినీ డైరెక్టర్ కాకుండా వేరే డైరెక్టర్ అని, సమగ్రత కలిగిన వ్యక్తి అని, సంబంధిత నైపుణ్యం, అనుభవాన్ని కలిగి ఉంటారని నిర్దేశించబడింది. అంతేకాకుండా, స్వతంత్ర డైరెక్టర్ ప్రమోటర్గా ఉండకూడదు లేదా కంపెనీ యొక్క లేదా దాని హోల్డింగ్, అనుబంధ లేదా అసోసియేట్ కంపెనీకి

ప్రమోటర్లు/ డైరెక్టర్లకు సంబంధించిన వాడై ఉండకూడదు. స్వతంత్ర డైరెక్టర్ స్వయంగా లేదా అతని బంధువులు ఈ సెక్షన్‌లో సూచించిన కాలవధిలో నిర్దేశించిన ద్రవ్యపరిమితికి మించి కంపెనీ లేదా దాని హోల్డింగ్ లేదా అనుబంధ లేదా అసోసియేట్ కంపెనీలలో లావాదేవీలు కలిగి ఉండకూడదు. ఈ సెక్షన్‌లో సూచించిన కాలవ్యవధిలో స్వతంత్ర డైరెక్టర్ స్వయంగా లేదా అతని బంధువులు కంపెనీ లేదా దాని హోల్డింగ్ లేదా అనుబంధ లేదా అసోసియేట్ కంపెనీలలో కీలక నిర్వాహక పదవిని కలిగి ఉండకూడదు, వీటిలో ఉన్న ఉద్యోగులు, ఆడిటర్లు, కంపెనీ కార్యదర్శకులు మొదలైన వారితో సంబంధాలను కలిగి ఉండకూడదు.

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 149 (4) ప్రకారం ప్రతి లిస్టెడ్ పబ్లిక్ కంపెనీ యొక్క మొత్తం డైరెక్టర్ల సంఖ్యలో కనీసం మూడింట ఒక వంతును స్వతంత్ర డైరెక్టర్లు ఉండాలి. ఇంకా, కంపెనీల (డైరెక్టర్ల నియామకం, అర్హత) నియమాలు 2014 లోని నియమం 4 ప్రకారం, (i) పబ్లిక్ కంపెనీలు; పది కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ చెల్లించిన వాటా మూలధనం లేదా (ii) వంద కోట్ల రూపాయలు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవర్; లేదా (iii) మొత్తంగా, యాభై కోట్ల రూపాయలకు మించి బకాయి ఉన్న ఋణాలు, డిబెంచర్లు, డిపాజిట్లు కలిగి ఉన్న పబ్లిక్ కంపెనీలు కనీసం ఇద్దరు డైరెక్టర్లను స్వతంత్ర డైరెక్టర్లుగా కలిగి ఉండాలి.

ఇంకా, ఈ నియమం క్రింద వచ్చే కంపెనీ ఒక ఆడిట్ కమిటీని కూడా ఏర్పాటు చేయాలి. చట్టం, 2013 లోని సెక్షన్ 177(2) ప్రకారం అటువంటి ఆడిట్ కమిటీలో కనీసం ముగ్గురు డైరెక్టర్లు ఉండాలి, స్వతంత్ర డైరెక్టర్లు అధిక సంఖ్యలో ఉండేట్లు నియమించబడాలి.

ఒక కంపెనీ వరుసగా మూడు సంవత్సరాలు, మూడు షరతులలో దేనినైనా నెరవేర్చకపోయినట్లైతే, అటువంటి షరతులలో దేనినైనా తీర్చే వరకు ఈ నిబంధనలను పాటించాల్సిన అవసరం లేదని నియమం తెలియచేస్తుంది.

ఇంకా, నియమం 4 (2) ప్రకారం, మూడు రకాలైన పబ్లిక్ కంపెనీలలో, అనగా ఉమ్మడి సంస్థ లేదా పూర్తిగా యాజమాన్య హక్కు గల అనుబంధ సంస్థ లేదా నిద్రాణమైన కంపెనీలు, స్వతంత్ర డైరెక్టర్ని నియమించాల్సిన అవసరం లేదు.

42 ఎస్‌పిఎస్ఈల నుండి లభించిన సమాచారం ప్రకారం, 2013 చట్టం, పైన పేర్కొన్న నియమం యొక్క నిబంధనల మేరకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 13 ఎస్‌పిఎస్ఈలు స్వతంత్ర డైరెక్టర్లను నియమించాల్సి ఉంది. బోర్డు డైరెక్టర్ల కూర్పు సమీక్ష ఆధారంగా ఈ ఎస్‌పిఎస్ఈలలో స్వతంత్ర డైరెక్టర్ల నియామకం యొక్క సంగ్రహించబడిన స్థితి ***పట్టిక 1.11*** లో ఇవ్వడమైంది.

**పట్టిక 1.11: స్వతంత్ర డైరెక్టర్ల నియామక స్థితి**

| వివరాలు | 2023 మార్చి31 నాటికి |
|---|---|
| స్వతంత్ర డైరెక్టర్లను నియమించాల్సి ఉన్న ఎస్‌పిఎస్ఈల సంఖ్య | 13 |
| అవసరమైన సంఖ్యలో స్వతంత్ర డైరెక్టర్లు కలిగిన ఎస్‌పిఎస్ఈల సంఖ్య | 4[28] |
| అవసరమైన సంఖ్యలో స్వతంత్ర డైరెక్టర్లు లేని ఎస్‌పిఎస్ఈల సంఖ్య | -- |
| ఏ స్వతంత్ర డైరెక్టర్లు లేని ఎస్‌పిఎస్ఈల సంఖ్య | 9[29] |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌పిఎస్ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

### 1.12.2 బోర్డులో మహిళా డైరెక్టర్

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 149 (1), కంపెనీల (డైరెక్టర్ల నియామకం, అర్హత) నియమాలు, 2014లోని నియమం 3తో కలిపి చదివినప్పుడు (i) ప్రతి లిస్టెడ్ కంపెనీ; లేదా (ii) (ఎ) ₹100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ

---

28 ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ మద్యపానీయాల కార్పొరేషన్ లిమిటెడ్

29 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్, ఎన్ఐసిడిఐటి కృష్ణపట్నం పారిశ్రామిక నగర అభివృద్ధి లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ప్రసార కార్పొరేషన్

చెల్లించిన వాటా మూలధనం; లేదా (బి) ₹300 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవర్ కలిగిన ప్రతి ఇతర పబ్లిక్ కంపెనీలలో కనీసం ఒక మహిళా డైరెక్టర్ నియమించబడాలి. ఇంకా, మహిళా డైరెక్టర్ యొక్క ఏదైనా అడపాదడపా ఏర్పడే ఖాళీని బోర్డు వెంటనే కానీ తక్షణ తదుపరి బోర్డు సమావేశంలోగా లేదా అటువంటి ఖాళీ తేదీ నుండి మూడు నెలలలోపు గానీ, ఏది తరువాత అయితే ఆలోపు భర్తీ చేయాలి.

ఎస్‌పీఎస్ఈలు అందజేసిన సమాచారం ప్రకారం, 2022-23లో 11 ఎస్‌పీఎస్ఈలు మహిళా డైరెక్టర్లను నియమించాల్సి ఉంది. ఈ 11 ఎస్‌పీఎస్ఈలలో, నాలుగు ఎస్‌పీఎస్ఈలు మాత్రమే ***పట్టిక 1.12*** లో చూపిన విధంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో కనీసం ఒక మహిళా డైరెక్టర్‌ని కలిగి ఉన్నాయి.

**పట్టిక 1.12: 2022-23 లో కనీసం ఒక మహిళా డైరెక్టర్ గల ఎస్‌పీఎస్ఈలు**

| క్రమ సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ పేరు |
|---|---|
| 1. | అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ |
| 2. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యపానీయాల కార్పొరేషన్ లిమిటెడ్ |
| 3. | ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ |
| 4. | ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ |

*మూలం: ఎస్‌పీఎస్ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

మిగిలిన ఏడు ఎస్‌పీఎస్ఈలలో, క్రింద ఇవ్వబడిన ***పట్టిక 1.13*** లో చూపిన విధంగా 2023 మార్చి 31నాటికి మహిళా డైరెక్టర్‌ను నియమించలేదు.

**పట్టిక 1.13: 2022-23 లో మహిళా డైరెక్టర్లు లేని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు**

| క్రమ సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ పేరు |
|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ |
| 2. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్ |
| 3. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్ |
| 4. | జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ (ఎన్ఐసీడీఐటీ) కృష్ణపట్నం పారిశ్రామిక నగరాభివృద్ధి లిమిటెడ్ |
| 5. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల కార్పొరేషన్ లిమిటెడ్ |
| 6. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్ |
| 7. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ప్రసార కార్పొరేషన్ లిమిటెడ్ |

*మూలం: ఎస్‌పీఎస్ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

## 1.13 స్వతంత్ర డైరెక్టర్ల నియామకం, పనితీరు

### 1.13.1 అధికారిక నియామక లేఖ జారీ చేయడం, సాధారణ సమావేశంలో ఆమోదించడం

కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ IV ప్రకారం, వాటాదారుల సమావేశంలో (సాధారణ సమావేశం) స్వతంత్ర డైరెక్టర్ల నియామకం ఆమోదించబడుతుంది. ఇంకా, నియామక నిబంధనలు, షరతులను నిర్దేశించే నియామక లేఖ ద్వారా స్వతంత్ర డైరెక్టర్ల నియామకం అధికారికరించబడుతుంది. ఇంకా, స్వతంత్ర డైరెక్టర్ల నియామక నిబంధనలు, షరతులను కంపెనీ వెబ్‌సైట్‌లో కూడా పోస్ట్ చేయడం అవసరం.

### 1.13.2 స్వతంత్ర డైరెక్టర్ల శిక్షణ

కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ IV {పేరా III (1)- స్వతంత్ర డైరెక్టర్ల విధులు} ప్రకారం. స్వతంత్ర డైరెక్టర్‌లు తగిన ప్రవేశ శిక్షణ పొందాలి. వారి నైపుణ్యాలు, జ్ఞానం, కంపెనీకి సంబంధించిన విషయాలను క్రమం తప్పకుండా నవీకరించుకోవాలి. ఎస్‌పీఎస్ఈలు అందజేసిన సమాచారం ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో బోర్డులో ఉన్న స్వతంత్ర డైరెక్టర్లకు ఎస్‌పీఎస్ఈలు ఏవీ అలాంటి శిక్షణ ఇవ్వలేదు.

### 1.13.3 కంపెనీ బోర్డు సమావేశాలు, బోర్డు కమిటీల సమావేశాలు, సాధారణ సమావేశాలకు హాజరు కావడం

2013 చట్టంలోని షెడ్యూల్ IV (III) (3), స్వతంత్ర డైరెక్టర్లు తను/ఆమె సభ్యుడిగా ఉన్న డైరెక్టర్ల బోర్డు మరియు బోర్డు కమిటీల అన్ని సమావేశాలకు హాజరు కావడానికి కృషి చేయాలని తెలుపుతుంది.

#### 1.13.3.1 బోర్డు సమావేశాలు

సమావేశ సమయంలో బోర్డులో ఉన్న స్వతంత్ర డైరెక్టర్ల హాజరు స్థితి ***పట్టిక 1.14*** లో ఇవ్వడమైంది.

**పట్టిక 1.14: 2022-23 లో బోర్డు సమావేశాలలో స్వతంత్ర డైరెక్టర్ల హాజరు**

| క్రమ సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ పేరు | బోర్డు సమావేశాల సంఖ్య | 100 శాతం స్వతంత్ర డైరెక్టర్ల హాజరు ఉన్న సమావేశాల సంఖ్య |
|---|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్ | 10 | 0 |
| 2. | ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | 15 | 0 |
| 3. | ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ | 11 | 0 |
| 4. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యపానీయాల కార్పొరేషన్ లిమిటెడ్ | 12 | 1 |

*మూలం: ఎస్‌పీఎస్ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

పై పట్టిక నుండి బోర్డు సమావేశాలలో 100 శాతం స్వతంత్ర డైరెక్టర్ల హాజరు రెండు శాతమేనని చూడవచ్చు.

#### 1.13.3.2 బోర్డు కమిటీల సమావేశం

**ఆడిట్ కమిటీ –** 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఆడిట్ కమిటీ సమావేశాల సమయంలో బోర్డులో స్వతంత్ర డైరెక్టర్ల హాజరు స్థితి ***పట్టిక 1.15*** లో ఇవ్వడమైంది.

**పట్టిక 1.15: ఆడిట్ కమిటీ సమావేశాలలో స్వతంత్ర డైరెక్టర్ల హాజరు**

| క్రమ సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ పేరు | సమావేశపు తేదీ | బోర్డులో ఉన్న స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య | హాజరైన స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య |
|---|---|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్ | 14.07.2022 | 2 | 1 |
| | | 29.12.2022 | 2 | 0 |
| 2. | ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | 20.05.2022 | 3 | 2 |
| | | 28.06.2022 | 3 | 2 |
| | | 26.08.2022 | 3 | 2 |
| | | 10.11.2022 | 3 | 2 |
| | | 27.02.2023 | 3 | 2 |
| 3. | ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ | 26.05.2022 | 2 | 2 |
| | | 28.06.2022 | 2 | 2 |
| | | 20.08.2022 | 2 | 2 |
| | | 13.09.2022 | 2 | 2 |
| | | 14.11.2022 | 2 | 2 |
| | | 25.02.2023 | 2 | 2 |
| 4. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యపానీయాల కార్పొరేషన్ లిమిటెడ్ | 08.12.2022 | 3 | 2 |
| | | 13.02.2023 | 3 | 2 |
| | | 20.03.2023 | 3 | 1 |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌పీఎస్ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

### 1.13.3.3 సర్వసభ్య సమావేశం

కంపెనీల చట్టం, 2013లోని షెడ్యూల్ IV (III) (5) ప్రకారం, స్వతంత్ర డైరెక్టర్లు కంపెనీ యొక్క అన్ని సర్వసభ్య సమావేశాలకు హాజరు కావడానికి కృషి చేయాలని చెబుతుంది. ఎస్‌పిఎస్ఈలు అందజేసిన సమాచారం ప్రకారం, 2022-23లో వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎమ్) సమయంలో ఐదు ఎస్‌పిఎస్ఈల బోర్డులలో స్వతంత్ర డైరెక్టర్లు ఉన్నారు. 2022-23లో జరిగిన ఏజీఎమ్ వివరాలు, ఎస్‌పిఎస్ఈ బోర్డులోని స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య, సమావేశానికి హాజరైన వారి సంఖ్య ***పట్టిక 1.16*** లో ఇవ్వడమైంది.

**పట్టిక 1.16: వార్షిక సర్వ సభ్య సమావేశాలలో స్వతంత్ర డైరెక్టర్ల హాజరు**

| క్రమ సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ పేరు | ఏజీఎమ్ తేదీ | బోర్డులో ఉన్న స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య | హాజరైన స్వతంత్ర డైరెక్టర్ల సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్ | 29.12.2022 | 2 | 2 |
| 2 | ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | 30.08.2022 | 3 | 2 |
| 3 | ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ | 13.09.2022 | 2 | 2 |
| 4 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యపానీయాల కార్పొరేషన్ లిమిటెడ్ | 24.01.2023 | 3 | 3 |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌పిఎస్ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

### 1.13.4 స్వతంత్ర డైరెక్టర్ల ప్రత్యేక సమావేశం

కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ IV (VII) (1) ప్రకారం, స్వతంత్రేతర డైరెక్టర్లు, నిర్వహణ సభ్యులు హాజరు కాకుండా కంపెనీ స్వతంత్ర డైరెక్టర్లు ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం ఒక సమావేశాన్ని నిర్వహించాలి. ఇంకా, కంపెనీ యొక్క స్వతంత్ర డైరెక్టర్లు అందరు స్వతంత్రేతర డైరెక్టర్లు, మొత్తం బోర్డు పనితీరును సమీక్షించడానికి అటువంటి సమావేశాలలో హాజరు కావడానికి కృషి చేయాలి. కార్యనిర్వాహక డైరెక్టర్లు, కార్యనిర్వాహకేతర డైరెక్టర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కంపెనీ అధ్యక్షుని పనితీరును కూడా సమీక్షించాలి.

అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, 2022-23లో బోర్డులో ఒకరి కంటే ఎక్కువ స్వతంత్ర డైరెక్టర్లు ఉన్న నాలుగు ఎస్‌పిఎస్ఈలలో, రెండు[30] ఎస్‌పిఎస్ఈల స్వతంత్ర డైరెక్టర్లు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించగా, మిగిలిన రెండు[31] ఎస్‌పిఎస్ఈల స్వతంత్ర డైరెక్టర్లు 2022-23లో ప్రత్యేక సమావేశాలను నిర్వహించలేదు.

## 1.14 కీలక నిర్వాహక సిబ్బంది పోస్టుల భర్తీ

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 203(1) ప్రకారం, నిర్దేశించబడిన విధంగా, అటువంటి స్థాయి లేదా కంపెనీల స్థాయిలకు చెందిన ప్రతి కంపెనీకి, (i) మేనేజింగ్ డైరెక్టర్ లేదా ముఖ్య కార్యనిర్వహణాధికారి లేదా మేనేజర్, వారు లేనప్పుడు, పూర్తి స్థాయి డైరెక్టర్; (ii) కంపెనీ సెక్రటరీ; (iii) ముఖ్య ఆర్థికాధికారి వంటి పూర్తి స్థాయి కీలక నిర్వాహక సిబ్బంది(కేఎమ్‌పి) ఉండాలి.

ఇంకా, కంపెనీల (నిర్వాహక సిబ్బంది నియామకం మరియు వేతనం) నియమాలు 2014లోని 8వ నియమం ప్రకారం, ప్రతి లిస్టెడ్ కంపెనీ, ₹10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ చెల్లించిన వాటా మూలధనం కలిగిన ప్రతి ఇతర పబ్లిక్ కంపెనీ పూర్తి స్థాయి కీలక నిర్వాహక సిబ్బందిని కలిగి ఉండాలి. 2013 చట్టంలోని సెక్షన్ 203(4) ప్రకారం,

[30] ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ మద్యపానీయాల కార్పొరేషన్ లిమిటెడ్

[31] ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కంపెనీ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

ఏదైనా పూర్తి స్థాయి కీలక నిర్వాహక సిబ్బంది స్థానంలో ఖాళీ ఏర్పడితే, ఆ ఖాళీని బోర్డు సమావేశంలో, అటువంటి ఖాళీ అయిన తేదీ నుండి ఆరు నెలల వ్యవధిలోపు భర్తీ చేయాలి.

అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో 10 ఎస్‌పీఎస్ఈలు చెల్లించిన మూలధనం ₹10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ఉన్నందున, ఈ కంపెనీలు పూర్తి స్థాయి కీలక నిర్వాహక సిబ్బందిని నియమించాల్సి ఉంది. ఈ 10 ఎస్‌పీఎస్ఈలలో, తొమ్మిదింటిలో[32] పూర్తి స్థాయి కీలక నిర్వాహక సిబ్బంది నియమించబడినట్లు కనుగొనడమైంది. అయితే, మిగిలిన ఒక ఎస్‌పీఎస్ఈ (ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్)లో, వారి కీలక నిర్వాహక సిబ్బంది నియామకానికి సంబంధించి ఎటువంటి సమాచారం అందించలేదు.

## 1.15 డైరెక్టర్ల బోర్డు మరియు బోర్డు కమిటీ సమావేశాలు

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 173 (1) ప్రకారం, ప్రతి కంపెనీ దాని ఏర్పాటు తేదీ నుండి ముప్పై రోజులలోపు డైరెక్టర్ల బోర్డు (బీఓడీలు) యొక్క మొదటి సమావేశాన్ని నిర్వహించాలి, ఆ తర్వాత ప్రతి సంవత్సరం కనీసం నాలుగు డైరెక్టర్ల బోర్డు సమావేశాలను నిర్వహించాలి, తద్వారా బోర్డు యొక్క రెండు వరుస సమావేశాల మధ్య అంతరం 120 రోజులకు మించకుండా జాగ్రత్త వహించాలని నిర్దేశిస్తుంది.

అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, 42 ఎస్‌పీఎస్ఈలలో, 2022-23 సంవత్సరంలో 12 ఎస్‌పీఎస్ఈలు ***పట్టిక 1.17*** లో వివరించిన విధంగా అవసరమైన నాలుగు డైరెక్టర్ల బోర్డు సమావేశాలను నిర్వహించలేదు.

**పట్టిక 1.17: ఒక సంవత్సరంలో అవసరమైన సంఖ్యలో బోర్డు సమావేశాలను నిర్వహించని ఎస్‌పీఎస్ఈలు**

| క్రమ సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ పేరు |
|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ ఇంధన విశ్వవిద్యాలయం |
| 2. | ఆంధ్రప్రదేశ్ ఎమ్ఎస్ఎమ్ఈ (మధ్యస్థ, చిన్న, సూక్ష్మ సంస్థల) అభివృద్ధి సంస్థ |
| 3. | వైజాగ్ వస్త్ర పరిశ్రమ ఎగుమతుల పార్కు |
| 4. | ఆంధ్రప్రదేశ్ విమానయాన కార్పొరేషన్ లిమిటెడ్ |
| 5. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల కార్పొరేషన్ లిమిటెడ్ |
| 6. | ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ |
| 7. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక శాఖ కార్పొరేషన్ లిమిటెడ్ |
| 8. | ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ మరియు సేవల కేంద్రం |
| 9. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ |
| 10. | నాయకత్వానికి పునాది, శ్రేష్ఠత, పాలన (ప్రభుత్వేతర) |
| 11. | ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (ప్రభుత్వేతర) |
| 12. | ఆంధ్రప్రదేశ్ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్ |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌పీఎస్ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

ఇంకా, అందుబాటులో ఉన్న సమాచారం మేరకు, 2022-23 సంవత్సరంలో రెండు వరుస డైరెక్టర్ల బోర్డు సమావేశాల మధ్య అంతరం 120 రోజులకు మించరాదనే నిబంధనను 12 ఎస్‌పీఎస్ఈలలో ఐదు ఎస్‌పీఎస్ఈలు పాటించలేదు. ***పట్టిక 1.18*** లో చూపించిన విధంగా ఎస్‌పీఎస్ఈలకు వరుసగా రెండు డైరెక్టర్ల బోర్డు సమావేశాల మధ్య అంతరం 126-208 రోజుల ఉన్నట్లు గమనించడమైంది.

[32] ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఎన్ఐసీడీఐటీ కృష్ణపట్నం పారిశ్రామిక నగరాభివృద్ధి లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ప్రసార కార్పొరేషన్, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్

**పట్టిక 1.18: రెండు వరుస డైరెక్టర్ల బోర్డు సమావేశాలను 120 రోజులలోపు నిర్వహించని ఎస్‌పీఎస్ఈలు**

| క్రమ సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ పేరు | రెండు వరుస బోర్డు డైరెక్టర్ల సమావేశాల మధ్య గరిష్ఠ అంతరం (రోజుల్లో) |
|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ ఎమ్ఎస్ఎమ్ఈ (మధ్యస్థ, చిన్న, సూక్ష్మ సంస్థల) అభివృద్ధి కార్పొరేషన్ | 173 |
| 2. | ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ | 182 |
| 3. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక శాఖ కార్పొరేషన్ లిమిటెడ్ | 131 |
| 4. | ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ, సేవల కేంద్రం | 208 |
| 5. | ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ | 126 |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌పీఎస్ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

## 1.16 ఆడిట్ కమిటీ, బోర్డు యొక్క ఇతర కమిటీలు

### 1.16.1 ఆడిట్ కమిటీ కూర్పు

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 177 (1), కంపెనీల (బోర్డు సమావేశాలు, దాని అధికారాలు) నియమాలు, 2014 లోని 6వ నియమం ప్రకారం, ఉమ్మడి యాజమాన్య కంపెనీలు, పూర్తి స్థాయి యాజమాన్యం అనుబంధ కంపెనీలు తప్ప ప్రతి లిస్టెడ్ పబ్లిక్ కంపెనీ, ₹10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ చెల్లించిన మూలధనం కలిగిన; లేదా ₹100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవర్ కలిగిన; లేదా మొత్తంగా, బకాయి ఉన్న ఋణాలు లేదా అప్పులు లేదా డిబెంచర్లు లేదా డిపాజిట్లు ₹50 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ కలిగి ఉన్న అన్ని పబ్లిక్ కంపెనీలు ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయాలి.

ప్రమాణాల ప్రకారం, బోర్డులో స్వతంత్ర డైరెక్టర్లు అవసరమైన 13 ఎస్‌పీఎస్ఈలు ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంది. అందుబాటులో ఉన్న సమాచారం మేరకు, ***పట్టిక 1.19*** లో వివరించిన విధంగా 13లో 10 ఎస్‌పీఎస్ఈలు ఆడిట్ కమిటీని ఏర్పాటు చేశాయి. మిగిలిన మూడు[33], ఎస్‌పీఎస్ఈలు 2023 మార్చి 31 నాటికి ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయలేదు.

**పట్టిక 1.19: ఆడిట్ కమిటీని ఏర్పాటు చేసిన ఎస్‌పీఎస్ఈలు**

| క్రమ సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ పేరు |
|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్ |
| 2. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్ |
| 3. | ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ |
| 4. | ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ |
| 5. | ఎన్ఐసీడీఐటీ కృష్ణపట్నం పారిశ్రామిక నగరాభివృద్ధి లిమిటెడ్ |
| 6. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యపానీయాల కార్పొరేషన్ లిమిటెడ్ |
| 7. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల కార్పొరేషన్ లిమిటెడ్ |
| 8. | అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ |
| 9. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్ |
| 10. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ప్రసార కార్పొరేషన్ లిమిటెడ్ |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌పీఎస్ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

[33] ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 177(2) ప్రకారం ఆడిట్ కమిటీలో కనీసం ముగ్గురు డైరెక్టర్లు ఉండాలి, వీరిలో స్వతంత్ర డైరెక్టర్లు ఆధిక్యతను కలిగి ఉండాలి. ఇంకా, ఆడిట్ కమిటీలోని అధ్యక్షునితో సహా చాలా మంది సభ్యులు ఆర్థిక నివేదికను చదవి, అర్థం చేసుకోగల సామర్థ్యం ఉన్న వ్యక్తులై ఉండాలి.

ఎస్పీఎస్ఈల నుండి అందుబాటులో ఉన్న సమాచారం మేరకు, ఆడిట్ కమిటీని ఏర్పాటు చేసిన తొమ్మిది ఎస్పీఎస్ఈలు[34] 2022-23 ఆర్థిక సంవత్సరంలో తమ ఆడిట్ కమిటీలో కనీసం ముగ్గురు సభ్యులను కలిగి ఉండాలనే ప్రమాణాలను నెరవేర్చాయి.

### 1.16.2 నియామక, పారితోషిక కమిటీ

2013 చట్టంలోని సెక్షన్ 178(1), కంపెనీల (బోర్డు సమావేశాలు, దాని అధికారాలు) నియమాలు, 2014లోని 6వ నియమం ప్రకారం, ప్రతి లిస్టెడ్ పబ్లిక్ కంపెనీ, ₹10 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ చెల్లించిన మూలధనం కలిగిన, లేదా ₹100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ టర్నోవర్ కలిగి; లేదా మొత్తంగా, బకాయి ఉన్న ఋణాలు లేదా అప్పులు లేదా డిబెంచర్లు లేదా డిపాజిట్లు ₹50 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ఉన్న అన్ని పబ్లిక్ కంపెనీలు నియామక, పారితోషిక కమిటీని ఏర్పాటు చేయాలి.

ఎస్పీఎస్ఈల నుండి అందుబాటులో ఉన్న సమాచారం మేరకు, 13 ఎస్పీఎస్ఈలు నియామక, పారితోషిక కమిటీని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఆరు[35] ఎస్పీఎస్ఈలు నియామక, పారితోషిక కమిటీని ఏర్పాటు చేయగా, ***పట్టిక 1.20*** లో ఇచ్చిన ఏడు ఎస్పీఎస్ఈలు నియామక, పారితోషిక కమిటీని ఏర్పాటు చేయలేదు.

**పట్టిక 1.20: ఎన్ఆర్సీ ఏర్పాటు చేయని ఎస్పీఎస్ఈలు**

| క్రమ సంఖ్య | రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ పేరు |
|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ |
| 2. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్ |
| 3. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్ |
| 4. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్ |
| 5. | ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ |
| 6. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్ |
| 7. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ప్రసార కార్పొరేషన్ లిమిటెడ్ |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్పీఎస్ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

కంపెనీల చట్టం, 2013 ప్రకారం నియామక, పారితోషిక కమిటీలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది కార్యనిర్వాహకేతర డైరెక్టర్లు ఉండాలి, అందులో సగం కంటే తక్కువ కాకుండా స్వతంత్ర డైరెక్టర్లు ఉండాలి. కంపెనీ అధ్యక్షులు (కార్యనిర్వాహక లేదా కార్యనిర్వాహకేతర) నియామక, పారితోషిక కమిటీ సభ్యునిగా నియమించబడవచ్చు, కానీ అలాంటి కమిటీకి అధ్యక్షత వహించకూడదు.

నియామక, పారితోషిక కమిటీని ఏర్పాటు చేసిన ఆరు ఎస్పీఎస్ఈల విశ్లేషణలో, రెండు ఎస్పీఎస్ఈలు అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల సంస్థ, అమరావతి అభివృద్ధి సంస్థ లిమిటెడ్‌ల నియామక, పారితోషిక కమిటీల కూర్పు

[34] ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ సెక్యూరిటీస్ కంపెనీ లిమిటెడ్ తప్ప

[35] ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఎన్ఐసీడీఐటీ కృష్ణపట్నం పారిశ్రామిక నగరాభివృద్ధి లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యపానీయాల కార్పొరేషన్ మిటెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల కార్పొరేషన్ లిమిటెడ్, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్

2013 చట్టంలోని నిబంధనల ప్రకారం లేదని వెల్లడైంది. ఈ రెండు ఎస్‌పీఎస్‌ఈలలో, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 178(1) నిబంధన ప్రకారం, ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మందితో కాకుండా, నియామక, పారితోషిక కమిటీ ఇద్దరు కార్యనిర్వాహకేతర డైరెక్టర్లతో మాత్రమే ఏర్పాటు చేయబడింది.

## 1.17 జాగృతపరచే వ్యవస్థ

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 177(9), కంపెనీల (బోర్డు సమావేశాలు, దాని అధికారం) నిబంధనలలోని 7వ నియమం ప్రకారం, ప్రతి లిస్టెడ్ కంపెనీ; ప్రజల నుండి డిపాజిట్లను స్వీకరించే కంపెనీలు; బ్యాంకులు మరియు ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుండి యాభై కోట్ల రూపాయలకు పైగా అప్పు తీసుకున్న కంపెనీలు, అనైతిక ప్రవర్తన, అనుమానిత మోసం లేదా కంపెనీ ప్రవర్తనా నియమావళి లేదా నైతిక విధానాన్ని ఉల్లంఘించడం గురించి నిజమైన ఆందోళనలు, ఫిర్యాదులను నివేదించడానికి వారి డైరెక్టర్లు, ఉద్యోగుల కోసం ఒక జాగృతపరచే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అటువంటి వ్యవస్థను ఉపయోగించే వ్యక్తులు బాధితులు కాకుండా ఇది తగిన రక్షణలను కల్పిస్తుంది.

42 ఎస్‌పీఎస్‌ఈలు అందుబాటులో ఉంచిన సమాచారం మేరకు, నిజమైన ఆందోళనలు లేదా ఫిర్యాదులను నివేదించడానికి 12 ఎస్‌పీఎస్‌ఈలు జాగృతపరచే వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ 12 ఎస్‌పీఎస్‌ఈలలో, ఆరు[36] ఎస్‌పీఎస్‌ఈలు జాగృతపరచే వ్యవస్థ ఏర్పాటును నివేదించగా, ***పట్టిక 1.21*** లో ఇవ్వబడిన మిగిలిన ఆరు ఎస్‌పీఎస్‌ఈలు జాగృతపరచే వ్యవస్థను కలిగి లేవు.

**పట్టిక 1.21: జాగృతపరచే వ్యవస్థ అమలు**

| క్రమ సంఖ్య | ఎస్‌పీఎస్‌ఈల పేరు |
|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ |
| 2. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్ |
| 3. | వైఎస్ఆర్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ హై గ్రేడ్ స్టీల్స్ లిమిటెడ్) |
| 4. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్ |
| 5. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యపానీయాల కార్పొరేషన్ లిమిటెడ్ |
| 6. | ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ |

*మూలం: 2023 సెప్టెంబర్ 30 నాటికి ఎస్‌పీఎస్‌ఈలు అందించిన సమాచారం ఆధారంగా సంకలనం చేయబడింది*

## 1.18 సారాంశం

ఈ అధ్యాయం ఈక్విటీ మరియు దీర్ఘకాలిక ఋణాల రూపంలో ప్రభుత్వం చేసిన పెట్టుబడి మొత్తానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక పనితీరును ప్రస్తుతపరుస్తుంది. వివిధ ప్రమాణాలను పాటించే విషయాలకు సంబంధించి సిఏజీ పర్యవేక్షణ పాత్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక నివేదికల తయారీ, సమర్పణ; ప్రభుత్వ కంపెనీలకు నిర్దేశించిన కార్పొరేట్ గవర్నెన్స్ మార్గదర్శకాలకు కట్టుబడి ఉండటం; ప్రభుత్వ కంపెనీల డైరెక్టర్ల బోర్డులో స్వతంత్ర డైరెక్టర్లు/మహిళా డైరెక్టర్ల నియామకం; ఆడిట్ కమిటీ ఏర్పాటు మొదలైన వాటికి సంబంధించిన విషయాలు ఈ అధ్యాయంలో ప్రముఖంగా పేర్కొనడమైంది.

---

[36] ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ప్రసార కార్పొరేషన్,

i. 2023 మార్చి 31 నాటికి, సీఏజీ యొక్క ఆడిట్ అధికార పరిధిలో 124 ఎస్‌పీఎస్‌ఈలు ఉన్నాయి, వాటిలో 103 క్రియాశీలకంగా ఉండగా, 21 నిష్క్రియాత్మక ఎస్‌పీఎస్‌ఈలు ఉన్నాయి. పనిచేస్తున్న 103 ఎస్‌పీఎస్‌ఈలలో, పదకొండు ఎస్‌పీఎస్‌ఈలు విద్యుత్ రంగంలో ఉన్నాయి.

ii. ఈ నివేదిక ఎస్‌పీఎస్‌ఈలు అందజేసిన తాజా పద్దులు (13), సమాచారం (ఏడు) ఆధారంగా 20 ఎస్‌పీఎస్‌ఈల వివరణాత్మక ఆర్థిక స్థితిని తెలియజేస్తుంది. ఇది 2023 మార్చి 31 నాటికి క్రింది ఫలితాలను ప్రతిబింబిస్తుంది:

అ. ఈ 20 ఎస్‌పీఎస్‌ఈల వార్షిక టర్నోవర్ అయిన ₹88,176.83 కోట్ల ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీలో 6.69 శాతానికి సమానం.

ఆ. 20 ఎస్‌పీఎస్‌ఈల మొత్తం పెట్టుబడి ₹1,06,761.20 కోట్లలో ఈక్విటీ, దీర్ఘకాలిక ఋణాల పరంగా రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి ₹5,534.42 కోట్లు. ఈ ఎస్‌పీఎస్‌ఈలలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన దీర్ఘకాలిక ఋణాలు ₹1,574.61 కోట్లు.

ఇ. 14 ఎస్‌పీఎస్‌ఈలు లాభాలను (₹2,786.83 కోట్లు) ఆర్జించగా, ఐదు ఎస్‌పీఎస్‌ఈలు నష్టాలను (₹1,251.63 కోట్లు) చవిచూశాయి. 2023 మార్చి 31నాటికి, నష్టాల్లో ఉన్న ఈ ఐదు ఎస్‌పీఎస్‌ఈలు ₹4,039.91 కోట్ల మేరకు నష్టాలను కూడగట్టాయి.

iii. 52 పద్దులపై సీఏజీ చేసిన అనుబంధ తనిఖీ ఫలితంగా, ఆర్థిక నివేదికలలోని ప్రముఖ లోపాల గురించిన ముఖ్యమైన వ్యాఖ్యలు లాభదాయకతను ₹139.32 కోట్లు (20 ఎస్‌పీఎస్‌ఈలకు చెందిన మొత్తం లాభం ₹1,535.20 కోట్లలో 9.08 శాతం), ఆస్తులు/బాధ్యతలను ₹1,207.66 కోట్ల మేరకు ప్రభావితం చేశాయి.

iv. 2022-23లో, 12 రాష్ట్ర ఎస్‌పీఎస్‌ఈలు తప్పనిసరిగా నిర్వహించాల్సిన నాలుగు డైరెక్టర్ల బోర్డు సమావేశాలను నిర్వహించలేదు. 13 రాష్ట్ర ఎస్‌పీఎస్‌ఈలలో నాలుగు మాత్రమే అవసరమైన సంఖ్యలో స్వతంత్ర డైరెక్టర్లను కలిగి ఉన్నాయి. ఏడు రాష్ట్ర ఎస్‌పీఎస్‌ఈలలో మహిళా డైరెక్టర్‌ను నియమించలేదు. రెండు రాష్ట్ర ఎస్‌పీఎస్‌ఈలలో మాత్రమే స్వతంత్ర డైరెక్టర్లు స్వతంత్రేతర డైరెక్టర్లు, నిర్వహణ సభ్యులు లేకుండా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మిగిలిన రెండు రాష్ట్ర ఎస్‌పీఎస్‌ఈలలో స్వతంత్ర డైరెక్టర్లు ఆ సమావేశాన్ని నిర్వహించలేదు.

v. 10 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో తొమ్మిదింటిలో పూర్తి స్థాయి కీలక నిర్వాహక సిబ్బందిని నియమించినట్లు కనుగొనడమైంది. 13 ఎస్‌పీఎస్‌ఈలలో పదింటిలో ఆడిట్ కమిటీ ఏర్పాటు చేయబడింది.

vi. 13 ఎస్‌పీఎస్‌ఈలలో ఆరు మాత్రమే నియామక మరియు పారితోషిక కమిటీని ఏర్పాటు చేశాయి. 12 ఎస్‌పీఎస్‌ఈలలో, ఆరు మాత్రమే నిజమైన ఆందోళనలు, ఫిర్యాదులను నివేదించడానికి జాగృతపరచే వ్యవస్థను ఏర్పాటు చేశాయి.

## 1.19 సిఫార్సులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రింద పేర్కొన్న చర్యలను చేపట్టవచ్చు:

i. ***నష్టాలు చవిచూస్తున్న అన్ని ఎస్‌పీఎస్‌ఈల పనితీరును సమీక్షించి, వాటి ఆర్థిక పనితీరు మెరుగుపరచడానికి, ఎస్‌పీఎస్‌ఈలు పటిష్ట ఆర్థిక స్థితిని చేరుకొనే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.***;

ii. ***21 క్రియారహిత ఎస్‌పీఎస్‌ఈల దివాళా ప్రక్రియను వేగవంతం చేయాలి***;

iii. ప్రతి ఎస్‌పీఎస్ఈ సకాలంలో పద్దులను సమర్పించడానికి, బకాయిల పరిష్కారాన్ని ఖచ్చితంగా పర్యవేక్షించడానికి, పద్దుల ఖరారు బకాయిలను తగ్గించడానికి త్వరితగతిన చర్యలు తీసుకునే విధంగా లక్ష్యాలను నిర్ధేశించడానికి ప్రభుత్వం పరిపాలనా శాఖలకు అవసరమైన సూచనలను జారీ చేయాలి;

iv. ఎస్‌పీఎస్ఈలలో కార్పొరేట్ గవర్నెన్స్ లక్ష్యాలను సాధించడానికి, ఎస్‌పీఎస్ఈల డైరెక్టర్ల బోర్డులో స్వతంత్ర డైరెక్టర్లు, మహిళా డైరెక్టర్ల సంఖ్య, కంపెనీల చట్టం, 2013 నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూడాలి;

v. కంపెనీల చట్టం, 2013 నిబంధనల ప్రకారం జాగృతపరచే వ్యవస్థ ఏర్పాటు చేసేలా చూడాలి.

# 2వ అధ్యాయం

## నియమపాలన తనిఖీ పరిశీలనలు

25 నుండి 45 పేజీలు

# 2వ అధ్యాయం
# యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ

## ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ ద్వారా మౌళిక సదుపాయాల అభివృద్ధి, నిర్వహణ

### 2.1 పరిచయం

ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీఎల్) రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఏర్పాటు చేయబడిన ప్రభుత్వ సంస్థ. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ (వైఏటీ&సీ) ఆధ్వర్యంలో పనిచేస్తుంది. పర్యాటక రంగంలో మౌళిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక ప్యాకేజీ సేవల నిర్వహణ, ప్రచార కార్యక్రమాలు, కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ పథకాల క్రింద నిర్మించిన ఆస్తుల నిర్వహణ, రాష్ట్ర పర్యాటక విధానం 2020-25 అమలు చేయడం దీని ప్రధాన లక్ష్యాలు.

2023 మార్చి చివరి నాటికి, ఏపీటీడీసీఎల్, రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక ప్యాకేజీలను నిర్వహించడానికి 137[37] హోటళ్ళు/మార్గమధ్య సౌకర్యాలు, పడవల నీటి రవాణా దళం, మరియు బస్సులు/మినీ బస్సుల రవాణా దళాన్ని కలిగి ఉంది. ఏపీటీడీసీఎల్‌కు మేనేజింగ్ డైరెక్టర్ నాయకత్వం వహిస్తారు, వీరు రోజువారీ కార్యకలాపాలను, విధానాల అమలును పర్యవేక్షిస్తారు.

### 2.1.1 తనిఖీ ప్రణాళిక

ప్రస్తుత మార్గదర్శకాలు, విధానాలు, నియమ నిబంధనలకు అనుగుణంగా పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి, నిర్వహణ కార్యకలాపాలను అంచనా వేయడానికి ఈ తనిఖీ నిర్వహించబడింది. ఏడు డివిజనల్ కార్యాలయాల[38] (***అనుబంధం VI***) ఆదాయ, వ్యయ వివరాల ఆధారంగా 33 శాతం అనగా మూడు (ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు, విశాఖపట్నం, తిరుపతి) డివిజనల్ కార్యాలయాలు, మేనేజింగ్ డైరెక్టర్, ఏపీటీడీసీఎల్ కార్యాలయాలలో 2020-21 నుండి 2022-23 వరకు గల కాలానికి సంబంధించి 2023 జూన్, నవంబర్ మధ్య తనిఖీ చేయడం జరిగింది.

తనిఖీ ప్రణాళిక (ఫ్రేమ్‌వర్క్)ను, పరిశీలనలను చర్చించడానికి 2023 జూన్‌లో ప్రారంభ సమావేశాన్ని, 2024 నవంబర్‌లో ముగింపు సమావేశాన్ని యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ (వైఏటీ&సీ), ఏపీటీడీసీఎల్ అధికారులతో నిర్వహించడం జరిగింది. పరిశీలనలపై అందిన సమాధానాలు నివేదికలో చేర్చబడ్డాయి. ఆడిట్ సిఫార్సులు చర్చించబడ్డాయి, ప్రభుత్వం వాటిని అంగీకరించింది (2024 నవంబర్).

### 2.1.2 మౌళిక సదుపాయాల అభివృద్ధి

ఏపీటీడీసీఎల్ సరోజువారీ కార్యకలాపాలను అంతర్గత రాబడులైన హోటళ్ళు, రవాణా సేవలు, కౌలుకిచ్చిన ఆస్తులు మొదలైన వాటి నుండి వచ్చే ఆదాయంతో నిర్వహిస్తుంది. 2020-21 నుండి 2022-23 కాలానికి సంబంధించిన తాత్కాలిక ఖాతాల[39]ప్రకారం, ఏపీటీడీసీఎల్ యొక్క ఆదాయ, వ్యయాలు ***పట్టిక 2.1*** లో ఇవ్వడమైంది.

---

[37] స్వీయ నిర్వహణ హోటళ్ళు: 52, కార్యాచరణ & నిర్వహణ (ఓ&ఎమ్) ప్రాతిపదికన నిర్వహించబడుతున్న హోటళ్ళు: 56, ఓ&ఎమ్ ప్రాతిపదికన ఇవ్వడానికి ప్రతిపాదించబడిన హోటళ్ళు: 29

[38] కాకినాడ, కడప, కర్నూలు, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం

[39] ఇంకా ఖరారు కాని వార్షిక పద్దులు

**పట్టిక 2.1: 2020-23 మధ్య కాలానికి ఏపీటీడీసీఎల్ రాబడి, వ్యయాల వివరాలు**

(₹ కోట్లలో)

| సంవత్సరం | మొత్తం రాబడి | మొత్తం వ్యయం | పన్నుకు ముందు నికర లాభం (+)/ నష్టం (-) |
|---|---|---|---|
| 2020-21 | 77.03 | 86.59 | (-) 9.56 |
| 2021-22 | 145.54 | 130.41 | (+) 15.13 |
| 2022-23 | 163.06 | 149.86 | (+) 13.20 |

*మూలం: ఏపీటీడీసీఎల్ తాత్కాలిక ఆర్థిక నివేదికలు*

పై వివరాల ప్రకారం, ఏపీటీడీసీఎల్ మొత్తం నిర్వహణ ఆదాయం 2020-21లో ₹77.03 కోట్ల నుండి 2022-23 నాటికి ₹163.06 కోట్లకు పెరిగినట్లు చూడవచ్చు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా నిర్వహణ కార్యకలాపాల[40] నుండి ఆదాయార్జన తీవ్రంగా ప్రభావితం కావడంతో, ఏపీటీడీసీఎల్ 2020-21లో ₹9.56 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఆదాయానికి, ఖర్చులకు మధ్య ఉన్న లోటు మునుపటి ఆర్థిక సంవత్సరాల నిల్వల నుండి భర్తీ చేయడమైంది.

తనిఖీ కాలంలో (2020-21 నుండి 2022-23 వరకు), ఏపీటీడీసీఎల్ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల నుండి పొందిన నిధులు, తన స్వంత ఆదాయాల నుండి పొందిన నిధులతో ₹39.73 కోట్ల[41] విలువైన 11 ఆస్తులను సృష్టించింది. ఈ ఆస్తులలో వివిధ సౌకర్యాలు అంటే భోజనశాలలు, విడిది గృహాలు, లేజర్ ప్రదర్శన, పర్యాటక సౌకర్యాలు/వసతులు, గుహల అభివృద్ధి మొదలైనవి ఉన్నాయి. వీటిలో (అనుబంధం-VIII (క్రమ సంఖ్య 4) & XI (క్రమ సంఖ్య 3 నుండి 5)) వివరించిన విధంగా ₹25.29 కోట్ల విలువైన నాలుగు ఆస్తులను తనిఖీ కాలంలో ఏపీటీడీసీఎల్ తనిఖీ నిర్వహించిన యూనిట్లలో సృష్టించింది.

పర్యాటకాభివృద్ధి కార్యకలాపాల కోసం వివిధ పథకాల క్రింద కేంద్ర ఆర్థిక సహాయం (సీఎఫ్ఏ) ద్వారా ఏపీటీడీసీఎల్ భారత ప్రభుత్వం (జీఓఐ) నుండి నిధులను అందుకుంటుంది. సీఎఫ్ఏతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా పర్యాటక మౌళిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి బడ్జెట్‌ను కేటాయిస్తుంది.

### 2.1.3 కేంద్ర ప్రభుత్వ నిధుల క్రింద మౌళిక సదుపాయాల అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వం 2014-15 నుండి 2018-19 మధ్య కాలంలో నాలుగు వేర్వేరు పథకాల[42] (***అనుబంధం VII***లో వివరించిన విధంగా) క్రింద ఏపీటీడీసీఎల్‌కు ₹242.88 కోట్లు మంజూరు చేసి, ₹232.20 కోట్లు విడుదల చేసింది. మంజూరు చేయబడిన నిధులు తనిఖీ కాలంలో కూడా వినియోగించబడ్డాయి. ఏపీటీడీసీఎల్ 2023 మార్చి నాటికి విడుదలైన నిధులలో ₹221.92 కోట్లు ఖర్చు చేసింది. నాలుగు పథకాలలో, ప్రసాద్ మరియు హృదయ్ క్రింద సృష్టించబడిన ఆస్తులను వరుసగా దేవాదాయ శాఖకు మరియు స్థానిక సంస్థలకు అప్పగించారు.

మిగిలిన రెండు, స్వదేశ్ దర్శన్ (కేంద్ర ప్రభుత్వపు 100 శాతం నిధుల పథకం), సాగరమాల (రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ వ్యయంలో 50 శాతం వాటాను అందించాలి) పథకాల క్రింద రాష్ట్రంలో పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధిని ఏపీటీడీసీఎల్ చేపట్టింది.

---

40 వసతి, ఆహారం, బార్ సౌకర్యం, రవాణా/పడవ ప్రయాణ కార్యకలాపాలు మొదలైనవి.

41 కేంద్ర ప్రభుత్వ నిధులు: ₹14.99 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు: ₹15.18, ఏపీటీడీసీఎల్ నిధులు: ₹9.56 కోట్లు

42 ప్రసాద్, హృదయ్, సాగర్‌మాల, స్వదేశ్ దర్శన్

### 2.1.3.1 సాగరమాల క్రింద మౌళిక సదుపాయాల పనులు

సరుకు/ప్రయాణికుల రవాణాను ప్రోత్సహించడానికి మౌళిక సదుపాయాలను సృష్టించే లక్ష్యంతో, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్లాట్‌ఫారాలు/జెట్టీల నిర్మాణానికి మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 50 శాతం (గరిష్టంగా ₹10 కోట్లు) ఆర్థిక సహాయాన్ని అందించింది (2016 ఆగస్టు). ప్రాజెక్ట్ ఆమోదం పొందిన తర్వాత సగం మొత్తం, పని పూర్తయి వినియోగ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించిన తర్వాత మిగిలిన మొత్తం విడుదల చేయబడుతుంది.

2016 సెప్టెంబర్‌లో, రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది గమ్యస్థానాలలో జెట్టీల నిర్మాణాన్ని ప్రతిపాదించింది, 2016 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వానికి వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను (డీపీఆర్‌లు) సమర్పించింది. సాగరమాల క్రింద ₹491.52 కోట్ల మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 50 శాతం (₹245.76 కోట్లు) వాటాను భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది (2017 జనవరి). పోర్టుల శాఖ, ఏపీటీడీసీఎల్‌కు (2017 ఆగస్టు) 'భవాని ద్వీపంలో జెట్టీ నిర్మాణం' అనే ఒక ప్రాజెక్ట్ యొక్క డీపీఆర్‌ను ₹21.98 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలియజేసింది. కేంద్ర ప్రభుత్వం ₹10 కోట్లు మంజూరు చేసి, మొదటి విడతగా [43] (2017 జూన్) ₹ఐదు కోట్లు విడుదల చేసింది. అంతేకాకుండా, కేంద్ర నౌకాయాన మంత్రిత్వ శాఖ యొక్క అభివృద్ధి విభాగం ఇచ్చిన సూచనల ఆధారంగా మిగిలిన ఎనిమిది ప్రాజెక్టులకు సవరించిన డీపీఆర్‌లను సమర్పించాలని పోర్టుల శాఖ కోరింది.

ఆడిట్ ఈ క్రింది అంశాలను గమనించడమైంది:

(i) కేంద్ర ప్రభుత్వం (2017 జూన్) "భవాని ద్వీపంలో జెట్టీ నిర్మాణం" ప్రాజెక్టుకు ₹10 కోట్లు మంజూరు చేసింది, తదనుగుణంగా, ఏపీటీడీసీఎల్ మొత్తం ప్రాజెక్టు విలువ ₹21.98 కోట్లు[44] గాను జెట్టీ నిర్మాణానికి మాత్రమే పని పరిధిని తగ్గించి (2017 సెప్టెంబర్) అంచనాలను సిద్ధం చేసింది. ₹6.76 కోట్ల[45] విలువైన పనులను (2017 నవంబర్) అప్పగించగా, అవి 2019 డిసెంబర్‌లో నిలిపివేయబడ్డాయి. 2023 మార్చి నాటికి, కేవలం ₹4.79 కోట్ల విలువైన పనులు మాత్రమే పూర్తయ్యాయి[46].



**ఛాయా చిత్రం 1: అసంపూర్తిగా ఉన్న జెట్టీ నిర్మాణం (ఛాయా చిత్రం తీసిన తేదీ 12.04.2024)**

ఏపీటీడీసీఎల్ అభ్యర్థించినప్పటికీ (2020 మే), మిగిలిన కేంద్ర ప్రభుత్వ వాటాను క్లెయిమ్ చేయడానికి, రాష్ట్ర ప్రభుత్వం (2023 మార్చి నాటికి) తన వాటాగా ఇవ్వవలసిన ₹ఐదు కోట్లను విడుదల చేయలేదు. ఫలితంగా, ₹4.79 కోట్ల వ్యయం నిరుపయోగంగా మారి, మిగిలిన ₹0.21 కోట్ల మొత్తం కూడా గత నాలుగు సంవత్సరాలుగా ఉపయోగించబడలేదు.

---

[43] పని పూర్తయి, వినియోగ ధ్రువీకరణ పత్రం సమర్పించిన తర్వాత మిగిలిన ₹ఐదు కోట్లు విడుదల చేయబడతాయి

[44] ప్రాజెక్టు మొత్తం పరిధి ₹21.98 కోట్లు, ఇందులో నాలుగు భాగాలు ఉన్నాయి: జెట్టీ నిర్మాణం: ₹8.99 కోట్లు, జెట్టీ భవనాలు, ఇతర పనుల నిర్మాణం: ₹10.45 కోట్లు, డ్రెడ్జింగ్: ₹0.53 కోట్లు, అదనపు ఖర్చులు & ఇతర ఛార్జీలు: ₹1.99 కోట్లు. భారత ప్రభుత్వ వాటా ₹10 కోట్ల మంజూరు మొత్తం ఆధారంగా, ప్రాజెక్టులోని ఇతర భాగాలను వదిలివేసి "జెట్టీ నిర్మాణం" పనులను ₹10 కోట్లకు అప్పగించారు

[45] 2018 మే నాటికి పనులు పూర్తి చేయాలనే షరతుతో

[46] జెట్టీ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదించిన 58 పైల్ ఫౌండేషన్లలో 44 పూర్తయ్యాయి

(ii) మిగిలిన ఎనిమిది ప్రాజెక్టులకు సంబంధించి, 2018 ఏప్రిల్‌లో మూడు ప్రాజెక్టుల[47]కు మాత్రమే సవరించిన డీపీఆర్‌లు సమర్పించబడ్డాయని సూపరింటెండెంట్ ఇంజనీర్, ఏపీటీడీసీఎల్ (2024 మే) పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను కేటాయించాలనే షరతుతో, సవరించిన డీపీఆర్‌లను ఆమోదించి (2018 ఆగస్టు, 2020 నవంబర్), ఒక్కో ప్రాజెక్టుకు ₹10 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రాజెక్టులకు రాష్ట్ర వాటాను మంజూరు చేయాలని ఏపీటీడీసీఎల్ (2020 ఫిబ్రవరి, డిసెంబర్ మధ్య) అభ్యర్థించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదు. రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల కాకపోవడం వల్ల, కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టులకు నిధులను విడుదల చేయలేదు. అంతేకాకుండా, మిగిలిన ఐదు ప్రాజెక్టులకు సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోబడలేదు, తద్వారా ఎనిమిది ప్రాంతాలలో పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు.

రాష్ట్ర వాటా అందిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని ప్రభుత్వం బదులిచ్చింది (2024 ఆగస్టు). ఇతర ప్రాజెక్టులు కార్యరూపం దాల్చకపోవడంపై, జెట్టీల సమగ్ర ప్రణాళిక, రూపకల్పనతో డీపీఆర్‌లను సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం పట్టుబట్టడం వల్ల ప్రాజెక్టు వ్యయం ₹70-75 కోట్లకు పెరిగింది. కేంద్ర ప్రభుత్వం తన వాటాగా కేవలం ₹10 కోట్ల స్వల్ప మొత్తం మాత్రమే అందిస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం అదనపు వ్యయాన్ని భరించాల్సి వచ్చింది. ఇది ఏపీటీడీసీఎల్ బడ్జెట్‌ను మించిపోయినందున ప్రాజెక్టులు నిలిపివేయబడ్డాయి. ఆగిపోయిన, ఆమోదించబడిన ఇతర పనులను చేపట్టడానికి ఒక ప్రతిపాదనను సమర్పించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్).

సాగరమాల మార్గదర్శకాల ప్రకారం భారత ప్రభుత్వం ఆమోదించింది; 2016లో సమర్పించిన డీపీఆర్‌లో పేర్కొన్న ప్రాజెక్టు వ్యయం ₹21.98 కోట్లలో 50 శాతం, గరిష్టంగా ₹10 కోట్లు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాధానంలో పేర్కొన్నట్లుగా (2024 ఆగస్టు) ₹70-75 కోట్లు అవసరమని ప్రాజెక్టు మంజూరు సమయంలో భారత ప్రభుత్వానికి ఎక్కడా నివేదించనందున, ఈ సమాధానం ఆమోదయోగ్యం కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాటాను సకాలంలో విడుదల చేసి ఉంటే, ప్రాజెక్ట్ అసలు అంచనాలోనే పూర్తయ్యేది.

ఆ విధంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాటాను విడుదల చేయకపోవడం వల్ల ఏపీటీడీసీఎల్ భారత ప్రభుత్వం అందించే నిధులను పొందలేకపోయింది. ఇది ఒక ప్రాజెక్ట్ నిలిచిపోవడానికి, మిగిలిన ఎనిమిది ప్రాజెక్టులు ప్రారంభించ బడకపోవడానికి దారితీసింది. ఫలితంగా, పథకం, ఉద్దేశించిన లక్ష్యాలను సాధించలేకపోయింది.

### 2.1.4 స్వదేశ్ దర్శన్ క్రింద మౌళిక సదుపాయాల పనులు

రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పర్యాటక గమ్యస్థానాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో, భారత ప్రభుత్వం 2015లో స్వదేశ్ దర్శన్ పథకం (ఎస్‌డీఎస్)ను ప్రారంభించింది. 2022 ఏప్రిల్‌లో ఈ పథకాన్ని (స్వదేశ్ దర్శన్ 2.0) పొడిగించింది. స్వదేశ్ దర్శన్ పథకం క్రింద, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు ప్రాజెక్టులను భారత ప్రభుత్వానికి ప్రతిపాదించింది, అవి, కోనసీమలోని కాకినాడ హోప్ ఐలాండ్ అభివృద్ధి, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో తీరప్రాంత పర్యాటక ప్రాంత (సర్క్యూట్) అభివృద్ధి, రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో మహాయాన బౌద్ధ ప్రాంతాల (సర్క్యూట్) అభివృద్ధి.

[47] కళింగపట్నంలో ₹72.45 కోట్లతో, భీమునిపట్నంలో ₹78.99 కోట్లతో, కాకినాడలో ₹72.48 కోట్లతో ప్రయాణీకుల జెట్టీల నిర్మాణం

### 2.1.4.1 కాకినాడ హోప్ ఐలాండ్, కోనసీమ అభివృద్ధి, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరులో కోస్టల్ పర్యాటక ప్రాంత (సర్క్యూట్) అభివృద్ధి

ప్రపంచ స్థాయి తీరప్రాంత, పర్యావరణహిత పర్యాటక ప్రదేశాన్ని (సర్క్యూట్) అభివృద్ధి చేయడానికి, భారత ప్రభుత్వం (2015 మార్చి) "కాకినాడ హోప్ ఐలాండ్, కోనసీమ అభివృద్ధి" ప్రాజెక్టును ₹67.83 కోట్ల వ్యయంతో మంజూరు చేసింది. ఏడు ఉప భాగాల[48]తో కూడిన ఈ ప్రాజెక్టును పూర్తి చేసి, ఖర్చు చేసిన ₹67.83 కోట్లకు వినియోగ ధ్రువీకరణ పత్రాల[49]ను భారత ప్రభుత్వానికి సమర్పించారు (2020 జూన్). అదే విధంగా, ఎనిమిది భాగాలతో కూడిన "శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరులో తీరప్రాంత పర్యాటక ప్రదేశాభివృద్ధి" ప్రాజెక్టు ₹49.53 కోట్ల[50] వ్యయంతో మంజూరు చేయబడింది (2021 జూన్). భారత ప్రభుత్వం ₹47.76 కోట్లు విడుదల చేయగా, ఖర్చు చేసిన ₹49.55 కోట్లకు వినియోగ ధ్రువీకరణ పత్రాన్ని భారత ప్రభుత్వానికి సమర్పించారు (2022 సెప్టెంబర్). 2022 సెప్టెంబర్ నాటికి భారత ప్రభుత్వం నుండి మిగిలిన మొత్తం ఇంకా అందాల్సి ఉంది.

స్వదేశ్ దర్శన్ పథకం యొక్క (ఏడవ) హామీ ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం అన్ని నిర్వహణ ఖర్చులను భరిస్తుంది లేదా వాటికి బాధ్యత వహిస్తుంది, గుర్తించిన/అభివృద్ధి చేసిన ప్రాజెక్టుల కార్యాచరణ & నిర్వహణకు పూర్తిగా బాధ్యత వహిస్తుంది. ఆస్తుల నిర్వహణ కోసం ప్రభుత్వ/ప్రైవేటు ఏజెన్సీలతో అవసరమైన ఏర్పాట్లు/ఒప్పందాలు చేసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. భారత ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక హామీని ఇవ్వాలి.

దీని ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఈ పథకం క్రింద సృష్టించబడిన ఆస్తుల కార్యాచరణ & నిర్వహణకు ఏపీటీడీసీఎల్ బాధ్యత వహిస్తుందని పేర్కొంటూ భారత ప్రభుత్వానికి ఒక హామీని ఇచ్చింది (2015 మే).

రికార్డుల పరిశీలనలో, ₹33.68 కోట్ల వ్యయంతో (2018, 2021 మధ్య) నిర్మించిన 15 ఆస్తులలో ఎనిమిది ఆస్తులు 2023 మార్చి నాటికి వాడుకలోనికి తీసుకురాలేదని (***అనుబంధం VIII*** లో వివరించిన విధంగా), ఒక సంవత్సరం మూడు నెలల నుండి ఐదు సంవత్సరాల వరకు నిరుపయోగంగా ఉన్నాయని వెల్లడైంది. ఏపీటీడీసీఎల్ కార్యాచరణ & నిర్వహణ క్రింద ఆస్తులను లీజుకు ఇవ్వడానికి ఎప్పటికప్పుడు[51] టెండర్లను జారీ చేసింది, అయితే బిడ్డర్ల నుండి ఎటువంటి స్పందన రాలేదు. కార్యాచరణ & నిర్వహణపై ఆస్తులను తీసుకోవడానికి బిడ్డర్ల నుండి స్పందన లేకపోవడానికి గల కారణాలు ఆడిట్‌కు సమర్పించిన రికార్డుల నుండి లభ్యం కాలేదు.

స్థలాలు/ప్రాజెక్టుల భౌతిక తనిఖీ సమయంలో, సరైన నిర్వహణ లేకపోవడం వల్ల మౌళిక సదుపాయాలు క్షీణించినట్లు గమనించడమైంది. కొన్ని ఉదాహరణలు క్రింద ***ఛాయాచిత్రం 2*** లో చూపించబడ్డాయి.

[48] కాకినాడ బీచ్ ఫ్రంట్, హోప్ ఐలాండ్, కోరింగ వన్యప్రాణుల అభయారణ్యం, ఓడలరేవు, అడ్డూరు, ఎస్.యానం, కోటిపల్లి

[49] ₹67.83 కోట్లకు (చేసిన ఖర్చు: ₹65.72 కోట్లు, చేతిలో ఉన్నగ్రాంట్: ₹2.11 కోట్లు)

[50] బీ.వీ. పాలెం: ₹14.99 కోట్లు, నేలపట్టు పక్షుల అభయారణ్యం: ₹5.30 కోట్లు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు చెరువు/సరస్సు: ₹4.64 కోట్లు, కొత్తకోడూరు బీచ్: ₹4.81 కోట్లు, మైపాడు బీచ్: ₹8.48 కోట్లు, రామతీర్థం ఆలయం & బీచ్: ₹2.99 కోట్లు & ఇస్కపల్లి బీచ్: ₹2.26 కోట్లు, వేనాడు ద్వీపం: ₹1.87 కోట్లు, ఆటకనితిప్ప: ₹1.20 కోట్లు, ఉబ్బలమడుగు జలపాతాలు: ₹0.64 కోట్లు, మరియు వైపై ఖర్చులు, డిజైన్, డ్రాయింగ్స్: ₹2.35 కోట్లు

[51] 2020 మే & ఆగస్టు, 2021 నవంబర్, 2022 సెప్టెంబర్, 2023 జనవరి–మార్చి, 2023 ఆగస్టు

**ఛాయా చిత్రం 2: నిరుపయోగంగా ఉన్న స్వదేశ్ దర్శన్ పథకం క్రింద నిర్మించిన ఆస్తులు**




**ఎస్. యానాం వద్ద స్వాగత కేంద్రం**
(ఛాయా చిత్రం తీసిన తేదీ 06.05.2024)



**కాకినాడలోని హోప్ ఐలాండ్ వద్ద జెట్టీ**
(ఛాయా చిత్రం తీసిన తేదీ 06.05.2024)




**కొత్తకోడూరులో పర్యాటకుల స్వాగత కేంద్రం**
(ఛాయా చిత్రం తీసిన తేదీ 06.05.2024)




**రామతీర్థం వద్ద పర్యాటక సౌకర్యాల కేంద్రం**
(ఛాయా చిత్రం తీసిన తేదీ 06.05.2024)

ఇచ్చిన హామీ ప్రకారం, ఆస్తిని స్వయంగా లేదా ప్రైవేట్ పార్టీల ద్వారా ఉపయోగంలోకి తీసుకురావడం ఏపీటీడీసీఎల్ బాధ్యత అని ఆడిట్ గమనించింది. అయితే, ప్రైవేట్ పార్టీల నుండి ఎటువంటి స్పందన లేనప్పుడు ఏపీటీడీసీఎల్ స్వయంగా ఆస్తులను నిర్వహించడానికి ఎటువంటి ఏర్పాట్లు చేయకపోవడం ₹33.68 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయబడిన ఎనిమిది ఆస్తులు నిరుపయోగంగా ఉండటానికి కారణమైంది.

కోవిడ్ మహమ్మారి సమయంలో, ఆ తరువాత కూడా బిడ్డర్ల నుండి ప్రతిస్పందన లేకపోవడం వల్ల ఆస్తులను అప్పగించడంలో జాప్యం జరిగిందని ప్రభుత్వం సమాధానమిచ్చింది (2024 ఆగస్టు). ఇంకా, వాణిజ్య పరంగా లాభదాయకత తక్కువగా ఉన్నందున ఏపీటీడీసీఎల్ హోప్ ఐలాండ్‌కు బోటింగ్ కార్యకలాపాలను నిర్వహించడం లేదని సమాధానం ఇచ్చింది. బిడ్ ప్రక్రియ, బిడ్డింగ్ రేట్లకు సంబంధించిన సమస్యల కారణంగా ఆస్తులు కొంతకాలం నిరుపయోగంగా ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్). ప్రస్తుతం, ఆ ఆస్తులు నిరుపయోగంగా లేవని, కార్యాచరణ & నిర్వహణ ప్రాతిపదికన ఇవ్వబడ్డాయని తెలిపింది.

ఎనిమిదింటిలో ఏడు ఆస్తులు కోవిడ్ మహమ్మారికి ముందే పూర్తయినప్పటికీ ఉపయోగానికి అందుబాటులోకి రానందున, ఈ సమాధానం ఆమోదయోగ్యం కాదు. ఇంకా, బిడ్డర్ల నుండి ఎటువంటి ప్రతిస్పందన లేనప్పుడు, ఏపీటీడీసీఎల్ స్వయంగా ఆస్తులను నిర్వహించే అవకాశాన్ని అన్వేషించి ఉండాలి. ఇంకా, ప్రభుత్వ సమాధానం యొక్క ఖచ్చితత్వాన్ని ధ్రువీకరించడానికి, ఆస్తులు కార్యాచరణ & నిర్వహణ ప్రాతిపదికన ఇవ్వబడినట్లు చూపించే పత్రాలు (టెండర్ కాపీ, ఒప్పందం మొదలైనవి) ఆడిట్‌కు సమర్పించలేదు.

ఈ విధంగా, పథకం క్రింద గుర్తించిన/అభివృద్ధి చేసిన ప్రాజెక్టుల సుస్థిరమైన కార్యాచరణ & నిర్వహణకు బాధ్యత వహించాల్సిన ఏపీటీడీసీఎల్, సృష్టించిన ఆస్తులను ఉపయోగంలోకి తీసుకురాకుండా నిరుపయోగంగా ఉంచింది.

### 2.1.4.2 మహాయాన బౌద్ధ సర్క్యూట్ అభివృద్ధి

ప్రస్తుతం ఉన్న మహాయాన బౌద్ధ స్మారక పునరావశేషాలను అనుసంధానించడం ద్వారా పర్యాటక మౌళిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి, భారత ప్రభుత్వం, వివిధ భాగాలను కలిగి ఉన్న ఐదు బౌద్ధ ప్రదేశాల[52]లో ₹52.33 కోట్లతో "ఆంధ్రప్రదేశ్‌లో బౌద్ధ ప్రదేశాల (సర్క్యూట్) అభివృద్ధి" అనే ప్రాజెక్టును మంజూరు చేసింది (2017 సెప్టెంబర్). మంజూరు చేయబడిన ఐదు పనులలో, తొట్లకొండ/బావికొండలోని బౌద్ధ ప్రదేశాలకు సంబంధించిన ఏడు భాగాల పనులను ₹13.42 కోట్ల[53] వ్యయంతో చేపట్టడానికి భారత ప్రభుత్వం మంజూరు చేసింది (2017 సెప్టెంబర్). దీని ప్రకారం, ఏపీటీడీసీఎల్ రెండు భాగాల పనులను వేర్వేరు గుత్తేదారులకు (2018 జూన్[54] & 2018 జూలై[55]) ***పట్టిక 2.2*** లో వివరించిన విధంగా అప్పగించింది.

**పట్టిక 2.2: 2023 మార్చి నాటికి బౌద్ధ ప్రదేశాలలో అమలు చేసిన పనుల వివరాలు**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | పని పేరు | ఒప్పంద విలువ | పూర్తి చేసిన పని విలువ | 2023 మార్చి నాటికి పని స్థితి |
|---|---|---|---|---|
| 1. | తొట్లకొండలో పర్యాటక సౌకర్య కేంద్రాల (టీఏసీ) నిర్మాణం | 2.29 | 0.18 | రెండు పనులు పునాది స్థాయి వరకు జరిగాయి, ప్రస్తుతం ఉన్న కోర్టు కేసుల కారణంగా ఆగిపోయాయి |
| 2. | తొట్లకొండలో బౌద్ధ సాంస్కృతిక కేంద్ర నిర్మాణం | 6.71 | 0.53 | |
| మొత్తం | | 9.00 | 0.71 | |

*మూలం: ఏపీటీడీసీఎల్ అందించిన సమాచారం*

రికార్డుల పరిశీలనలో, రెండు ప్రదేశాలను ఏపీఏహెచ్ఎమ్ఏఎస్ఆర్[56] చట్టం, 1960 ప్రకారం రక్షిత స్మారక చిహ్నాలుగా ప్రకటించారనే కారణంతో ఒక వ్యక్తి[57] గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడైంది (2016). తొట్లకొండ పురాతన ప్రదేశం సరిహద్దుల్లో ఎలాంటి నిర్మాణాలు లేదా అభివృద్ధి కార్యకలాపాలను అనుమతించరాదని గౌరవ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది (2016 నవంబర్).

---

52 శాలిహుండం: ₹2.27 కోట్లు, తొట్లకొండ/బావికొండ: ₹13.42 కోట్లు, బొజ్జన్నకొండ: ₹7.32 కోట్లు, అమరావతి: ₹21.04 కోట్లు, అనుపు: ₹5.79 కోట్లు & ఇతర ఖర్చులు, నిర్మాణ రూపకల్పన రుసుములు: ₹2.49 కోట్లు.

53 రెండు పర్యాటక సౌకర్యాల కేంద్రాలకు (టీఏసీ): ₹3.66 కోట్లు మరియు తొట్లకొండ వద్ద బౌద్ధ సాంస్కృతిక కేంద్రంకు: ₹8.20 కోట్లు, అదనపు పనులు: కప్పబడని పార్కింగ్ సదుపాయం: ₹0.75 కోట్లు, స్మారక చిహ్నాలకు లైటింగ్: ₹0.56 కోట్లు, బౌద్ధ తోరణం: ₹0.15 కోట్లు, క్లోజ్డ్ సర్క్యూట్ టెలివిజన్: ₹0.02 కోట్లు & వై-ఫై: ₹0.08 కోట్లు

54 మెస్సర్స్ శ్రీ శివరామ్ & కో., హైదరాబాద్

55 మెస్సర్స్ బి. క్రాంతి కుమార్

56 ఆంధ్రప్రదేశ్ పురాతన & చారిత్రక స్మారక చిహ్నాలు మరియు పురావస్తు ప్రదేశాల అవశేషాలు

57 ప్రొఫెసర్ కె. తిమ్మా రెడ్డి

చివరకు, గౌరవ హైకోర్టు అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టవచ్చని[58] పేర్కొంటూ (2019 మార్చి) కేసును ముగించింది. ఏపిటిడిసిఎల్ అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టడానికి అటువంటి ప్రాంతాన్ని గుర్తించాలని డిఏ & ఎమ్ (పురావస్తు & పురాతన వస్తు ప్రదర్శనశాల శాఖ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిర్మాణ కార్యకలాపాలను చేపట్టడానికి ఆమోదయోగ్యమైన స్థలాన్ని గుర్తించాలని మేనేజింగ్ డైరెక్టర్, ఏపిటిడిసిఎల్ (2019 ఏప్రిల్) కమిషనర్, డిఏ & ఎమ్‌ను అభ్యర్థించారు. అయితే, ఈ విషయంలో డిఏ & ఎమ్ నుండి ఎటువంటి స్పందన రాలేదు. చివరికి, భారత ప్రభుత్వానికి సమర్పించిన వినియోగ ధ్రువీకరణ పత్రం (2022 జూన్) ప్రకారం, రెండు పనులను రద్దు చేసి, ₹24.14 కోట్ల[59] ఖర్చు చేసిన మొత్తానికి పరిమితం చేస్తూ సవరించిన పరిపాలనా అనుమతిని పొందారు.

2016లో ఏ విధమైన నిర్మాణం లేదా అభివృద్ధి కార్యకలాపాలను అనుమతించరాదని పేర్కొంటూ గౌరవ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వు జారీ చేసినప్పటికీ, ఏపిటిడిసిఎల్ నిర్మాణ కార్యకలాపాలను చేపట్టిందని ఆడిట్ గమనించింది. కేసు కొట్టివేయబడిన తర్వాత ఏపిటిడిసిఎల్ తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల పని మరి ముందుకు సాగలేదు. ఇప్పటివరకు చేసిన ₹0.71 కోట్ల వ్యయం నిరుపయోగంగా మిగిలిపోయింది.

తొట్లకొండ రక్షిత స్థలంపై వ్యాజ్యం ఉన్నందున, నిర్మాణ కార్యకలాపాలు చేపట్టగల స్థలాన్ని చూపించమని కమీషనర్, డిఏ & ఎమ్‌ను అభ్యర్థించామని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2024 ఆగస్టు). అయితే, కమీషనర్, డిఏ & ఎమ్ నిర్మాణం కోసం భూమిని చూపించలేదు. ఇంకా, బౌద్ధ సన్యాసులు, స్వచ్ఛంద సంస్థల నిరసన కారణంగా తొట్లకొండలో టీఏసీ నిర్మాణం, బౌద్ధ సాంస్కృతిక కేంద్రం నిర్మాణం నిలిచిపోయాయి. నిలిచిపోయిన పనులను ప్రారంభించడానికి పురావస్తు శాఖతో కలిసి పనిని కొనసాగిస్తామని ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్).

గౌరవ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పాటించకపోవడం, పురావస్తు శాఖను తగినంతగా సంప్రదించకపోవటం వలన ఖర్చయిన ₹0.71 కోట్లు నిరుపయోగంగా మారింది.

## 2.1.5 రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మౌళిక సదుపాయాల అభివృద్ధి

### 2.1.5.1 పూర్తికాని మౌళిక సదుపాయాల పనులు

(అ) ప్రాథమిక సౌకర్యాల[60]ను అందించడానికి ₹5.50 కోట్ల వ్యయంతో "విశాఖపట్నం జిల్లాలోని అరకు గిరిజన వస్తు ప్రదర్శనశాల ప్రదేశం (సర్క్యూట్) క్రింద గిరిజన హాత్ అభివృద్ధి" కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనా అనుమతినిచ్చింది (2018 ఫిబ్రవరి).

₹3.71 కోట్ల వ్యయంతో ఏపిటిడిసిఎల్ చేపట్టిన (2018 జూన్) పనిలో 24 శాతం పూర్తైన తర్వాత పనిని నిలిపివేసినట్లు (2020 మార్చి)[61] ఆడిట్ గమనించింది. 2020 మార్చి వరకు జరిగిన పనికి ఏపిటిడిసిఎల్ ₹0.72 కోట్లు చెల్లించింది. కాంట్రాక్టు రద్దు కోసం గుత్తేదారుకు తుది నోటీసు జారీ చేసినప్పటికీ (2021 ఆగస్టు) గుత్తేదారు స్పందించలేదు. 2023 మార్చి నాటికి పనిలో ఎటువంటి పురోగతి లేదు.

(ఆ) ప్రకాశం జిల్లాలోని భైరవకోనలోని "భైరవేశ్వరస్వామి ఆలయంలో కొత్త పర్యాటక మౌళిక సదుపాయాల అభివృద్ధి/పర్యాటకుల సౌకర్యాల అభివృద్ధి" పనులకు ₹2.25 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతినిచ్చింది (2018 మే).

---

58 భారత పురావస్తు సర్వే సంస్థకు సంబంధించిన కేసులో గౌరవ సుప్రీంకోర్టు నిర్దేశించిన చట్టం ఆధారంగా, ప్రకటిత స్మారక చిహ్నం వెలుపలి ప్రాంతం నుండి 100 మీటర్ల దూరాన్ని లెక్కించాలని తీర్పు చెప్పింది

59 శాలిహుండం: ₹1.83 కోట్లు, తొట్లకొండ/బావికొండ: ₹2.61 కోట్లు, బొజ్జనకొండ: పనిని చేపట్టలేదు, అమరావతి: ₹15.02 కోట్లు, అనుపు: ₹3.53 కోట్లు & ఇతర ఖర్చులు, ఆర్కిటెక్చర్ ఫీజు: ₹1.15 కోట్లు

60 భోజనశాల, వాహనాలను నిలిపే ప్రదేశం, విద్యుత్ & తోటపని (లైటింగ్ & ల్యాండ్ స్కేపింగ్), నీటి సరఫరా, జీవ(బయో) మురుగునీటి పారుదల, ఘన వ్యర్థాలు మొదలైనవి

61 2018 డిసెంబర్ నాటికి పని పూర్తి కావాల్సి ఉంది. 2020 డిసెంబర్ వరకు గడువు పొడిగింపు మంజూరు చేయబడింది

ఈ పనిని ₹1.75 కోట్ల వ్యయంతో ఒక గుత్తేదారుకు అప్పగించారు (2018 సెప్టెంబర్). అయితే, స్థలాన్ని గుర్తించి గుత్తేదారుకు అప్పగించడంలో (2019 జనవరి) జాప్యం కారణంగా పనిని ప్రారంభించ లేకపోయారని[62] ఆడిట్ గమనించింది. 2019 అక్టోబర్ నాటికి పూర్తైన పని[63] విలువ ₹0.78 కోట్లు కాగా గుత్తేదారుకు ₹0.76 కోట్లు[64] చెల్లించడం జరిగింది. గుత్తేదారుకు ఆపాదించలేని కారణాల[65] వలన 2019 డిసెంబర్ వరకు గడువు పొడిగింపు మంజూరు చేయబడింది. పని నిలిచిపోవడం, గుత్తేదారు మిగిలిన పనిని పూర్తి చేయడానికి ఆసక్తి చూపకపోవడంతో, కార్యనిర్వాహక ఇంజనీర్, తిరుపతి, పనిని ఆపివేయమని అభ్యర్థించారు (2021 సెప్టెంబర్). ఆ తరువాత, పనిని ఆపివేయడానికి లేదా తిరిగి ప్రారంభించడానికి ఏపీటీడీసీఎల్ తీసుకున్న చర్యలు ఆడిట్‌కు అందుబాటులో ఉంచిన రికార్డుల నుండి లభ్యం కాలేదు.

అవసరమైన బడ్జెట్ అందుబాటులో లేకపోవడం వల్ల మిగిలిన పనులను చేపట్టలేక పోయమని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2024 ఆగస్టు). పనులు చేపట్టబడుతున్నాయని, పురోగతిలో ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్).

పనులు చేపట్టినట్లు ఇచ్చిన సమాధానానికి మద్దతుగా ప్రభుత్వం పత్రాలను సమర్పించలేదు

ఆ విధంగా, ఏపీటీడీసీఎల్ వద్ద తగినంత నిధులను ప్రభుత్వం అందుబాటులో ఉంచనందున రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి చేపట్టిన మౌళిక సదుపాయాల పనులు పూర్తి కాలేదు. పనులు పాక్షికంగా పూర్తయిన కారణంగా పర్యాటకులకు ప్రాథమిక సౌకర్యాలు అందించలేకపోవడంతో, ₹1.50 కోట్ల (₹0.72 కోట్లు + ₹0.78 కోట్లు) వరకు చేసిన వ్యయం ఆశించిన ప్రయోజనాన్ని అందించలేదు. ఐదేళ్ళకు పైగా గడిచినప్పటికీ (2023 మార్చి నాటికి), రెండు పనులను రద్దు చేయడానికి లేదా కొత్త టెండర్లను ఆహ్వానించడం ద్వారా మిగిలిన పనులను కొత్త గుత్తేదారుకు అప్పగించడానికి ఏపీటీడీసీఎల్ చర్య తీసుకోలేదు. అంతేకాకుండా, పనిని అసంపూర్తిగా వదిలేసినందుకు గుత్తేదార్లపై అవసరమైన చర్యలు తీసుకునే ఆలోచన కూడా చేయలేదు.

### 2.1.5.2 రుషికొండ వద్ద విడిది గృహం పునరాభివృద్ధి

పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం "విశాఖపట్నంలోని రుషికొండ పర్యాటక విడిది గృహం పునరాభివృద్ధి[66]" ప్రాజెక్టుకు స్థలాన్ని సిద్ధం చేయుటం, రహదారి అనుసంధాన పనులను కలిగి ఉన్న ప్రాజెక్ట్ యొక్క మొదటి దశ కోసం ₹92.00 కోట్లతో, రెండవ దశ కోసం ₹72 కోట్లతో భవనాల నిర్మాణానికి[67] (2021 జూన్) పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. దీని ప్రకారం, ఏపీటీడీసీఎల్ సంబంధిత అధికారుల నుండి అనుమతులు[68] పొంది, ప్రాజెక్టును చేపట్టింది.

---

[62] మెస్సర్స్ గీతిక కన్స్ట్రక్షన్స్‌కు అప్పగించిన ఈ పని 2019 మార్చి నాటికి పూర్తి కావాల్సి ఉంది

[63] గ్రౌండ్, మొదటి అంతస్తు కోసం స్లాబ్‌లు వేయబడ్డాయి, ఇటుక పని పూర్తయింది

[64] 2019 మార్చి 23న ₹25.47 లక్షలు చెల్లించారు, ₹50.51 లక్షలకు 2019 సెప్టెంబర్ 19న సమర్పించిన బిల్లును 2021 ఏప్రిల్లో చెల్లించారు

[65] ఇసుక, నీరు అందుబాటులో లేకపోవడం

[66] మొత్తం 4,439 చదరపు మీటర్ల వైశాల్యం గల 1984-89 సంవత్సరాలలో నిర్మించిన పాత బ్లాక్, 2002-2007 కాలంలో నిర్మించిన కొత్త బ్లాక్, భోజనశాల, సమావేశ మందిరం ఉన్నాయి

[67] నాలుగు బ్లాక్‌లు: వెంగి బ్లాక్, కళింగ బ్లాక్, గజపతి బ్లాక్, విజయనగర బ్లాక్

[68] పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ తీరప్రాంత నియంత్రణ జోన్‌కు అనుమతిని అందించింది (2021 మే), ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు (ఏపీపీసీబీ) కూడా (2022 అక్టోబర్) 13,792.80 చదరపు మీటర్ల విస్తీర్ణంలో విడిది గృహం ఏర్పాటుకు అనుమతిని జారీ చేసింది

నిర్మాణ కాలాన్ని తగ్గించడానికి, మొదటి దశ (కూల్చివేత/వాలు తవ్వకం మొదలైనవి), రెండవ దశ (మూడు బ్లాకుల నిర్మాణ పనులు[69]) లోని కొన్ని భాగాలను ఒకే పనిగా కలిపి (2021 ఆగస్టు) ₹90.93 కోట్ల ఒప్పంద విలువకు ఒక సంస్థ[70]కు అప్పగించినట్లు రికార్డుల పరిశీలనలో వెల్లడైంది. ప్రాజెక్టు అమలు సమయంలో, నేల వర్గీకరణలో మార్పు, రవాణా ఖర్చు, మట్టి తవ్వకం పరిమాణంలో పెరుగుదల మొదలైన వాటి కారణంగా వ్యత్యాసాలు సంభవించాయి. కార్య సౌలభ్యం కోసం, సాంకేతిక కమిటీ సిఫార్సుల మేరకు, మొత్తం ప్రాజెక్టును మూడు దశలు[71]గా విభజించారు. దీని ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ***అనుబంధం IX*** లో వివరించిన విధంగా ₹350.16 కోట్లకు మూడు దశలకు సవరించిన పరిపాలనా అనుమతిని (2022 మే & జూన్) మంజూరు చేసింది.

ఫలితంగా, ప్రాజెక్టు మొత్తం వ్యయం ₹164 కోట్ల నుండి ₹350.16 కోట్లకు పెరిగింది. 2024 ఫిబ్రవరి నాటికి, మొదటి దశ పనులు పూర్తయినట్లు ఏపీటీడీసీఎల్ పేర్కొంది, రెండు, మూడవ దశ పనులు ఇంకా పురోగతిలో ఉన్నాయి (2024 అక్టోబర్ నాటికి పూర్తి చేయాల్సివుంది), పునరాభివృద్ధి పనుల[72] కోసం ₹306.93 కోట్లు[73] ఖర్చు చేశారు.

ఆడిట్ ఈ క్రింది విషయాలను గమనించడమైంది:

### (అ) మొత్తం ప్రాజెక్టుకు సమగ్ర వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేయకపోవడం

పెరిగిన వ్యయానికి సంబంధించి ప్రాజెక్టులోని అన్ని అంశాలను వివరిస్తూ ఒక డీపీఆర్‌ను సిద్ధం చేయలేదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సవరించిన డీపీఆర్ సమర్పించమని అడగకుండానే పెరిగిన వ్యయానికి పరిపాలనా ఆమోదం ఇచ్చిందని ఆడిట్ గమనించింది.

కొండకు వాయువ్య వైపున ఉన్న ప్రతిపాదిత నిర్మాణ స్థలంలో దట్టమైన అడవి ఉన్నందున ప్రతిపాదిత స్థలంలో కాకుండా రుషికొండ కొండకు నైరుతి వైపున నిర్వహించిన నేల సర్వే ఆధారంగా అసలు అంచనాలను తయారు చేసినట్లు రికార్డుల పరిశీలనలో వెల్లడైంది. డీపీఆర్ ప్రకారం నేల ప్రొఫైల్‌లో మట్టి, సాఫ్ట్ డిస్ఇంటిగ్రేటెడ్ రాక్ (మృదువైన, విచ్ఛిన్నమైన రాయి), హార్డ్ డెన్స్ రాక్ (గట్టి రాయి) వరుసగా 30, 50 మరియు 20 శాతం అంచనా కూర్పుతో ఉండగా, పని చేసే సమయంలో దానిని 18.90 శాతం మట్టి, 41.31 శాతం ఎస్‌డీఆర్, 39.79 శాతం హెచ్‌డీఆర్‌గా మార్చబడింది. అంతేకాకుండా, అంచనా వేసిన మొత్తం త్రవ్వవలసిన మట్టి పరిమాణం 7.02 లక్షల ఘనపు మీటర్లు కాగా, వాస్తవంగా త్రవ్విన మట్టి పరిమాణం 11.46 లక్షల ఘనపు మీటర్లు.

సమగ్ర డీపీఆర్ తయారు చేయకపోవడం వల్ల, ఏపీటీడీసీఎల్ అమలు చేయాల్సిన పనులు, ప్రదేశాన్ని అనువుగా మార్చడం (నేల సర్వే, మట్టి తవ్వకం), మూడు బ్లాకుల నిర్మాణ పనులు, ఆర్కిటెక్చరల్ & అనుబంధ పనులు, నాలుగు బ్లాకుల అంతర్గత పనుల యొక్క ప్రభావవంతమైన అంచనాను తయారు చేయలేకపోయింది. దీని ఫలితంగా పని పరిధి పెరిగి, ప్రాజెక్ట్ వ్యయం ₹186.16 కోట్ల (₹350.16 కోట్లు–₹164.00 కోట్లు) మేర పెరిగింది.

### (ఆ) న్యాయ సమీక్ష నిర్వహించకపోవడం

న్యాయ సమీక్ష చట్టం 2019లోని సెక్షన్ 3 ప్రకారం, ₹100 కోట్లు, అంతకంటే ఎక్కువ విలువైన అన్ని మౌళిక సదుపాయాల ప్రాజెక్టులకు టెండర్లను ఆహ్వానించే ముందు, పారదర్శకత, ప్రజా వనరుల గరిష్ట వినియోగాన్ని

---

[69] వేంగి, కళింగ మరియు గజపతి బ్లాకుల నిర్మాణ పనులు

[70] మెస్సర్స్ డీఈసీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్

[71] ఒప్పందాల ప్రకారం పూర్తి చేయాల్సిన తేదీలు మొదటి దశ: 2022 నవంబర్ 18, రెండవ దశ: 2024 ఫిబ్రవరి 08, మూడవ దశ: 2024 అక్టోబర్ 06

[72] ఉన్న వాటిని అభివృద్ధి చేసి, కొత్త అంశాలను చేర్చుతూ పర్యాటక కార్యకలాపాల శ్రేణిని ప్రోత్సహించడానికి విడిది గృహాలు (58 గదులు), హోటళ్ళు, ఫలహారశాలలు, రవాణా సముదాయం, సౌకర్యాలు, తోటల నిర్మాణం

[73] మొదటి దశ యొక్క 12వ & చివరి బిల్లు: ₹147.13 కోట్లు, రెండవ దశ యొక్క 8వ & పార్ట్ బిల్లు: ₹67.84 కోట్లు, మూడవ దశ యొక్క 6వ & పార్ట్ బిల్లు: ₹91.96 కోట్లు

నిర్ధారించడానికి న్యాయపరమైన ముందస్తు పరిశీలన చేపట్టాలి. అంతేకాకుండా, ఇంకా, అసలు పనిలో భాగంగా ఉన్న ఏదైనా భాగాన్ని వేరు చేసినా లేదా విభజించినా లేదా విడిగా టెండర్ చేసినా, అది మౌళిక సదుపాయాల ప్రాజెక్టులో అంతర్భాగంగా పరిగణించబడుతుంది, దీనికి ముందస్తు పరిశీలన అవసరం.

అయితే, ప్రాజెక్టుకు టెండర్లను ఆహ్వానించే ముందు న్యాయ సమీక్ష నిర్వహించినట్లు ఆడిట్‌కు సమర్పించిన రికార్డుల నుండి వెల్లడి కాలేదు.

ఈ ప్రాజెక్టుకు న్యాయ సమీక్ష ప్రత్యేకంగా మినహాయించబడిందని ప్రభుత్వం బదులిచ్చింది (2024 నవంబర్).

ఈ ప్రాజెక్టును న్యాయ సమీక్ష నుండి మినహాయించారని ప్రభుత్వం పత్రసహిత ఆధారాలను సమర్పించనందున సమాధానం ఆమోదయోగ్యం కాదు.

### (ఇ) ఒప్పంద నిబంధనలను పాటించకపోవడం

భవనాల నిర్మాణానికి భూమిని సిద్ధం చేయడానికి, సంస్థ మొత్తం 7.27 లక్షల[74] ఘనపు మీటర్ల మట్టి తవ్వకాన్ని చేపట్టాల్సి ఉంది. ప్రారంభంలో, 3.55 లక్షల [75]ఘనపు మీటర్ల త్రవ్విన మట్టిని పారవేయాలని ప్రతిపాదించారు.ఈ విషయంలో, సంస్థకు చెల్లించాల్సిన మొదటి దశ యొక్క రన్నింగ్ అకౌంట్ (ఆర్ఏ) బిల్లుల నుండి త్రవ్విన మట్టి యొక్క అమ్మకపు విలువను ఒకేసారి తగ్గించాలనే షరతుతో అసలు పనికి అనుబంధ ఒప్పందం[76] (అక్టోబర్ 2021) కుదిరింది.

రికార్డులు, ఆర్ఏ బిల్లుల పరిశీలనలో ఆ సంస్థ అంగీకరించిన పరిమాణంలో కేవలం ₹31.23 లక్షల[77] విలువైన 17,899 ఘనపు మీటర్ల మట్టిని (ప్రతి వస్తువు వివరాలు అంటే, ఆడిట్‌కు సమర్పించని మట్టి/రాతి పరిమాణాలు) మాత్రమే ఎత్తి విక్రయించిందని వెల్లడైంది. తరువాత, విక్రేతల నుండి పేలవమైన ప్రతిస్పందన కారణంగా సంస్థ త్రవ్విన మట్టి అమ్మకాన్ని ఆపివేసింది.

ఆడిట్ ఈ క్రింది విషయాలను గమనించడమైంది:

(i) మొదటి దశ ఆర్ఏ బిల్లు నుండి త్రవ్విన మట్టి అమ్మకానికి సంబంధించిన ₹31.23 లక్షల సర్దుబాటు/వసూలు వివరాలు రికార్డులలో లేవు. ఇంకా, అసలు, అనుబంధ ఒప్పందాలలో ఎటువంటి జరిమానా నిబంధన లేనందున, ఒప్పంద ఉల్లంఘనకు సంబంధించి ఏపీటీడీసీఎల్ సంస్థపై ఎటువంటి చర్య తీసుకోలేదు.

(ii) అమ్మకం నిలిపివేయబడిన ఫలితంగా, ఏపీటీడీసీఎల్ తవ్విన మట్టి/రాతిని గుర్తించిన ప్రదేశాలకు స్వయంగా రవాణా చేసి డంప్ చేసింది, 3.37 లక్షల ఘనపు మీటర్లు[78] రవాణా చేయడానికి ₹3.57 కోట్లు[79] ఖర్చు చేసింది. అనుబంధ ఒప్పందం నిబంధనల ప్రకారం అమ్మకం జరిగి ఉంటే, రవాణా కోసం చేసిన ₹3.57 కోట్ల వ్యయాన్ని నివారించి ఉండేవారు

---

74 సాధారణ మట్టి: 2.17 లక్షల ఘనపు మీటర్లు, సాధారణ రాయి: 3.64 లక్షల ఘనపు మీటర్లు, గట్టి రాయి: 1.46 లక్షల ఘనపు మీటర్లు

75 ఒక లక్ష ఘనపు మీటర్ల మట్టి & 2.55 లక్షల మీటర్ల రాయి

76 మట్టికి ఘనపు మీటర్ కు ₹152, సాధారణ/కఠినమైన రాయికి ఘనపు మీటరుకు ₹197

77 అమ్ముడైన మట్టి, రాయి వేర్వేరు పరిమాణాలు రికార్డులలో లేనందున, అమ్మకపు ధరను నిర్ణయించడంలో రెండు వస్తువుల సగటు ధర అంటే ₹152 & ₹197 పరిగణనలోకి తీసుకోబడ్డాయి, తదనుగుణంగా ఆడిట్ మొత్తం ప్రతిఫలాన్ని లెక్కించింది

78 అనుబంధ ఒప్పందం ప్రకారం అంగీకరించిన పరిమాణం నుండి ఎత్తిన పరిమాణాన్ని తీసివేస్తే, అంటే, (3,55,000 – 17,899) ఘనపు మీటర్లు = 3,37,101 ఘనపు మీటర్లు

79 గుర్తించబడిన ప్రదేశాలలో నిర్దిష్ట పరిమాణంలో చెత్తను డంప్ చేయడానికి మద్దతు ఇచ్చే రికార్డులు అందుబాటులో లేనందున, అతి తక్కువ రేట్లు అంటే 6 కి.మీ. వరకు పారవేయడాన్ని పరిగణించి, రవాణా కోసం ఖర్చు చేసిన మొత్తాన్ని ఆడిట్ ₹106 x 3,37,101 ఘనపు మీటర్లు = ₹3.57 కోట్లుగా లెక్కించింది

సలహాదారు వివరాలను ముక్కలు ముక్కలుగా అందించడంతో, మొత్తం ప్రాజెక్టుకు సమగ్రమైన డీపీఆర్‌ను ఖరారు చేయలేదని ప్రభుత్వం అంగీకరించింది (2024 ఆగస్టు). ప్రతిపాదిత స్థలంలో సర్వే నిర్వహించకపోవడంపై, చుట్టూ కొండ నిర్మాణం దాదాపు ఒకే విధంగా ఉన్నందున, మట్టి తవ్వకం కోసం వివరణాత్మక అంచనాలను తయారు చేసేటప్పుడు దీనిని పరిగణనలోకి తీసుకున్నామని బదులిచ్చారు. అంతేకాకుండా, గమనించినట్లుగా వ్యయం పెరుగుదల పెరిగిన పరిమాణాలు, పని చేస్తున్న సమయంలో కనుగొనబడిన నేల పొరల మార్పుల వల్ల సంభవించింది. ఎత్తివేసి విక్రయించిన త్రవ్విన మట్టికి సంస్థ నుండి వసూలుచేస్తామని ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్).

ఈ విధంగా, సమగ్ర డీపీఆర్‌ను సిద్ధం చేయకపోవడం వల్ల పనిని ప్రారంభించే ముందు చేపట్టాల్సిన పనిని సరిగ్గా అంచనా వేయలేకపోయారు, ఇది చివరికి పని పరిధిని, ప్రాజెక్టు వ్యయాన్ని పెంచింది. త్రవ్విన మట్టి అమ్మకపు మొత్తాన్ని వసూలు చేయకపోవడం, ఒప్పంద ఉల్లంఘనకు చర్యలు ప్రారంభించకపోవడం వల్ల గుత్తేదారు సంస్థకు అనుచిత ప్రయోజనం చేకూరింది.

## 2.1.6 మౌలిక సదుపాయాల నిర్వహణ

రాష్ట్రంలో పర్యాటక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి, ఏపీటీడీసీఎల్ 137 ఆస్తులను కలిగి ఉంది. వీటిలో, 52 ఆస్తులు[80] రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో వసతి, రెస్టారెంట్లు, బార్‌ల సౌకర్యాలతో స్వీయ-నిర్వహణలో ఉన్నాయి. దాదాపు 56 ఆస్తులు లీజు విధానం క్రింద ప్రైవేట్ ఆపరేటర్లచే కార్యాచరణ & నిర్వహణ ప్రాతిపదికన నిర్వహించబడుతున్నాయి, 29 ఆస్తులు నిర్వహణ & సంరక్షణ ప్రాతిపదికన ఇవ్వడానికి ప్రతిపాదించబడ్డాయి. 2021-2023 కాలంలో, హోటళ్ల నుండి వచ్చే ఆదాయం మొత్తం వనరుల నుండి వచ్చే ఆదాయంలో 43 నుండి 74 శాతం మధ్య ఉంది.

### 2.1.6.1 స్వయం-నిర్వహణ హోటళ్లలో తక్కువ ఆక్యుపెన్సీ నిష్పత్తి మరియు పేలవమైన నిర్వహణ

ఏపీటీడీసీఎల్ 52 హోటళ్లలో, 34 హోటళ్లను (వసతి, బార్ & రెస్టారెంట్ లేదా రెండూ ఉన్నవి) రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో నిర్వహిస్తుంది. 2021-23 కాలంలో స్వీయ-నిర్వహణ హోటళ్ల పనితీరు ***పట్టిక 2.3*** లో వివరించిన విధంగా, అన్ని 34 స్వీయ-నిర్వహణ హోటళ్ల సగటు ఆక్యుపెన్సీ నిష్పత్తి 26 నుండి 52 శాతం మధ్య ఉన్నట్లు చూపింది.

**పట్టిక 2.3: 2020-23 లో స్వీయ-నిర్వహణ హోటళ్ళ ఆక్యుపెన్సీ/స్వాధీనత నిష్పత్తి వివరాలు**

| వివరాలు | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|
| స్వీయ–నిర్వహణ హోటళ్ళ సంఖ్య | 34 | 34 | 34 |
| అందుబాటులో ఉన్న గదుల సంఖ్య | 930 | 890 | 905 |
| అందుబాటులో ఉన్న గదుల రోజులు (గదుల సంఖ్య x 365 రోజులు) | 3,39,450 | 3,24,850 | 3,30,325 |
| గదులు స్వాధీనం చేయబడిన రోజులు | 89,520 | 1,22,854 | 1,70,969 |
| సగటు స్వాధీన నిష్పత్తి [81] (శాతంలో) | 26 | 38 | 52 |

*మూలం: ఏపీటీడీసీఎల్ అందించిన సమాచారం*

పైన పేర్కొన్న విషయాలను బట్టి చూస్తే 2020-22లో కోవిడ్ మహమ్మారి కారణంగా హోటళ్లలో ఆక్యుపెన్సీ తక్కువగా ఉందని, ఆ తర్వాత స్వీయ-నిర్వహణ హోటళ్ల ఆక్యుపెన్సీ నిష్పత్తి మెరుగుపడిందని తెలుస్తుంది

[80] 52 హోటళ్లలో, 34 హోటళ్లలో వసతి మరియు బార్‌లు & రెస్టారెంట్లు లేదా రెండూ ఉన్నాయి, మిగిలిన 18 హోటళ్లు బార్‌లు & రెస్టారెంట్లు మాత్రమే

[81] (స్వాధీనత రోజులు/అందుబాటులో ఉన్న గది రోజులు) x 100

మచ్చుకు తనిఖీ చేసిన డివిజన్లలోని 2022-23లో (విశాఖపట్నం డివిజన్‌లోని హోటళ్లు మినహా) తిరుపతి (40 శాతం), ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు (35 శాతం) లోని హోటళ్ల ఆక్యుపెన్సీ నిష్పత్తి 50 శాతం కంటే తక్కువగా ఉందని ఆడిట్ గమనించింది. 15 హోటళ్లలో ఎనిమిదింటిలో, సగటు ఆక్యుపెన్సీ నిష్పత్తి 50 శాతం కంటే తక్కువగా 13 నుండి 39 శాతం మధ్య ఉంది. మచ్చుకు తనిఖీ చేసిన మూడు డివిజన్లలో హోటళ్ల వారీగా ఆక్యుపెన్సీ ***అనుబంధం X*** లో వివరించబడింది. హోటళ్లలో ఆక్యుపెన్సీ తక్కువగా ఉండటానికి గల కారణాలు, ఆక్యుపెన్సీని మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలు రికార్డులలో లేవు.

మచ్చుకు తనిఖీ చేసిన డివిజన్‌లలోని ఆరు హోటళ్ళ సంయుక్త భౌతిక తనిఖీ సమయంలో, కొన్ని హోటల్ గదులు ***ఛాయాచిత్రం 3*** లో చూపిన విధంగా అధ్వాన్నంగా/శిథిలావస్థలో ఉన్నట్లు గమనించబడింది.

**ఛాయా చిత్రం3: శిథిలావస్థలో ఉన్న హోటళ్ళు**



**విశాఖపట్నం అప్పుఘర్ యాత్రి నివాస్**
**(ఛాయా చిత్రం 12.09.2023న తీయబడింది)**




**ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు మైపాడు బీచ్ రిసార్ట్**
**(ఛాయా చిత్రం 26.07.2023న తీయబడింది)**

ఈ హోటల్ గదులు ఎప్పటి నుండి శిథిలావస్థకు చేరుకున్నాయో, గదులను పునరుద్ధరించడానికి తీసుకున్న చర్యలను చూపించే రికార్డులను ఏపీటీడీసీఎల్ సమర్పించలేదు.

పునరుద్ధరణ/నవీకరణ పనులు చేపడతామని, మరమ్మత్తు పనులకు సంబంధించిన సహాయక పత్రాలు, కుదుర్చుకున్న ఒప్పందాలను అందజేస్తామని ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్).

### 2.1.6.2 కార్యాచరణ & నిర్వహణ క్రింద ఆస్తులు నిరుపయోగంగా/నిర్వహణలో లేకపోవడం

రికార్డుల పరిశీలనలో ఏపీటీడీసీఎల్ 29 ఆస్తులను ఓ&ఎమ్ ప్రాతిపదికన లీజుకు ఇవ్వాలని ప్రతిపాదించినట్లు[82] వెల్లడైంది. వీటిలో, ₹13.20 కోట్ల (***అనుబంధం XI*** లో వివరించిన విధంగా) విలువ కలిగిన ఆరు ఆస్తులకు[83] (2016 జూన్ మరియు 2021 సెప్టెంబర్‌లో నిర్మించబడ్డాయి) ప్రైవేట్ ఆపరేటర్ల నుండి ఎటువంటి ప్రతిస్పందన లేకపోవడంతో 17 నుండి 81 నెలలుగా (2023 మార్చి నాటికి) నిరుపయోగంగా ఉన్నాయి.

ఈ ప్రాజెక్టులు/ఆస్తులను చేపట్టడానికి ముందు, ఏపీటీడీసీఎల్ ఎటువంటి సాధ్యాసాధ్య అధ్యయనాలను చేపట్టలేదని లేదా స్థాన ప్రయోజనంతో పాటు స్థల సర్వే, ఆశించిన పర్యాటకులు లేదా జనసమ్మర్దం, ఒక వేళ ఓ&ఎమ్‌లో ఇచ్చినట్లయితే, ఆ పరిస్థితిలో, ఆదాయ సృష్టి కోసం వ్యయ ప్రయోజన విశ్లేషణ చూపించే డీపీఆర్‌లను సిద్ధం చేయలేదని ఆడిట్ గమనించింది. అందువల్ల, అవసరాల విశ్లేషణ, సందర్శించే పర్యాటకుల సంఖ్యతో ఆదాయ సృష్టి

82 2020 మే & ఆగస్టు, 2021 నవంబర్, 2022 సెప్టెంబర్, 2023 జనవరి-మార్చి, 2023 ఆగస్టు

83 లీజు క్రింద-11 ఆస్తులు, స్వదేశ్ దర్శన్ పథకం క్రింద చూపబడిన ఎనిమిది ఆస్తులు, పలమనేరు, తుపిలిపాలెం & డీవీ సత్రం అనే మూడు ఆస్తుల నిర్మాణ వ్యయం రికార్డులో లేదు, ఒక ఆస్తి బహిరంగ భూమి (కండలేరు) మాత్రమే

అవకాశాన్ని అంచనా వేయడం మొదలైన వంటివి లేకుండా ఆస్తులను నిర్మించారు, తద్వారా ఆస్తులు నిరుపయోగంగా మారాయి.

రెండు ఆస్తులు (రేవుపోలవరం, ఎర్రకాలువ) లీజుకు ఇవ్వబడ్డాయని, మూడు ఆస్తులు (ముచ్చుమర్రి, ముక్త్యాల, మడకశిర) నిర్వహణ కోసం జిల్లా పర్యాటక మండలికి అప్పగించబడ్డాయని ప్రభుత్వం బదులిచ్చింది (2024 ఆగస్టు). ఇతర ఆస్తుల విషయానికి వస్తే, పిలిచిన టెండర్లకు బిడ్డర్ల నుండి ఎటువంటి స్పందన రాలేదు. అంతేకాకుండా, ఏదైనా ప్రాజెక్టును చేపట్టే ముందు, డీపీఆర్‌లను సిద్ధం చేస్తున్నారని, దాని ఆధారంగా ప్రాజెక్టులు మంజూరు చేయబడుతున్నాయని బదులిచ్చారు. నిరుపయోగంగా ఉన్న ఆస్తి/ఆస్తులను ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్).

ఆస్తులను లీజుకు ఇచ్చారా లేదా డీటీసీకి అప్పగించారా అని తెలిపే సంబంధిత పత్రాలను ఏపీటీడీసీఎల్ సమర్పించలేదు. అంతేకాకుండా, సాధ్యాసాధ్యాల అధ్యయనాలు నిర్వహించబడ్డాయో లేదో మరియు ప్రాజెక్టుల అంచనా/ఆశించిన లాభదాయకతకు సంబంధించి అంచనా వేయబడిందో లేదో ధ్రువీకరించడానికి ఏపీటీడీసీఎల్ ఆస్తుల డీపీఆర్ కాపీలను అందించలేదు.

## 2.1.7 సమర్థవంతమైన ఆదాయ వసూలు

### 2.1.7.1 అభివృద్ధిదారుకు అనుచిత ప్రయోజనం

పర్యాటక విధానం 2020-25లోని నిబంధన 10.5 & 10.8 ప్రకారం, ఒప్పందంపై సంతకం చేయడానికి ముందస్తు షరతుగా అంచనా వేసిన ప్రాజెక్ట్ వ్యయంలో ఒక శాతం, గరిష్టంగా ₹50 లక్షల తిరిగి చెల్లించబడని మొత్తాన్ని ప్రాజెక్ట్ అభివృద్ధి రుసుము (పీడీఎఫ్) నిమిత్తం బిడ్డర్ సమర్పించాలి.

రికార్డుల పరిశీలనలో, ఏపీటీడీసీఎల్ రెండు కంపెనీల[84]తో లీజు ఒప్పందాన్ని[85] కుదుర్చుకునట్లు (2023 మార్చి), రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక బోర్డు సిఫార్సుల మేరకు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాల (పీపీపీ) క్రింద ప్రాజెక్టు కోసం రెండు ప్రదేశాలు -అన్నవరం (₹350 కోట్ల ప్రాజెక్ట్ వ్యయంతో 40 ఎకరాలు), పేరూరు (₹250 కోట్ల ప్రాజెక్ట్ వ్యయంతో 20 ఎకరాలు)లలో ప్రభుత్వ భూమిని కౌలు ప్రాతిపదికన కేటాయించినట్లు వెల్లడైంది.

ఏపీటీడీసీఎల్ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ, ₹ఒక కోటి (₹0.50 కోట్లు x రెండు ప్రాజెక్టులు) తిరిగి చెల్లించబడని ప్రాజెక్ట్ అభివృద్ధి రుసుము (పీడీఎఫ్)ను విధించి, వసూలుచేసినట్లు తనిఖీకు సమర్పించిన రికార్డుల నుండి లభ్యం కాలేదని ఆడిట్ గమనించింది.

విధానంలోని నిబంధన 10.8 ప్రకారం బిడ్ పద్ధతి క్రింద కేటాయించిన ప్రాజెక్టులకు పీడీఎఫ్ వసూలు నిబంధన వర్తిస్తుందని, కంపెనీని ఎస్ఐపీసీ/ఎస్ఐపీబీ మార్గం క్రింద పరిగణించామని, అందువల్ల పీడీఎఫ్ వర్తించదని ప్రభుత్వం (2024 ఆగస్టు) బదులిచ్చింది.

బిడ్ పద్ధతి క్రింద పర్యాటక విధానంలోని నిబంధన 10.8 ప్రత్యేకంగా, ప్రాజెక్టులను ఎస్ఐపీబీ ఆమోదించాలని చెబుతూ, ఒప్పందంపై సంతకం చేయడానికి ముందస్తు షరతుగా ప్రాజెక్ట్ అభివృద్ధి రుసుము నిమిత్తం అంచనా వేసిన ప్రాజెక్ట్ వ్యయంలో ఒక శాతం, గరిష్టంగా ₹0.50 కోట్లు తిరిగి చెల్లించబడని మొత్తాన్ని సమర్పించాలని కూడా పేర్కొన్నందున, ఈ సమాధానం ఆమోదయోగ్యం కాదు. ఆ విధంగా, ఏపీటీడీసీఎల్ ₹ఒక కోటి ఆదాయాన్ని కోల్పోయింది.

---

[84] చిత్తూరు జిల్లా పేరూరులో ముంతాజ్ హోటళ్ళు, విశాఖపట్నం జిల్లా అన్నవరంలో ఈఐహెచ్ అనుబంధ హోటళ్ళు

[85] ప్రతీ మూడేళ్ళ బ్లాక్‌కు ఐదు శాతం పెంపుతో, సబ్ రిజిస్ట్రార్ నిర్ణయించిన భూమి విలువలో సంవత్సరానికి ఒక శాతం చొప్పున 94 సంవత్సరాలకు

### 2.1.7.2 నిర్ణయయోగ్య నష్ట పరిహారాలను విధించకపోవటం, వసూలు చేయకపోవటం

రాజమహేంద్రవరంలో ₹124.06 కోట్లతో "సమావేశ-ప్రదర్శన కేంద్రం, హోటల్ సౌకర్యం అభివృద్ధి" కోసం ఒక కంపెనీ[86]తో కుదుర్చుకున్న రాయితీ ఒప్పందం యొక్క నిబంధన 6.3 (సి) & (డి) ప్రకారం, ప్రాజెక్టు ఒప్పందం అమలు తేదీ నుండి, మొదటి దశను గరిష్టంగా ఆరు నెలలో, రెండవ దశను రెండేళ్ళలో పూర్తి చేయాలి. నిబంధనలను పాటించడంలో విఫలమైతే, నిర్ణయయోగ్య నష్టపరిహారాలు[87] (ఎల్‌డి) వసూలు చేయబడతాయి. ఏడాది దాటినా ప్రాజెక్ట్ పూర్తికాకపోతే, ప్రదాత (ఏపీటీడీసీఎల్) పనితీరు పూచీకత్తును వినియోగించుకోవడానికి అర్హులు, ఇంకా తన ఎంపిక మేరకు ఒప్పందాన్ని రద్దు చేయవచ్చు.

రెండు దశలలోనూ ప్రాజెక్టు పూర్తి చేయడంలో జాప్యం జరిగినట్లు రికార్డుల పరిశీలనలో వెల్లడైంది. ప్రాజెక్టు స్థితి, ప్రతి దశ పూర్తి చేయడానికి లక్ష్య తేదీ ***పట్టిక 2.4*** లో ఇవ్వడం జరిగింది.

**పట్టిక 2.4: పూర్తి చేయడంలో ఆలస్యం, విధించాల్సిన నిర్ణయోగ్య నష్టపరిహారాల వివరాలు**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | దశ | ప్రాజెక్టు వ్యయం | ఒప్పందం ప్రకారం పూర్తి చేయడానికి నిర్దేశించిన తేదీ | శాఖ లెక్కించిన విధంగా ఆలస్యమైన కాలం (రోజుల్లో) | వసూలు చేయాల్సిన మొత్తం నిర్ణయయోగ్య నష్ట పరిహారాలు[88] |
|---|---|---|---|---|---|
| 1. | మొదటి దశ ఎమ్ఐసీఈ[89] సమావేశ కేంద్రం | 24.49 | 08.06.2017 | 479 | 0.25 |
| 2. | రెండవ దశ హోటల్, దుకాణాల వాణిజ్య సముదాయం | 99.57 | 08.12.2018 | 539 | 1.49 |
| మొత్తం | | **124.06** | | | **1.74** |

*మూలం: ఏపీటీడీసీఎల్ రికార్డులు మరియు అభివృద్ధిదారునితో కుదుర్చుకున్న ఒప్పందం*

రెండు దశలలోనూ పనులు పూర్తి చేయడంలో కంపెనీ జాప్యం చేసినప్పటికీ, ₹1.74 కోట్ల ఎల్‌డి వసూలు చేయలేదని ఆడిట్ గమనించింది. అంతేకాకుండా, బ్యాంక్ పూచీకత్తుల రూపంలో అందుకున్న పనితీరు పూచీకత్తుని వినియోగించుకున్న వివరాలు ఆడిట్‌కు సమర్పించిన రికార్డుల నుండి లభ్యం కాలేదు.

ఈ సమస్యను పరిశీలిస్తామని, నిర్ణయయోగ్య నష్టపరిహారాలను విధించడానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్).

ఆ విధంగా, పని పూర్తిచేయడంలో జరిగిన జాప్యానికి ₹1.74 కోట్ల మేరకు ఎల్‌డి వసూలు చేయకుండా ఏపీటీడీసీఎల్ కంపెనీకి అనుచిత ప్రయోజనాన్ని చేకూర్చింది.

---

86 మెస్సర్స్ మంజీర హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్

87 ఆరు నెలల వరకు మొదటి పొడిగింపుకు ప్రాజెక్టు వ్యయంలో 0.50 శాతం, ఆరు నుండి 12 నెలల మధ్య రెండవ పొడిగింపుకు నిర్దిష్ట దశ ప్రాజెక్టు వ్యయంలో ఒక శాతం

88 0.5 శాతం x ₹24.49 కోట్లు = ₹0.12 కోట్లు ప్లస్ ఒక శాతం x ₹24.49 కోట్లు = ₹0.24 కోట్లు మైనస్ ఇప్పటికే చెల్లించినది ₹0.11 కోట్లు, 0.5 శాతం x ₹99.57 కోట్లు = ₹0.50 కోట్లు ప్లస్ ఒక శాతం x ₹99.57 కోట్లు = ₹0.99 కోట్లు

89 సమావేశాలు, ప్రోత్సాహకాలు, సదస్సులు, ప్రదర్శనలు

### 2.1.7.3 బకాయిలు వసూలు చేయకపోవడం

#### (అ) కోవిడ్ సమయంలో అందించిన సేవలకు సంబంధించి బకాయిలు వసూలు చేయకపోవడం

కోవిడ్ మహమ్మారి సమయంలో, ఏపీటీడీసీఎల్ 10 జిల్లాల[90] జిల్లా కలెక్టర్ల అభ్యర్థనల మేరకు శిశు ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ (సిహెచ్&ఎఫ్‌డబ్ల్యూ) శాఖ నిర్దేశించిన భోజన పదార్థాల జాబితా ప్రకారం క్వారంటైన్ కేంద్రాలు/ కోవిడ్ సంరక్షణ కేంద్రాలు/కంట్రోల్ రూమ్‌లకు ₹65.14 కోట్ల విలువైన ఆహార పొట్లాలను సరఫరా చేసింది. సిహెచ్&ఎఫ్‌డబ్ల్యూ నిర్దేశించిన ప్రామాణిక భోజన పదార్థాల జాబితాను దృష్టిలో ఉంచుకొని, జిల్లా కలెక్టర్లు, వారు అభ్యర్థించిన వస్తువుల ప్రకారం వేర్వేరు రేట్లను నిర్ణయించారు.

సరఫరా చేసిన తేదీ నుండి రెండేళ్ళకు పైగా గడిచినప్పటికీ, సంబంధిత జిల్లా కలెక్టర్ల నుండి ₹10.39 కోట్లు వసూలు చేయలేదని ఆడిట్ గమనించింది.

బకాయి మొత్తాన్ని తిరిగి పొందడానికి తదుపరి చర్యలు ప్రారంభిస్తామని ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్).

#### (ఆ) అద్దె బకాయిలు వసూలు చేయకపోవడం

పర్యాటక విధానం 2020-25, మునుపటి విధానాలలో నిబంధన 10.5 ప్రకారం, పీపీపీ క్రింద పర్యాటక ప్రాజెక్టులకు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ణయించిన భూవిలువలో కౌలు అద్దె ఒక శాతంగా ఉంటుంది. ఏపీటీడీసీఎల్ కౌలు అద్దెలను నిర్ణయిస్తుంది మరియు కౌలు అద్దె, ఆదాయ పంపకం కోసం అదనపు అభివృద్ధి రుసుము (ఏడీపీ)ని నిర్దేశిస్తూ కౌలుదారులతో ఒప్పందాలను కుదుర్చుకుంటుంది.

ఒప్పంద నిబంధనలు, పూర్తి కౌలు అద్దెలు/ఏడీపీ చెల్లింపులను నిర్దేశిస్తున్నప్పటికీ, ఏపీటీడీసీఎల్ అనేక సందర్భాల్లో కౌలుదారుల నుండి పాక్షిక చెల్లింపులను అంగీకరించినందున, వారి కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుండి (2023 మార్చి నాటికి) ఏడుగురు పీపీపీ కౌలుదారుల నుండి ₹14.18 కోట్ల విలువైన కౌలు అద్దెలు (***అనుబంధం XII***లో వివరించిన విధంగా) బకాయి ఉన్నాయని ఆడిట్ గమనించింది

కొన్ని కేసులకు బ్యాంక్ పూచీకత్తుల (₹రెండు కోట్లు)ను వినియోగించుకున్నామని, మిగిలిన మొత్తాలను వసూలు చేస్తామని, వసూలు వివరాలను అందజేస్తామని ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్).

నిర్వాహకులు ఒప్పందంలో నిర్దేశించిన విధంగా చెల్లింపులను చేయకపోవడం, పాక్షిక చెల్లింపులను అంగీకరించడం, పీపీపీ నిర్వాహకుల నుండి ₹14.18 కోట్ల బకాయిలు పేరుకుపోవడానికి దారితీశాయనే దృష్టికోణంలో ఏపీటీడీసీఎల్ యొక్క సమాధానాన్ని చూడాలి. అంతేకాక, చేసిన వసూలు వివరాల యొక్క ఖచ్చితత్వాన్ని ధ్రువీకరించడానికి బ్యాంక్ పూచీకత్తుల వినియోగపు వివరాలు సమర్పించలేదు.

#### (ఇ) వివిధ శాఖలు, ఓ&ఎమ్ ప్రాతిపదికన నిర్వహించబడే ఆస్తుల నుండి బకాయిలు వసూలు చేయకపోవడం

(i) మచ్చుకు తనిఖీలో మూడు డివిజన్‌ల రికార్డులను పరిశీలించినప్పుడు, ఏపీటీడీసీఎల్ తన స్వీయ-నిర్వహణ హోటళ్లలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రతినిధులు మొదలైన వారికి సేవల ఖర్చును వసూలు చేయకుండా వసతి, ఆహార సౌకర్యాలను ఏర్పాటు చేసిందని వెల్లడైంది. 2023 మార్చి నాటికి, 2009 నుండి 2023 వరకు వివిధ అధికారుల నుండి ₹1.68 కోట్లు[91] రావాల్సి ఉంది.

---

[90] అనంతపురము, చిత్తూరు, తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణా, కర్నూలు, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు, ప్రకాశం, శ్రీకాకుళం, విశాఖపట్నం

[91] ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు: ₹50.06 లక్షలు (2009-2023), విశాఖపట్నం: ₹23.84 లక్షలు (2016-21) & తిరుపతి: ₹94.39లక్షలు (2015-2023)

(ii) పర్యాటక నిర్వాహకులతో కుదుర్చుకున్న ఒప్పందాలలోని నిబంధన 4.2 ప్రకారం, ప్రాజెక్ట్ నుండి వచ్చే స్థూల ఆదాయంలో గరిష్టంగా 10 శాతం లేదా కనీస హామీ వార్షిక ఆదాయ వాటా (ఎమ్ఏఏఆర్ఎస్) త్రైమాసిక ప్రాతిపదికన ముందుగానే ప్రతి త్రైమాసికంలో 10వ తేదీ నాటికి చెల్లించాలి. చెల్లింపుల్లో జాప్యం జరిగితే, జాప్యమైన రోజులకు బకాయి ఉన్న మొత్తంపై 24 శాతం వడ్డీ చెల్లించాలి.

వివిధ నిర్వాహకులకు ఓ&ఎమ్ ప్రాతిపదికన ఇచ్చిన 56 [92]ఆస్తులలో, ***అనుబంధం XIII*** లో వివరించిన విధంగా (2023 మార్చి నాటికి) 50 ఆస్తుల నిర్వాహకుల నుండి (2006 నుండి 2023 వరకు కాలానికి) కౌలు అద్దె నిమిత్తం ₹12.21 కోట్లు (అసలు, వడ్డీ) రావాల్సి ఉంది.

బకాయి ఉన్న మొత్తాలను వసూలు చేయడానికి డిమాండ్ నోటీసు ఇవ్వలేదని ఆడిట్ గమనించింది.

ఈ అంశాన్ని పరిశీలిస్తామని, ఈ విషయంలో ఒక యంత్రాంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్).

నిర్వాహకులు చెల్లింపును ఉపేక్షించిన తేదీ నుండి ఏపీటీడీసీఎల్ ఒప్పంద నిబంధనలను అమలు చేసి ఉంటే, అది నిరోధకంగా పనిచేసి ఆర్థిక నష్టాన్ని నివారించి ఉండేది.

### (ఈ) ముందస్తు చెల్లింపులు సర్దుబాటు చేయకపోవటం

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళిలోని ఆర్టికల్ 99, ఒక నిర్దిష్ట రకమైన లేదా ఒక నిర్దిష్ట సందర్భంలో ఆకస్మిక ఖర్చులను భరించడానికి తాత్కాలిక ముందస్తు చెల్లింపులను మంజూరు చేయడాన్ని నిర్దేశించింది. దానిని పరిగణించి, మొదటి ముందస్తు చెల్లింపును సర్దుబాటు చేసిన తర్వాత మాత్రమే రెండవ ముందస్తు చెల్లింపును తీసుకోవాలి.

రెండు డివిజన్లలో (తిరుపతి, విశాఖపట్నం) 2002-2023 మధ్య ఉద్యోగులు తీసుకున్న ముందస్తు చెల్లింపులు ₹50.77 లక్షలు[93] (2023 మార్చి నాటికి) వసూలు కాలేదని ఆడిట్ గమనించింది. అంతేకాకుండా, అలాంటి ముందస్తు చెల్లింపుల సర్దుబాటుకు సంబంధించి ఎటువంటి కాలపరిమితి సూచనలు రికార్డులలో లేవు.

₹42.40 లక్షల మేరకు బిల్లులు వ్యక్తులచే సమర్పించబడ్డాయని, బిల్లుల సర్దుబాటు వివిధ దశలలో ఉందని ప్రభుత్వం బదులిచ్చింది (2024 ఆగస్టు). ఈ అంశాన్ని పరిశీలిస్తామని, చేసిన వసూలు వివరాలు పత్రాలతో పాటు తెలియజేయ బడతాయని ప్రభుత్వం పేర్కొంది (2024 నవంబర్).

అయితే, సర్దుబాటు కోసం సమర్పించబడిన బిల్లు వివరాలను పరిశీలన కోసం ఆడిట్‌కు అందించలేదు.

## 2.1.8 సారాంశం

1. పర్యాటక మౌళిక సదుపాయాల కల్పన, నిర్వహణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఏపీటీడీసీఎల్ యొక్క ఉమ్మడి బాధ్యత అని ఆడిట్ గమనించింది. అనేక కారణాల వల్ల ప్రాజెక్టులను ఆచరణలో పెట్టడంలో ఇరు పక్షాల నుండి లోపాలు ఉన్నాయని ఆడిట్ గుర్తించింది. ఏపీటీడీసీఎల్ తన నిర్వహణ కార్యకలాపాల నుండి వచ్చే వనరులు పరిమితంగా ఉన్నందున భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులపై అధికంగా ఆధారపడుతుంది, సంబంధిత నిధుల విడుదలకు గాను ఉమ్మడి ప్రయత్నం అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాటాను విడుదల చేయడంలో వెనుకబడి ఉందని గమనించడమైంది, పర్యవసానంగా, ఖర్చు చేయబడిన భారత ప్రభుత్వ వనరులు నిరుపయోగంగా మారాయి.

[92] 39 పనిచేస్తున్నాయి, 12 మూసివేయబడ్డాయి, రెండు వ్యాజ్యాలలో ఉన్నాయి, మూడు ఆస్తులకు సంబంధించి మునుపటి ఒప్పందాలు పునరుద్ధరించబడలేదు

[93] తిరుపతి: ₹45.83 లక్షలు, విశాఖపట్నం: ₹4.94 లక్షలు (2019 మార్చి నుండి 2023 మార్చి వరకు)

2. అసంపూర్ణంగా మిగిలిపోయిన అనేక మౌళిక సదుపాయాల పనులు ఉన్నందున, మౌళిక సదుపాయాలు మరియు ఆస్తుల సృష్టి తగినంతగా లేదని ఆడిట్ గమనించింది. అంతేకాకుండా, సృష్టించిన ఆస్తుల (హోటళ్లు, రిసార్టులు, రెస్టారెంట్లు, పర్యాటక ఆకర్షణలు) వినియోగం సరిగా లేకపోవడంతో అవి నిరుపయోగంగా ఉండి, పాడైపోతున్నాయి. స్వదేశ్ దర్శన్ పథకం క్రింద నిర్మించిన ₹33.68 కోట్ల విలువైన ఆస్తులు (2018-2021) ఏపీటీడీసీఎల్ మార్గదర్శకాల ప్రకారం, పథకం యొక్క నిర్దేశించిన షరతు అయినప్పటికీ, ఉపయోగించడానికి అందుబాటులోకి రాలేదని వెల్లడైంది. స్వీయ-నిర్వహణలో ఉన్న హోటళ్లలో ఆక్యుపెన్సీ తక్కువగా ఉంది. తత్ఫలితంగా, ఆదాయార్జన తక్కువగా ఉంది.
3. ప్రాజెక్టులు/ఆస్తులను చేపట్టే ముందు, ఏపీటీడీసీఎల్ ఎటువంటి సాధ్యాసాధ్యాల అధ్యయనాలను చేపట్టలేదని లేదా స్థాన ప్రయోజనంతో పాటు స్థల సర్వే, ఆశించిన పర్యాటకుల సంఖ్య, ఒక వేళ నిర్వహణ & సంరక్షణలో ఇచ్చినట్లయితే లేదా స్వీయ-నిర్వహణలో ఉంటే ఆదాయ సృష్టి కోసం వ్యయ ప్రయోజన విశ్లేషణ చూపించే డీపీఆర్‌లను సిద్ధం చేయలేదని ఆడిట్ గమనించింది. అందువల్ల, అవసరాల విశ్లేషణ, సందర్శించే పర్యాటకుల సంఖ్యతో ఆదాయ సృష్టి అవకాశాన్ని అంచనా వేయడం మొదలైనటువంటివి లేకుండా ఆస్తులను నిర్మించారు, తద్వారా ఆస్తులు నిరుపయోగంగా మారాయి.
4. కోవిడ్ సమయంలో అందించిన సేవలు, పీపీపీ ప్రాజెక్టుల కౌలు అద్దెలు, వివిధ శాఖలకు అందించిన సౌకర్యాలు, ఓ&ఎమ్ ప్రాతిపదికన నిర్వహించబడే ఆస్తుల నుండి రావాల్సిన బకాయిలు (₹38.46 కోట్లు[94]) వసూలు చేయడానికి ఏపీటీడీసీఎల్ తక్షణ చర్యలు ప్రారంభించలేదని ఆడిట్ గమనించింది. పరిమిత నిర్వహణ ఆదాయం ఉన్న సంస్థపై, ఇది గణనీయమైన ఆర్థిక ప్రభావాన్ని చూపుతుంది.

### 2.1.9 సిఫార్సులు

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం/ఏపీటీడీసీఎల్ క్రింద తెలిపిన చర్యలను తీసుకోవాలి:**

- ***అసంపూర్ణ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను విడుదల చేయడం మరియు ప్రస్తుత వ్యయ అంచనా ఆధారంగా మిగిలిన ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలను పునఃపరిశీలించి భారత ప్రభుత్వం నుండి సవరించిన అనుమతి పొందడం.***
- ***సృష్టించబడిన ఆస్తులను ఉపయోగంలోకి తీసుకు వచ్చి, వాటిని నిర్వహించడం.***
- ***ఆస్తి సృష్టి కోసం ప్రాజెక్ట్ చేపట్టే ముందు తగిన వ్యయ-ప్రయోజన విశ్లేషణతో సాధ్యాసాధ్యాల అధ్యయనం చేయడం.***
- ***కార్యకలాపాల ఆదాయాన్ని గరిష్ఠంగా పొందడానికి సమగ్ర ఆస్తి నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేయడం.***

[94] పేరా 2.1.7.3 ((అ), (ఆ), (ఇ)) లలో ₹10.39 కోట్లు + ₹14.18 కోట్లు + ₹1.68 కోట్లు + ₹12.21 కోట్లు = ₹38.46 కోట్లు

## రవాణా, రోడ్లు & భవనాల శాఖ

## 2.2 ఘాట్ రోడ్డుపై మిడి బస్సులను అనాలోచితంగా నడపడం

***కొనుగోలుకు ముందు సాంకేతిక కమిటీ కార్యాచరణ లోపాలను నివేదించినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మిడి బస్సులను కొనుగోలు చేయాలనుకోవడం అసంబద్ధమైన నిర్ణయం, ప్రయాణీకుల ప్రాణాలకు ముప్పు కలిగించింది, తరచూ ఆగిపోవడం వల్ల బస్సులు తక్కువగా ఉపయోగించబడ్డాయి. చివరికి, బస్సులను ముందుగానే అమ్మేయడం వల్ల ₹4.27 కోట్ల నష్టం వాటిల్లింది.***

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ), 60 మిడి బస్సులను పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ యొక్క (ఎమ్ఓయూడీ) కేంద్ర ప్రాయోజిత పథకమైన జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ మిషన్ క్రింద కొనుగోలు చేయాలని నిర్ణయించింది (2013 డిసెంబర్). మిడి బస్సుల కొనుగోలు కోసం టెండర్లు ఆహ్వానించబడ్డాయి (2013 డిసెంబర్). టెండర్‌లో పాల్గొన్న మూడింటిలో ఒక సంస్థ[95] చేసిన ప్రతిపాదన–అన్ని పన్నులతో సహా ఒక్కో బస్సు ధర ₹23.57 లక్షలుగా ఆమోదించారు (2014 ఫిబ్రవరి). బస్సుల సాంకేతిక అనుకూలతను ధ్రువీకరించడానికి ఏపీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సుల మేరకు, తిరుపతి–తిరుమల ఘాట్ రోడ్డుపై మిడి బస్సులను నడపాలని, ప్రయోగాత్మక కార్యకలాపాలు నిర్వహించిన తర్వాత మాత్రమే కొనుగోలు ఉత్తర్వులను ఇవ్వాలని (2014 జూన్) నిర్ణయించారు.

బస్సుల అనుకూలతను పరీక్షించడానికి నియమించబడిన సాంకేతిక కమిటీ (2014 ఏప్రిల్–అక్టోబర్), ఇంజన్ నుండి అధిక వేడి రావడం, బ్రేక్ డ్రమ్ ఉష్ణోగ్రత పెరిగి ముందు టైరు పేలిపోవడం, బలహీనమైన బ్రేకులు, ఘాట్ రోడ్డుపై కిందకు దిగేటప్పుడు వాహనం జారడం, స్టీరింగ్ సరిగా తిరగకపోవడం, బాడీ ఎక్కువగా కదలడం వంటి సాంకేతిక సమస్యలు ఉన్నందున మిడి బస్సులు వాలు ఎక్కువగా ఉండే తిరుపతి–తిరుమల ఘాట్ రోడ్డుపై, సాధారణ రోడ్లపై నడపడానికి తగినవి కావని నివేదించింది. ఇవి ప్రమాదాలకు దారితీయవచ్చని, యాత్రికుల ప్రాణాలకు ప్రమాదం ఉందని పేర్కొంది. ఘాట్ రోడ్డుపై నడపడానికి ఉద్దేశించిన మిడి బస్సుల కొనుగోలును ఉపసంహరించుకోవాలని ఎమ్ఓయూడీకు తెలియజేయాలని సాంకేతిక కమిటీ నివేదించింది (2015 జనవరి). అయితే, మిడి బస్సులు ఘాట్ రోడ్డుపై అనుకూలమైనవి కావని ఏపీఎస్ఆర్టీసీ, ఎమ్ఓయూడీకి తెలియజేసిందో లేదో ధ్రువీకరించడం సాధ్యం కాలేదు.

100 శాతం కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందడం కోసం, ఘాట్ రోడ్డుకు అనుకూలమైనవి కానందున మిడి బస్సులను సాధారణ రోడ్లపై నడపడానికి కొనుగోలు చేయాలని నిర్ణయించారు (2015 ఫిబ్రవరి). 60 మిడి బస్సుల సరఫరా కోసం కొనుగోలు ఉత్తర్వు ఇవ్వబడింది (2015 ఏప్రిల్), అన్ని మిడి బస్సులు 2015 జూలై/అక్టోబర్‌లో ప్రారంభించబడ్డాయి. నిర్దేశించిన ప్రమాణాలకు సరఫరా చేయబడిన బస్సుల ప్రమాణాలకు ఉన్న వ్యత్యాసాల కారణంగా మిడి బస్సుల మొత్తం వ్యయం ₹14.09 కోట్లకు గాను ఏపీఎస్ఆర్టీసీ ₹10.90 కోట్లు చెల్లించింది, ఇందులో ₹6.18 కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాగా వచ్చాయి.

ఆడిట్ ఈ క్రింది విషయాలను గమనించడమైంది:

i. ప్రతిపాదించిన విధంగా (2015 ఫిబ్రవరి) బస్సులను సాధారణ రోడ్లపై నడపడానికి బదులుగా, వాటిని సేవల్లోకి వచ్చినప్పటి నుండి ఈ బస్సులను తిరుపతి–తిరుమల ఘాట్ రోడ్డులో నడిపారు, నడపడం ప్రారంభించిన మూడు నెలల్లోనే డ్రైవర్ క్యాబిన్‌లోకి ఇంజన్ వేడిని వెదజల్లడం, పేలవమైన పికప్, ఇంజన్

[95] మెస్సర్స్ ఎస్ఎమ్ఎల్–ఇసుజు

అతిగా వేడెక్కడం, టర్బో ఛార్జర్ లీక్ కావడం, నకిల్ విఫలం కావడం వంటి తీవ్రమైన సమస్యలు అన్ని బస్సులలో ఎదురయ్యాయి, ఇవి రెండు సందర్భాలలో (2016 మే) దాదాపు ప్రమాదానికి దారితీశాయి.

ii. ఇంజన్లు, బస్సుల భద్రతా వ్యవస్థ తరచూ సాంకేతిక వైఫల్యం చెందడం వల్ల, మిడి బస్సులను ఘాట్ రోడ్డు నుండి ఉపసంహరించి (2016 మే నుండి) సాధారణ రోడ్డుకు మళ్లించినా, సమస్యలు కొనసాగాయి. చివరకు, ఏపీఎస్ఆర్టీసీ (2019 డిసెంబర్/2020 సెప్టెంబర్) మిడి బస్సులను "ఉన్న చోట ఉన్నట్లుగానే" స్థితిలో అమ్మేయాలని సిఫార్సు చేసింది. ఏపీఎస్ఆర్టీసీ 60 మిడి బస్సులను సేవల్లోంచి ఉపసంహరించి (2020 సెప్టెంబర్), బస్సులను సంబంధిత జోనల్ స్క్రాప్ యార్డులకు అమ్మకం కోసం పంపింది.

ఏపీఎస్ఆర్టీసీ మొత్తం 60 మిడి బస్సులనూ విక్రయించగా (2022 సెప్టెంబర్/డిసెంబర్), వాటి నికర విలువ (డబ్ల్యూడీవీ) ₹5.60 కోట్లకు గాను ₹1.03 కోట్లు వచ్చాయి, దీని వలన ₹4.27 కోట్ల నష్టం వాటిల్లింది. అదనంగా, రెండేళ్ళ వారంటీ/పూచీ కాలం తర్వాత (2019-20 వరకు) విడిభాగాల కొనుగోలు కోసం ఏపీఎస్ఆర్టీసీ 60 మిడి బస్సులపై ₹90.65 లక్షలు ఖర్చు చేసింది.

ఇదే తరహాలో, తరచుగా మరమ్మత్తులు రావడం, మరమ్మత్తుల ఖర్చు[96] పెరగడం, మరియు కిలోమీటర్లు లేదా సంవత్సరాల పరంగా సగం జీవిత కాలాన్ని[97] కూడా పూర్తి చేయకుండానే బస్సులు తుక్కుగా ప్రకటించబడటం వల్ల, కార్యాచరణ కాలంలో వాటిని సరైన రీతిలో ఉపయోగించుకోలేకపోయారు.

60 మిడి బస్సులు అందే సమయానికి, మలుపుల వద్ద రోడ్లను వెడల్పు చేయడం వల్ల ఘాట్ రోడ్డు పరిస్థితి మెరుగుపడిందని, దీని వలన బస్సులను సులభంగా నడపడానికి వీలు ఏర్పడిందని ప్రభుత్వం సమాధానమిచ్చింది (2025 మార్చి). అదనంగా, అశోక్ లేలాండ్ బస్సుల ఇంధన సామర్థ్యం 4.69 ఉండగా, ఈ బస్సుల ఇంధన సామర్థ్యం 6.50 ఉంటుందని అంచనా వేయబడింది, బస్సుల మూలధన వ్యయం కూడా తులనాత్మకంగా తక్కువగా ఉంది. తక్కువ నిర్వహణ, మూలధన వ్యయం దృష్ట్యా, ఈ బస్సులను ప్రారంభంలో ఘాట్ రోడ్డులో నడపడానికి ప్రాధాన్యత ఇచ్చారు. అయితే, కొన్ని యాంత్రిక లోపాలు, కార్యాచరణ సమయంలో ఒక బస్సు తీవ్రంగా పాడైపోవడం వలన, యాత్రికుల భద్రత దృష్ట్యా, బస్సులను ఘాట్ కార్యకలాపాల నుండి ఉపసంహరించి ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఈ బస్సుల భాగాలు తరచు పాడైపోతుండడం వలన, నిర్వహణ మద్దతు చాలా పేలవంగా ఉండటంవలన బస్సుల నిర్వహణ ఖర్చు పెరగడంతో పాటు, వాటి విశ్వసనీయత కూడా క్షీణించింది. నిర్వహణలోఉన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, బస్సుల పరిస్థితులను అధ్యయనం చేయడానికి నియమించబడిన కమిటీ, బస్సులను "ఉన్నచోట ఉన్నట్లుగానే" స్థితిలో అమ్మేయాలి సిఫార్సు చేసింది.

అకౌంటింగ్ ప్రమాణాలు 12 ప్రకారం, నిర్దిష్ట స్థిర ఆస్తులకు సంబంధించిన ప్రభుత్వ గ్రాంట్లను ఆస్తి అప్పుల పట్టీలో చూపించాలని, వాటి పుస్తక విలువను లెక్కించడానికి సంబంధిత ఆస్తుల స్థూల విలువ నుండి ఈ గ్రాంట్లను తగ్గించి చూపించాలని కూడా సమాధానం ఇచ్చింది. దాని ప్రకారం, ఏపీఎస్ఆర్టీసీ ప్రభుత్వ గ్రాంట్లను లెక్కలోకి తీసుకుని, మిడి బస్సుల నికర కొనుగోలు వ్యయం యొక్క పుస్తక విలువను నిర్ధారించడానికి బస్సుల ధర నుండి ఆ గ్రాంట్లను తీసివేసింది.

[96] మిడి బస్సుల మరమ్మతు ఖర్చు 2016-17లో కి.మీ.కు ₹0.22 నుండి 2019-20లో ₹1.20కి పెరిగింది

[97] స్పెసిఫికేషన్లు (యూబీఎస్ -II) ప్రకారం, మిడి బస్సుల జీవితకాలం 12 సంవత్సరాలు లేదా 10 లక్షల కిలోమీటర్లు కాగా, అవి తుక్కుగా ప్రకటించబడే వరకు బస్సులు నడిచిన కిలోమీటర్లు/కాలం 77,833 కిలోమీటర్ల నుండి 4,13,013 కిలోమీటర్లు లేదా 4.9 నుండి 5.2 సంవత్సరాల మధ్య ఉంది

అయితే, బస్సుల అనుకూలతను పరీక్షించడానికి నియమించిన సాంకేతిక కమిటీ, రోడ్డు పరిస్థితి ఆధారంగా కాకుండా బస్సుల ప్రామాణికాల ఆధారంగా బస్సులను నడపాలనే ప్రతిపాదనను తిరస్కరించింది. అంతేకాకుండా, అకౌంటింగ్ సర్దుబాటు అనేది గ్రాంటుకు సంబంధించిన పుస్తక సర్దుబాటు మాత్రమే. కానీ, బస్సుల కొనుగోలుకు అయిన మూలధన వ్యయంలో ₹4.72 కోట్ల ఏపీఎస్ఆర్టీసీ నిధులు ఉన్నాయి. కాబట్టి, అమ్మకం జరిగిన తేదీ నాటికి ఉన్న డబ్ల్యూడీవీను లెక్కించేటప్పుడు, బస్సుల వాస్తవ కొనుగోలు ధరను పరిగణనలోకి తీసుకోవాలి.

**(శరత్ చతుర్వేది)**

**విజయవాడ** **ప్రధాన మహాగణకులు (తనిఖీ)**

**తేదీ:** 12.09.2025 **ఆంధ్రప్రదేశ్**

**ధ్రువీకరించడమైనది**

**(కె. సంజయ్ మూర్తి)**

**కొత్త ఢిల్లీ** **భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్**

**తేదీ:** 22.09.2025

# అనుబంధాలు

47 నుండి 65 పేజీలు

## అనుబంధం I

(పేరా 1.1 పేజీ.1)

### ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల జాబితాని చూపే పట్టిక

| క్రమ సంఖ్య | ఎస్‌పీఎస్ఈల పేర్లు |
|---|---|
| ప్రభుత్వ సంస్థలు | |
| 1. | ఆంధ్రప్రదేశ్ గిరిజన విద్యుత్ కంపెనీ లిమిటెడ్ |
| 2. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి కంపెనీ లిమిటెడ్ |
| 3. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ |
| 4. | ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వ్యవసాయ విద్యుత్ లిమిటెడ్ |
| 5. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన సమర్థత అభివృద్ధి సంస్థ |
| 6. | ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ |
| 7. | ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ |
| 8. | ఆంధ్రప్రదేశ్ ఇంధన విశ్వవిద్యాలయం |
| 9. | ఆంధ్రప్రదేశ్ నూతన మరియు పునరుద్దరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ |
| 10. | ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ |
| 11. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ప్రసారణ సంస్థ |
| 12. | ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సంస్థ |
| 13. | ఆంధ్రప్రదేశ్ మహిళా సాధికార సంస్థ |
| 14. | ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య మరియు పరిశోధన సంస్థ |
| 15. | ఆంధ్రప్రదేశ్ అత్యంత వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ |
| 16. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ (అల్ప సంఖ్యాకులు) ఆర్థిక సంస్థ |
| 17. | ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ, అభివృద్ధి సంస్థ |
| 18. | ఆంధ్రప్రదేశ్ కాపు సంక్షేమ అభివృద్ధి సంస్థ |
| 19. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ |
| 20. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ |
| 21. | ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ |
| 22. | భవానీ ద్వీప పర్యాటక కార్పొరేషన్ |
| 23. | ఆంధ్రప్రదేశ్ ప్రవాస మానవ వనరుల కంపెనీ లిమిటెడ్ |
| 24. | ఏపీ-ఏమ్‌టీజెడ్ మెడి వ్యాలీ ఇంక్యుబేషన్ కౌన్సిల్ |
| 25. | ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ |
| 26. | ఆంధ్రప్రదేశ్ విమానయాన కార్పొరేషన్ లిమిటెడ్ |
| 27. | ఆంధ్రప్రదేశ్ జంతువుల అధునాతన పరిశోధన కేంద్రం లిమిటెడ్ |
| 28. | ఆంధ్రప్రదేశ్ డిజిటల్ సంస్థ |
| 29. | ఆంధ్రప్రదేశ్ డ్రోన్ సంస్థ |
| 30. | ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నగరాల ప్రోత్సాహక మరియు అభివృద్ధి సంస్థ |
| 31. | ఆంధ్రప్రదేశ్ వ్యవసాయదారుల ఈ-విక్రయ సంస్థ |
| 32. | ఆంధ్రప్రదేశ్ గ్యాస్ పంపిణీ సంస్థ |
| 33. | ఆంధ్రప్రదేశ్ గ్యాస్ మౌళిక సదుపాయాల సంస్థ ప్రైవేట్ లిమిటెడ్ |
| 34. | ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ |

| క్రమ సంఖ్య | ఎస్‌పీఎస్ఈల పేర్లు |
|---|---|
| 35. | ఆంధ్రప్రదేశ్ భారీ యంత్రాలు మరియు ఇంజనీరింగ్ లిమిటెడ్ |
| 36. | ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ |
| 37. | ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయాల సంస్థ |
| 38. | ఆంధ్రప్రదేశ్ సముద్ర మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ |
| 39. | ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ లిమిటెడ్ |
| 40. | ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ |
| 41. | ఆంధ్రప్రదేశ్ ఎమ్ఎస్ఎమ్ఈ అభివృద్ధి సంస్థ |
| 42. | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్ |
| 43. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ |
| 44. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ |
| 45. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్ |
| 46 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ |
| 47. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెగా విత్తనాల ఉద్యానవన సంస్థ |
| 48. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ |
| 49. | ఆంధ్రప్రదేశ్ సాంకేతిక సేవల లిమిటెడ్ |
| 50. | ఆంధ్రప్రదేశ్ వాణిజ్య ప్రోత్సాహక సంస్థ |
| 51. | ఆంధ్రప్రదేశ్ బల్క్ డ్రగ్స్ & మౌళిక సదుపాయాల సంస్థ |
| 52. | ఆంధ్రప్రదేశ్ టవర్స్ లిమిటెడ్ |
| 53. | ఏపీఐఐసీ ఫుడ్ పార్క్ (కృష్ణా జిల్లా) లిమిటెడ్ |
| 54. | అచ్యుతాపురం వ్యర్థాల శుద్ధి లిమిటెడ్ |
| 55. | భావనపాడు ఓడరేవు అభివృద్ధి సంస్థ |
| 56. | బయో వ్యాలీ ఇంక్యుబేషన్ కౌన్సిల్ |
| 57. | చిత్తూరు పారిశ్రామిక కేంద్ర అభివృద్ధి సంస్థ |
| 58. | గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 59. | ఆంధ్రప్రదేశ్ మౌళిక వసతులు లిమిటెడ్ |
| 60. | కడప ఉక్కు కార్పొరేషన్ లిమిటెడ్ |
| 61. | కృష్ణపట్నం అంతర్జాతీయ చర్మ సముదాయ ప్రైవేట్ లిమిటెడ్ |
| 62. | ఆంధ్రప్రదేశ్ చర్మ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ |
| 63. | మచిలీపట్నం నౌకాశ్రయాభివృద్ది సంస్థ |
| 64. | మార్క్ అప్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 65. | ఆంధ్రప్రదేశ్ మాంసాభివృద్ధి సంస్థ |
| 66. | ఎన్ఐసీడీఐటీ కృష్ణపట్నం పారిశ్రామిక నగరాభివృద్ధి లిమిటెడ్ |
| 67. | ఒంగోలు ఇనుప ఖనిజాల తవ్వక కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 68. | ప్రకాశం జాతీయ పెట్టుబడి మరియు తయారీ జోన్ లిమిటెడ్ |
| 69. | రామాయపట్నం ఓడరేవు అభివృద్ధి సంస్థ |
| 70. | రైతు సాధికార సంస్థ |
| 71. | విశాఖపట్నం పారిశ్రామిక కేంద్ర అభివృద్ధి సంస్థ |
| 72. | వైజాగ్ వస్త్ర పరిశ్రమ ఎగుమతుల పార్కు |

| క్రమ సంఖ్య | ఎస్‌పీఎస్‌ఈల పేర్లు |
|---|---|
| 73. | వైఎస్ఆర్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ |
| 74. | ఆంధ్రప్రదేశ్ పర్యావరణ నిర్వహణ సంస్థ |
| 75. | ఆంధ్రప్రదేశ్ సాధారణ బీమా సంస్థ |
| 76. | ఆంధ్రప్రదేశ్ మద్యపానీయాల సంస్థ |
| 77. | ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ |
| 78. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్యపానీయాల సంస్థ |
| 79. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంస్థ |
| 80. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, దూరదర్శిని, నాటక అభివృద్ధి సంస్థ |
| 81. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల సంస్థ |
| 82. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ |
| 83. | నాయకత్వం, శ్రేష్ఠత, సుపరిపాలన కోసం పునాది |
| 84. | ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ మరియు సేవల కేంద్రం |
| 85. | ఆంధ్రప్రదేశ్ తాగునీటి సరఫరా సంస్థ |
| 86. | అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ |
| 87. | ఆంధ్రప్రదేశ్ పచ్చదనం మరియు సుందరీకరణ సంస్థ |
| 88. | ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు సంస్థ |
| 89. | ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ |
| 90. | ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ |
| 91. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ |
| 92. | స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ |
| 93. | ఒంగోలు ఆకర్షణీయ నగర సంస్థ |
| 94. | ఏలూరు ఆకర్షణీయ నగర సంస్థ |
| 95. | ఆంధ్రప్రదేశ్ రాజీవ్ స్వగృహ సంస్థ |
| 96. | విజయవాడ పట్టణ రవాణా కంపెనీ లిమిటెడ్ |
| 97. | విశాఖపట్నం పట్టణ రవాణా కంపెనీ లిమిటెడ్ |
| **శాసనబద్ధ సంస్థ** | |
| 98. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ |
| 99. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ |
| 100. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ |
| **ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర సంస్థలు** | |
| 101. | అమరావతి ఆకర్షణీయ మరియు సుస్థిర నగర సంస్థ |
| 102. | మహా విశాఖపట్నం ఆకర్షణీయ నగర సంస్థ |
| 103. | కాకినాడ ఆకర్షణీయ నగర సంస్థ |
| **నిష్క్రియాత్మక ప్రభుత్వ కంపెనీలు** | |
| 104. | ఏబీసీ నెక్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ |
| 105. | రాయలసీమ స్టీల్ సంస్థ |
| 106. | ఆంధ్రప్రదేశ్ మత్స్య సంపద సంస్థ |
| 107. | ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా పారిశ్రామికాభివృద్ధి సంస్థ |

| క్రమ సంఖ్య | ఎస్‌పీఎస్ఈల పేర్లు |
|---|---|
| 108. | ఆంధ్రప్రదేశ్ నిత్యావసర వస్తువుల సంస్థ |
| 109. | ప్రొద్దుటూరు పాడి ఉత్పత్తుల లిమిటెడ్ |
| 110. | ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమ అభివృద్ధి సంస్థ |
| 111. | ఆంధ్రప్రదేశ్ మాంసాభివృద్ధి సంస్థ |
| 112. | ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ అభివృద్ధి సంస్థ |
| 113. | ఆప్టోనిక్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ |
| 114. | హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ |
| 115. | ఆంధ్రప్రదేశ్ ఆటోమొబైల్ టైర్స్ అండ్ ట్యూబ్స్ లిమిటెడ్ |
| 116. | గోల్కొండ అబ్రాసివ్స్ లిమిటెడ్ |
| 117. | ఆల్విన్ ఆటో లిమిటెడ్ |
| 118. | ఆల్విన్ వాచెస్ లిమిటెడ్ |
| 119. | ఆంధ్రప్రదేశ్ స్టీల్స్ లిమిటెడ్ |
| 120. | మెరైన్ అండ్ కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్స్ (ఇండియా) లిమిటెడ్ |
| 121. | రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ లిమిటెడ్ |
| 122. | కృషి ఇంజనీరింగ్ లిమిటెడ్ |
| 123. | పీజే కెమికల్స్ లిమిటెడ్ |
| 124. | విద్యుత్ స్టీల్స్ లిమిటెడ్ |

## అనుబంధం II

(పేరా1.6, పేజీ.6)

**2023 సెప్టెంబర్ 30 నాటికి సీఏజీ అధికార పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల జాబితా, వాటి వార్షిక పద్దుల స్థితిని చూపే పట్టిక**

